


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:63:- గురువారం 16 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు18:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## పొదుపు పండుగ
# వేడుకలకు ప్రధాని రాక


- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి
- భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి, మంత్రుల నిరంతర పర్యవేక్షణ
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన

**అమరావతి, (మనసులో మాట) అక్టోబర్ 15:** జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై

మిగతా 2







## నవంబరు నుంచి
# క్షేత్రస్థాయిలో తనిఖీలు

పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం

ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి, అక్టోబరు15 (మనసులో మాట ) : ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్

మిగతా 2

## విశాఖలో మరిన్ని
# డేటా సెంటర్లు

6వేల మెగావాట్ల కేంద్రాల ఏర్పాటే లక్ష్యం

గూగుల్ తెచ్చేందుకు ఎంతో కష్టపడ్డాం

వచ్చే నెలలో మరో కీలక ప్రకటన

విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ వెల్లడి



**అమరావతి, (మనసులో మాట) అక్టోబర్ 15:** విశాఖకు 6,000 మెగావాట్ల డేటా సెంటర్లు తీసుకురావాలన్నదే ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏపీలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1,000 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఇటీవల విశాఖలో సిఫీ సంస్థ 500 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిందని గుర్తుచేశారు. త్వరలో మరిన్ని కంపెనీల పెట్టుబడులు విశాఖకు రానున్నాయన్నారు. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చినట్లుగానే ఇప్పుడు గూగుల్ విశాఖ రూపురేఖలు మార్చబోతోందని ప్రకటించారు. దీనివల్ల కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, పునరుత్పాదక ఇంధనం, ఏఐకి సంబంధించిన అనేక అనుబంధ కంపెనీలు విశాఖకు వస్తాయన్నారు. ఈ ఒక్క పెట్టుబడి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.88 లక్షల ఉద్యోగాలు వస్తాయని లోకేశ్ వెల్లడించారు. గూగుల్ డేటా

మిగతా 2

# అస్సాంలో తీవ్ర ఉద్రిక్తత



**అస్సాం: (మనసులో మాట) అక్టోబర్ 15:** అస్సాంలోని బక్సా జిల్లాలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ సింగపూర్‌లో మరణించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన ఐదుగురు నిందితులు ఈవెంట్ ఆర్గనైజర్

మిగతా 2

# ఎన్నికల్లో పోటీ చేయట్లేదు..

ప్రశాంత్ కిశోర్ సంచలన ప్రకటన

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ప్రశాంత్ కిశోర్



**బీహార్ (మనసులో మాట) అక్టోబర్ 15:** పార్టీ సంస్థాగత పనులకే పరిమితం అవుతానని స్పష్టీకరణ తేజస్వి యాదవ్ కంచుకోట రాఘోపూర్‌పై పీకే పూర్తిస్థాయి గురిఅమేథీలో రాహుల్‌కు పట్టిన గతే తేజస్వికి పడుతుందని వ్యాఖ్యకులం చూసి ఓటేయొద్దంటూ ప్రజలకు ప్రశాంత్ కిశోర్ హితవు

మిగతా 2

# సురక్షా యాప్ తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

బెల్టు దుకాణాల ద్వారా విక్రయిస్తే బెల్టు తీయండి

ఆర్టీజీఎస్ లో జరిగిన సమీక్షలో ఎక్సైజ్ అధికారులకు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



**అమరావతి, (మనసులో మాట) అక్టోబర్ 15:** రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్ ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్ ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్ లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే

మిగతా 2

## ప్రోటోకాల్ ఖర్చులో
# విశాఖ@1



అధికార పదవులు అధిష్టించిన రాజకీయ నాయకులు వారికి ప్రభుత్వ పరంగా లభించే సేవలు సౌకర్యాల పట్ల కూడా అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో ప్రోటోకాల్ ఖర్చుల భారం నానాటికి అధికమవుతుంది. ఎవరైనా మంత్రి జిల్లాలో పర్యటనకు వస్తే ఎంతో హంగామా.. ఎన్నో ఏర్పాట్లు ఉండాల్సిందే. వాహనాలు, వచ్చిన వారికి భోజనాలు, కార్యక్రమం కోసం టెంట్లు, కుర్చీలు.. ఇలా ఎన్నో ఖర్చులు. ఒక్కో పర్యటనకు దాదాపు రెండు, మూడు లక్షల రూపాయలు ఖర్చయ్యే సందర్భాలు కూడా ఉంటాయి. వీటన్నింటికీ సొమ్ము ఎక్కడి నుంచి వస్తుంది? ఎవరు భరిస్తారు?
ఉన్నతాధికారులకు వాహన, వసతి, భోజన సదుపాయం కల్పించడం తలకు మించిన భారంగా మారుతుందని పలు శాఖల అధికారులు చెబుతున్నారు. సీఎం సమీక్షకు మంత్రులు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులు వస్తుండడంతో వారందరికీ నగరంలో స్టార్ హొటళ్లలోనే వసతి కల్పించాల్సి ఉంటుంది. ఇదంతా అధికారులకు, స్థానిక నాయకులకు తలకుమించిన భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
స్థాయిల అధికారులకు పరోక్షంగా అప్పగిస్తుండటంతో ప్రోటోకాల్ పేరుతో కలెక్షన్ల తంతు కూడా జోరుగానే కొనసాగుతుంది

- అమరావతి పేరుకే రాజధాని.. హంగామా అంతా విశాఖలోనే..
- విశాఖలో ఏడాదికి రెండున్నర కోట్లు పైనే ప్రోటోకాల్ ఖర్చు
- ప్రతి మూడు నెలలకు 40 లక్షల రూపాయలు చొప్పున మాత్రమే ప్రభుత్వం మంజూరు.
- పాలకులతో పాటు, పలువురు న్యాయమూర్తుల భారం కూడా అధికమే
- ప్రోటోకాల్ వాహనాల బకాయిలు ఆరు కోట్ల రూపాయల పైనే పెండింగ్
- రెండు నెలల్లో ఏడుసార్లు విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి.

**అమరావతి, ప్రధాన ప్రతినిధి (మనసులో మాట):**
రాష్ట్రంలో ప్రతి ఏటా వీఐపీల ప్రోటోకాల్ కోసం రెండున్నర కోట్లకు పైబడి ఖర్చు చేస్తూ విశాఖ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర రాజధాని అమరావతి అయినప్పటికీ, సభలు సమావేశాలు సెమినార్లు అవగాహన సదస్సులు వంటి అధికారిక హంగామాలన్నీ విశాఖలోనే జరుగుతుండటంతో , ఇందుకు అయ్యే ఖర్చును ఏ విధంగా భరించాలో తెలియక అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్రాల మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారులతో పాటు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు పర్యటనల తాకిడి విశాఖకు ఎక్కువగా ఉండటంతో, ఏడాది పొడవునా, సెలవు దినాల్లో సైతం దాదాపు

మిగతా 2



DR.K.ATCHUTA RAO
MANAGING DIRECTOR
KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

సంబంధిత ఉద్యోగాలు
- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్ / న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు
- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

# ప్రోటోకాల్ ఖర్చులో.. విశాఖ@1

**మొదటి పేజీ తరువాయి**

ప్రతిరోజు ఎవరో ఒకరిద్దరు విఐపి లను రిసీవ్ చేసుకుని వారికి సకల సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యతతో విశాఖ అధికారులు సతమతమవుతున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి వచ్చే విఐపిల కంటే గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ప్రకటించబడిన విశాఖపట్నానికే విఐపిల రాకపోకలు తాకిడి అధికంగా ఉంటుంది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే అత్యధికంగా విశాఖపట్నం జిల్లాకే ప్రభుత్వం ప్రోటోకాల్ ఖర్చుల నిమిత్తం ప్రతి మూడు నెలలకు 40 లక్షల రూపాయలు చొప్పున గ్రాంట్ మంజూరు చేస్తున్నది. ఈ విధంగా ఏడాదికి కోటి 60 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నప్పటికీ వాస్తవ ఖర్చు చాలా అధికంగా ఉంటుందని అధికారులు అంటున్నారు. విశాఖపట్నం పర్యటనకు ప్రధానమంత్రి ఒకరోజు వస్తే పది లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని, అదే ముఖ్యమంత్రి కైతే ఐదారు లక్షల రూపాయలు అవుతుందని అధికారులు అంటున్నారు. గత రెండు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖకు ఏడుసార్లు వచ్చి వెళ్లారని ప్రోటోకాల్ విభాగం అధికారులు తెలిపారు. విశాఖ పరిసర ప్రాంతాలకు చెందిన ఇద్దరు గవర్నర్లు, ఒక కేంద్రమంత్రి తోపాటు ,వివిధ హైకోర్టుల న్యాయమూర్తులుగా ఉన్న వారు కూడా విశాఖకు వచ్చి ఇక్కడ నుంచి వారి స్వస్థలాలకు వెళ్ళటం, తిరిగి వారు ఉంటున్న రాష్ట్రాలకు వెళ్ళటం తరచుగా జరుగుతుండటంతో, విశాఖపట్నం జిల్లాకు ప్రోటోకాల్ ఖర్చుల భారం నానాటికీ అధికమవుతుంది. విశాఖపట్నంలోని చారిత్రాత్మక గవర్నర్ బంగ్లాగా పిలవబడే సర్క్యూట్ హౌస్ శిథిలావస్థకు చేరడం, నిర్వహణకు నిధులు మంజూరు కాకపోవడంతో దాదాపు విఐపి లందరికి స్టార్ హొటళ్ళు లోనే వసతి సదుపాయం కల్పించాల్సి వస్తుంది. విమాన ఖర్చులు కాన్వాయ్ వాహనాలు భోజన,వసతి సదుపాయాలు వంటి వాటికే అత్యధికంగా ఖర్చవుతుందని అధికారులు అంటున్నారు.ల

ఎన్నికల ప్రభా వంతో 2019 నాటి ప్రోటోకాల్ ఖర్చులను అప్పటి టీడీపీ ప్రభుత్వం విశాఖ జిల్లా అధికారులకు మంజూరు చేయక పోవడంతో ఆ భారం నేటికీ కొనసాగుతుంది. అంతేకాకుండా గత వైసిపి ప్రభుత్వ హయాంలో జీవోలే తప్ప, నిధులు కేటాయింపు లేకపోవడంతో ఐదేళ్లపాటు ప్రోటోకాల్ ఖర్చులకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి అధికారులకు ఏర్పడింది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే విశాఖ జిల్లాకు కాస్త అధికంగానే ప్రతి మూడు నెలలకు ఒకసారి 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తుండగా వాస్తవానికి ఆ నిధులు సరిపోవటం లేదని దాదాపు ప్రతిరోజు జిల్లా కేంద్రానికి వీఐపీల తాకిడి ఉండడం, సభలు సమావేశాలు, అంత ర్జాతీయ సెమినార్లు వంటి కార్యక్రమాల నిర్వహణ కోసం కూడా అత్యధికంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని అంటు న్నారు. విఐపి లతో పాటు వారి వెంట వచ్చే పిఏలు, గన్మెన్లు, ఇతర సిబ్బందికి కూడా ఖరీదైన భోజన, వసతి సదుపా యాలను కల్పించాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రోటోకాల్ బాధ్యతలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోనే నిర్వర్తించాల్సి ఉండగా, ఆర్థిక భారం దృష్ట్యా కొంతమంది మంత్రులు వారి శాఖల జిల్లా అధికారులకే ప్రోటోకాల్ బాధ్యతలు అప్పగి స్తున్నారు. దాంతో వివిధ శాఖల జిల్లా అధికారులు విఐపిల ప్రోటోకాల్ ఖర్చుల భారాన్ని జిల్లా పరిధిలోని అన్ని స్థాయిల అధికారులకు అప్పగిస్తున్నారు. గవర్నర్లు, ముఖ్యమంత్రి తదితర వీవీఐపీల పర్యటన ఖర్చును నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారానే మంజూరు చేస్తుండగా, మిగతా వీఐపీల ఖర్చులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు భరిస్తున్నారు. అయితే విఐపిల ప్రోటోకాల్ ఖర్చుల భారాన్ని జిల్లాలోని అన్ని స్థాయిల అధికారులకు పరోక్షంగా అప్పగిస్తుండటంతో ప్రోటోకాల్ పేరుతో కలెక్షన్ల తంతు కూడా జోరుగానే కొనసాగుతుంది

# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని రాక

**మొదటి పేజీ తరువాయి**

సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని ఓ అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి..**

- విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు శంకుస్థాపన - రూ. 2886 కోట్లు
- ఓర్వకల్లు–కొప్పర్తిపారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన– రూ. 4922 కోట్లు
- కొత్తవలస–విజయనగరం మధ్య4వ లైన్ శంకుస్థాపన – రూ. 493 కోట్లు
- పెందుర్తి – సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ – శంకుస్థాపన – రూ. 184 కోట్లు
- సబ్బవరం–షీలానగర్ జాతీయ రహదారి – శంకుస్థాపన – రూ. 964 కోట్లు
- రేణిగుంట – కడప – మదనపల్లె రోడ్డు ప్రారంభం –రూ. 82 కోట్లు
- కడప –నెల్లూరు – చునియంపల్లి రోడ్డు ప్రారంభం – రూ. 286 కోట్లు
- కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం – రూ. 70 కోట్లు గుడివాడ–నూజెండ్ల వద్ద 4–లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం – రూ. 98 కోట్లు
- కల్యాణదుర్గం – రాయదుర్గం – మొలకలమూరు రోడ్డు ప్రారంభం – రూ. 13 కోట్లు
- పీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం – రూ. 593 కోట్లు
- నిమ్మకూరులోనిలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం – రూ. 362 కోట్లు
- చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం – రూ. 200 కోట్లు
- కొత్తవలస –కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం – రూ. 546 కోట్లు
- శ్రీకాకుళం– అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం– రూ. 1730 కోట్లు

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు**

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్దిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదులుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ప్రధాని పర్యటన ఇలా..:**

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుం టారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

# నవంబరు నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు

**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు.

**ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దు**

వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్థవం తంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు.

**సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు**

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తు న్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరి న్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.మంత్రి కొలుసు పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు

# అస్సాంలో తీవ్ర ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి**

శ్యామ్‌కాను మహంత, గాయకుడి మేనేజర్ సిద్ధార్థ్ శర్మ, బంధువు సస్పెండ్ చేయబడిన ఏపీఎస్ అధికారి సందీపన్ గార్గ్, నందేశ్వర్ బోరాతో సహా ఇద్దరు పీఎస్ఓలను ఇవాళ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. నిందితులను జిల్లా జైలుకు తరలిస్తున్న నేపథ్యంలో హింసాత్మక నిరసనలు చెలరేగాయి. గాయకుడి మరణానికి ప్రతిచర్యగా ఐదుగురు నిందితులను తీసుకెళ్తున్న పోలీసు వాహనాలు జైలు ఆవరణకు చేరుకోగానే, జుబీన్ గార్గ్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో జనం గుమిగూడి కాన్వాయ్ పై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో పోలీసు వ్యాన్ సహా అనేక వాహనాలు దెబ్బతిన్నట్లు సమాచారం. పరిస్థితిని శాంతింపజేయడానికి పోలీసులు గాల్లోకి కాల్పులు, టియర్ గ్యాస్ షెల్స్‌ను ఉపయోగించారు. గందరగోళం సమయంలో ఒక పోలీసు వాహనాన్ని కూడా తగలబెట్టారు. మరింత ఉద్రిక్తతలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు జైలు సమీప ప్రాంతాల చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ అదుపులోనే ఉందని అధికారులు తెలిపారు.

ప్రముఖ అస్సామీ గాయకుడు జుబీన్ గార్గ్ మరణం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ఆగ్రహాన్ని రేకెత్తించింది. మద్దతుదారులు ఈ కేసుపై సమగ్రమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారుతన సూపర్‌హిట్ పాట యా అలీతో జాతీయ ఖ్యాతిని పొందిన అస్సామీ సంగీతకారుడు జుబీన్ గార్గ్ సెప్టెంబర్ 19న సింగపూర్‌లో సముద్ర విహారయాత్రలో మరణించారు. 52 ఏళ్ల ఈ కళాకారుడు మరుసటి రోజు నార్త్ ఈస్ట్ ఫెస్టివల్‌లో ప్రదర్శన ఇవ్వాల్సి ఉంది. గార్గ్ సముద్ర విహారయాత్రలో ఉన్నప్పుడు అస్వస్థతకు గురికావడంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతన్ని ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచినప్పటికీ బ్రతకలేదు. గాయకుడి ఆకస్మిక మరణం అభిమానులను, అస్సామీ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతదేశ సంగీత పరిశ్రమలో శూన్యతను మిగిల్చింది. మొదట్లో సాహస క్రీడలో ప్రమాదవశాత్తు జరిగిన మరణంలా కనిపించిన ఈ సంఘటన, గాయకుడి భార్య గరిమా, అనేక మంది అభిమానులు ఇందులో అక్రమాలు జరిగాయని ఆరోపించిన తర్వాత హత్య కేసుగా మారింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (%ాఐ%) ఏర్పాటు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేసింది.

# ఎన్నికల్లో పోటీ చేయట్లేదు..

**మొదటి పేజీ తరువాయి**

ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ (పీకే) సంచలన ప్రకటన చేశారు. నవంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ప్రకటించారు. అయితే, ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా తేజస్వి కంచుకోట అయిన రాఘోపూర్ నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి"నేను పోటీ చేయను. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయం. పార్టీ విస్తృత ప్రయోజనాల కోసం నేను ప్రస్తుతం చేస్తున్న సంస్థాగత పనులనే కొనసాగిస్తాను" అని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. తేజస్వి యాదవ్‌పై రాఘోపూర్ నుంచి పీకే పోటీ చేస్తారంటూ వస్తున్న ఊహాగానాలకు ఈ ప్రకటనతో తెరపడిందిఅయితే, ఎన్నికల బరిలో లేకపోయినా తన పోరాటం తేజస్విపైనే అని పీకే పరోక్షంగా చాటారు. అక్టోబర్ 11న తేజస్వి యాదవ్ సొంత నియోజకవర్గమైన రాఘోపూర్‌లోనే ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమేథీలో రాహుల్ గాంధీని ఎలా ఓడించారో, రాఘోపూర్‌లో తేజస్వి యాదవ్‌ను కూడా అంతకంటే గట్టిగా ఓడిస్తాం" అని శపథం చేశారు. పాట్నాకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ నియోజకవర్గంలో పర్యటించిన పీకేకు స్థానిక మద్దతుదారులు డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారుగ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మమేకమైన ప్రశాంత్ కిశోర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన రోడ్లు, పాఠశాలలు, కనీస సౌకర్యాలు లేవని ప్రజలు ఫిర్యాదు చేయడంతో, ఆయన స్థానిక ఎమ్మెల్యే పనితీరును తీవ్రంగా విమర్శించారు. "కేవలం కులాన్ని చూసి తప్పుడు వ్యక్తికి ఓటు వేస్తున్నారు. మీ ఎమ్మెల్యే రెండుసార్లు ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఎప్పుడైనా మీ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగలిగారా?" అని గ్రామస్థులను, ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి ప్రశ్నించారు. చాలామంది తేజస్వి యాదవ్‌ను కలవడం కూడా సాధ్యం కాదని చెప్పడం గమనార్హం. ఈసారి తేజస్వి మరో స్థానం నుంచి కూడా పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోందని కూడా పీకే పేర్కొన్నారు

# సురక్షా యాప్ తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

**మొదటి పేజీ తరువాయి**

క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. బిచ్చగాడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని సీఎం ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్ కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అవసరమైతే దీని కోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీ వారున్నా వదిలిపెట్టేది లేదని సీఎం హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని సీఎం సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణంలో వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా ఈ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి**

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 తేదీ నుంచి సురక్షాయాప్ ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ను ఇప్పటి వరకూ 27 వేల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా 53,430 మంది మద్యం బాటిల్లను స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలుదారులకు తెలిశాయని వివరించారు. 1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయకపోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని 1248 మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు. లొకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని సీఎంకు తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్ ను పెట్టాలని సూచించారు. ఈ యాప్ ను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ఎక్కడా నకిలీ మద్యం లేకుండా చేయాలన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

# విశాఖలో మరిన్ని డేటా సెంటర్లు

**మొదటి పేజీ తరువాయి**

కేంద్రంతో బహుళ ఆర్థిక ప్రభావం ఉంటుందని.. స్థానిక ఆర్థిక వ్యవస్థపై ఐదేళ్లలో అది రూ.48 వేల కోట్ల ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో లోకేశ్ బుధవారం విలేకర్లతో మాట్లాడారు. '2014–19లో కియా కార్ల కంపెనీ తెచ్చాం. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాస్తున్నాం. చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. ఇప్పటి వరకు రాష్ట్రానికి 125 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి. కొత్త పెట్టుబడులపై మరింత దృష్టి సారిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 25 వరకు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నానని చెప్పారు.

**రెండు సంస్థలకే ఎకరా రూపాయికి..**

మేం టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు మాత్రమే ఎకరా 99 పైసలకే భూములిచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఇంకెవరికైనా ఇచ్చామని నిరూపిస్తే రాజీనామా చేస్తానని శాసనమండలిలో సవాల్ చేశానన్నారు. ఆ రెండు సంస్థలు 25 వేల ఉద్యోగాలు కల్పిస్తాయని, రూ.15 వేల కోట్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలకు వేదికవుతాయని చెప్పారు.

**గూగుల్ రాక వెనుక..**

గత ఏడాది సెప్టెంబరులో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు డేటా సెంటర్ ఏర్పాటుకు తానే దగ్గరుండి స్థలాన్ని చూపించానని లోకేశ్ చెప్పారు. 'నెల తర్వాత నేను అమెరికా వెళ్లి, గూగుల్ క్లౌడ్ లీడర్‌షిప్‌ను కలిశాను. ఆ సమయంలో గూగుల్ బృందం భారత్‌లో కొన్ని చట్టాలను సవరించాలని కోరింది. దీన్ని నేను కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లా. ఈ అంశంపై సీఎం చంద్రబాబు పలుమార్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. గూగుల్ పెట్టుబడిపై రెండుసార్లు ప్రధానమంత్రిని కలిసి చర్చించిన తర్వాత చట్టాల్లో అవసరమైన సవరణలు సాధ్యమయ్యాయి. గూగుల్ అనేక దేశాలు, రాష్ట్రాల్లో అధ్యయనం చేసి.. ఏపీకి వెళ్తే బాగుంటుందని ఇక్కడికి వచ్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. ఈరోజు ప్రపంచమంతా భారత్‌లో ఇంత భారీ పెట్టుబడి ఎలా సాధ్యమైందని చర్చించుకుంటోంది. దీనికి డబుల్ ఇంజిన్ సర్కారే కారణం' అని పేర్కొన్నారు.

**విద్యుత్ ఛార్జీలు తగ్గించి చూపాం**

గత పాలకుల అసమర్థత వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని లోకేశ్ పేర్కొన్నారు. పీపీఏల రద్దు నిర్ణయం వల్ల ప్రజలపై రూ.9,000 కోట్ల భారం పడిందన్నారు. 'రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల అమలుతో యూనిట్‌కు 13 పైసల ఛార్జీలు తగ్గించాం. దీనివల్ల వినియోగదారులకు రూ.800 కోట్ల లబ్ధి చేకూరుతుంది. ఇంకా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలన్నదే ఆలోచన' అని చెప్పారు.

**ఉత్తరాంధ్రకు పెట్టుబడుల వెల్లువ**

ఉత్తరాంధ్రకు భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి చెప్పారు. 'ఆర్సెలార్ మిత్తల్ అతి పెద్ద ఉక్కు కర్మాగారం, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థలు, వైద్య పరికరాల ఉత్పత్తి, ఫార్మా సంస్థలు వచ్చాయి. గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే లక్ష్యం. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించి, సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పడితే విశాఖను పదేళ్లలోనే అదే తరహాలో అభివృద్ధి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. ఎంవోయూలు కాకుండా నేరుగా పనుల ప్రారంభానికే వెళ్తున్నాం' అని పేర్కొన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యం**

ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ తమ లక్ష్యమని లోకేశ్ పేర్కొన్నారు. 'రాయలసీమను మొబిలిటీ, పునరుత్పాదక విద్యుత్, ఎలక్ట్రానిక్స్, సిమెంటు పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అనువైన పరిస్థితులు కల్పిస్తాం. స్పేస్ సిటీ రావాలన్న ఉద్దేశంతో ఇండియా స్పేస్ ఎక్స్ సంస్థ స్కైరూట్‌కు 300 ఎకరాలు ఎకరా రూ.5 లక్షల చొప్పున ఇచ్చాం. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సీబీజీపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుపతి జిల్లా శ్రీసిటీలో అనేక పెట్టుబడులు తెచ్చాం. అమరావతిలో క్వాంటం వ్యాలీ వస్తోంది. జనవరి నుంచి క్వాంటమ్ కంప్యూటర్‌కు సంబంధించిన ఎకోసిస్టమ్ ఇక్కడకు తీసుకువస్తున్నాం' అని పేర్కొన్నారు.

**కోడిగుడ్డు మంత్రికేం తెలుసు?**

పెట్టుబడులు చెడగొట్టడం, పరిశ్రమలను తరిమేయడం అలవాటైన వైకాపా నేతలు డేటా కేంద్రంతో ఏదో అయిపోతుందని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని లోకేశ్ దుయ్యబట్టారు. 'కొందరు గూగుల్ రాష్ట్రానికి రాకుండా చేసేందుకు వాళ్లకూ మెయిల్స్ పెట్టారు. గతంలో సింగపూర్ పారిశ్రామికవేత్తలకూ ఇలాగే మెయిల్స్ పంపారు. వారి చర్యలతో ఏపీలో పెట్టుబడులు ప్రమాదం అనే పరిస్థితి కల్పించారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు తక్కువ ధరకు భూములివ్వడంపై వైకాపా వాళ్లే పిల్ వేయించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తే వారికి సమస్య ఏమిటో అర్థం కావడం లేదు' అని అన్నారు. అప్పటి ఐటీ మంత్రిని పెట్టుబడుల గురించి అడిగితే కోడిగుడ్డు కథలు చెప్పారని, విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ పెట్టినప్పుడు కంపెనీల పేర్లు అడిగితే ఒక్క పేరూ చెప్పలేకపోయారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి డేటా కేంద్రాల గురించి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు.

# జనజీవనంలోకి మల్లోజుల వేణుగోపాల్



మహారాష్ట్ర,(మనసులో మాట), అక్టోబర్ 15: గడ్చిరోలిలో మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావులొంగిపోయారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు ఆయుధాలు ఇచ్చి మావోయిస్టులు లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ రావుతో పాటు 60 మంది నక్సల్స్ ను గడ్చిరౌలి ఎస్పీ కార్యాలయంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. మీడియా సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సీఎం సమక్షంలో మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. లొంగిపోయిన నక్సల్స్ ను ఫడ్నవీస్ జనజీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. నక్సల్స్ ఫ్రీ భారత్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం ఫడ్నవీస్ తెలిపారు. మల్లోజుల నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు. అమిత్ షా ఆదేశాలతో మహారాష్ట్రను నక్సల్ ఫ్రీగా మార్చేస్తామని స్పష్టం చేశారుమల్లోజుల వేణుగోపాల్ రావు ఉద్యమ ప్రస్థానం.కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలోని నిరుపేద కుటుంబంలో వేణుగోపాల్ రావు జన్మించారు. దివంగత మావోయిస్టు నేత కిషన్ జీకితమ్ముడు. మల్లోజుల వెంకటయ్య, మధరమ్మ దంపతుల ముగ్గురు కొడుకుల్లో చిన్నవాడు. అగ్రకులానికి చెందిన వేణుగోపాల్ రావుది పోరాట కుటుంబం. తెలంగాణ సాయుధ పోరాటంలో వేణుగోపాల్ తండ్రి వెంకటయ్య పాల్గొన్నారు. 1970ల్లో అడవిబాట పట్టిన ఆయన అన్న కిషన్ జీ మావోయిస్టు అగ్రనేతగా ఎదిగారు. 2011 నవంబర్ 24 బెంగాల్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో కిషన్ జీ మృతి చెందాడు. ఈ ఏడాది జనవరిలో వేణగోపాల్ రావు భార్య తారక్క పోలీసులకు లొంగిపోయింది. 1970ల్లో మల్లోజుల వేణుగోపాల్ రావు మావోయిస్టు ఉద్యమంలో చేరారు. పార్టీ విధివిధానాల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీకి అధిపతిగా వేణుగోపాల్ రావు పనిచేశారుకొత్త గెరిల్లా జోన్ ఏర్పాటు బాధ్యతలను ఆయన స్వీకరించారు. 2010లో పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టారు. పార్టీలో ప్రచురణల విభాగంలో నిర్వహణ బాధ్యతలు స్వీకరించారు. 2010లో దంతెవాడలో సీఆర్పీఎఫ్ పై దాడి ఘటనలో మల్లోజుల హస్తం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. పశ్చిమ బెంగాల్ లో జరిగిన లాల్ గర్ ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించారు. 1981 లో మల్లోజుల అజ్ఞాతంలోకి వెళ్లారు. ఏటూరునాగారం దళంలో సభ్యుడిగా కొనసాగారు. 1982లో మహదేవపూర్ లో ఆయన పోలీసులకు చిక్కారు. ఏడాది పాటు జైలు జీవితం అనుభవించారు. జైలు నుంచి బయటకు వచ్చిన మల్లోజుల మళ్లీ అడవిబాట పట్టారు. 1993లో డీకేఎస్ జెడ్పీ కార్యదర్శిగా నియామకం అయ్యారు. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా నియామకం అయ్యారు. 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎదిగారు. మల్లోజులకు అభయ్, సోను, భూపతి, వికేక్ పేర్లున్నాయి. మల్లోజులపై రూ. 8 కోట్ల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.

# వందేభారత్ 4.0: కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



(మనసులో మాట), అక్టోబర్ 15:భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.04.0)ను అభివృద్ధి చేయ నున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటిం చారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారుసీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా

## జొరావర్.. ఈ ఎద్దు వీర్యంతో నెలకు రూ.4లక్షల ఆదాయం

మేరట్,(మనసులో మాట), అక్టోబర్ 15: ఉత్తర్‌ప్రదేశ్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ విశ్వవిద్యా లయంలో ఇటీవల మూడు రోజుల పాటు నిర్వహించిన వ్యవసాయ మేళాలో ఓ ఎద్దు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆరడుగుల ఎత్తయిన ఈ వృషభం పేరు జొరావర్. దీని బరువు ఏకంగా 16 క్వింటాళ్లు. ఒక ఏడాదిలో దీనినుంచి సేకరించిన వీర్యంతో వీర్యం విక్రయాల ద్వారా నెలకు రూ.4 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. హరియాణాలో . జొరావర్ తమ కుటుం బంలో భాగమని దాని యజమాని, హరియాణా కురుక్షేత్రకు చెందిన నసీబ్ పేర్కొన్నాడు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ డంప్ స్వాధీనం




చర్ల, (మనసులో మాట), అక్టోబర్ 15: చర్ల మండల సరిహద్దు రాష్ట్రమైన ఛతీస్‌గఢ్‌లో మావోయిస్టు భారీ డంపును భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. భారీ మొత్తంలో ఆయుధాలు, పరికరాలు, 5 ఐడీ బాంబుల లభ్యమయ్యాయి. దీంతో మావోయిస్టుల భారీ వ్యూహాన్ని భగ్నం చేశాయి. ఛతీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఉసురు పోలీస్ స్టేషన్ పరిధిలో గల తాడ్పాల గ్రామంలో కోబ్రా 206, సీఆర్పీఎఫ్ 229, 153, 196ల సంయు క్త బృందం తడ్పాలా బేస్ క్యాంప్ నుంచి కేజీహె ఫుట్‌హిల్స్ ప్రాంతంలో ఒక శోధన ఆపరేషన్ నిర్వహించింది.మధ్యాహ్నం 3 గంటలకు మావోయిస్టులు దాచిపెట్టిన భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, బీజీఎల్ తయారీకి సంబంధించిన సామగ్రిని స్వాధీ నం చేసుకున్నారు. 51 లైవ్ బీజీఎల్ ముక్క లు, 100 కట్టల హెటీ అల్యూమినియం వైర్, 50 స్టీల్ పైపు ముక్కలు (బీజీఎల్ తయారీ కోసం) పెద్ద మొత్తంలో విద్యుత్ వైర్, 20 ఇనుప షీట్ ముక్కలు, 40 ఇనుప ప్లేట్ ముక్కలు, శోధన ఆపరేషన్ సమయంలో, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకునేందుకు మావోయిస్టులు అమర్చిన 5 ప్రెషర్ ఐఈడీలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని బీడీ బృందం సహాయంతో సురక్షితంగా కూల్చివేశారు. భద్రతా దళాల అప్రమత్తత, ప్రభావ వంతమైన చర్య కారణంగా మావోయిస్టుల ప్రణాళికలు విఫలమయ్యాయి. ఈ ప్రాంతం లో నిరంతరం పెట్రోలింగ్, శోధన కార్యకలాపాలు జరుగుతున్నాయి.

# నితీష్ కుమార్ మళ్లీ సీఎం కాలేడు: ప్రశాంత్ కిషోర్



పాట్నా: జన్ సురాజ్ పార్టీ నేత ప్రశాంత్ కిషోర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని, కానీ పార్టీ కోసం ఎన్నికల్లో పని చేస్తానని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు. బీహార్‌లో అధికార ఎన్డీఏ ఓటమిని అంచనా వేయడానికి ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణం సీట్లు, అభ్యర్థులను ఖరారు చేయడంలో అసమర్థతను ఉదహరించారు. 243 స్థానాలున్న అసెంబ్లీలో జెడి(యు) 25 సీట్లు కూడా గెలవడానికి ఇబ్బంది పడుతుందని ఇటీవల పిటిఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కిషోర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని పార్టీకి పరిస్థితి మరింత దిగజారిపోయిందని పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో ఎన్డీయే ఓటమి తప్పదన్న ప్రశాంత్ కిషోర్ నీతిష్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని జోస్యం చెప్పారు. అటు ఇండియా కూటమి పరిస్థితి కూడా అంతగా బాలేదన్న ఆయన కాంగ్రెస్, ఆర్జేడీల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయని తెలిపారు. బీహార్ లో తమ పార్టీ అధికారంలోకి వస్తే మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన నెల రోజుల్లోనే 100 మంది అవినీతి రాజకీయ నేతలు, అధికారులపై చర్యలు తీసుకున్నామని హెచ్చరించారు. బీహార్ రాష్ట్రంలో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ 71 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది.

## అంతరిక్షానికి 80వేల కేజీలను
# మోసుకెళ్లేలా రాకెట్లు: ఇస్రో చీఫ్




(మనసులో మాట), అక్టోబర్ 15: అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఇస్రో చీఫ్ వి. నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారు చేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షం లోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామన్నారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణం పేర్కొన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర2040) చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారుచంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

## హిందీ వ్యతిరేక బిల్లు.. అవన్నీ అసత్యాలే - తమిళనాడు ప్రభుత్వం



తమిళనాడు, (మనసులో మాట), అక్టోబర్ 15: తమిళ నాడులో హిందీ భాష వాడకంపై ఆంక్షలు విధించేందుకు స్టాలిన్ ప్రభుత్వం సిద్ధమైందంటూ ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెడుతున్నట్లు జోరుగా సాగిన ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. హిందీ నిషేధానికి సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలూ అందలేదని అసెంబ్లీ కార్యాలయం పేర్కొంది. 'రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించేందుకు తమిళనాడు ప్రభుత్వం ప్రణాళిక వేస్తోందని, ఇందుకు సంబంధించి ఈ శాసనసభ సమావేశాల్లో ఓ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జరుగుతోంది. ఇవి పూర్తిగా తప్పు. దీనికి సంబంధించి ఎటువంటి ప్రతిపాదిత బిల్లు రాలేదు. వదంతులు వ్యాప్తి చేయొద్దు" అంటూ అసెంబ్లీ కార్యదర్శి చెప్పినట్లు తమిళనాడు ఫ్యాక్ట్‌చెక్ విభాగం వెల్లడించింది.

# భారత్‌కు చమురు సరఫరా.. రష్యానే టాప్



రష్యా (మనసులో మాట), అక్టోబర్ 15: అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా.. భారత రిఫైనరీ లకు రష్యా చమురు సరఫరాను కొనసాగిస్తోంది. ఇతర దేశాల నుంచి కూడా భారత్ చమురు కొనుగోళ్లు చేపడుతు న్నప్పటికీ.. రష్యా నుంచే అధికంగా ముడి చమురు సరఫరా అవుతున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య అనలిటిక్స్ సంస్థ కెప్లెర్ విడుదల చేసిన నివేదికల ప్రకారం..సెప్టెంబర్‌లో 34శాతం ముడి చమురును మాస్కోనే భారత్‌కు సరఫరా చేసింది. గత నెలలో మాస్కో నుంచి భారత్ సగటున రోజుకు 45 లక్షల బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసింది. అయితే అంతకుముందు నెలతో పోలిస్తే ఈ కొనుగోళ్లలో 10శాతం వాటా తగ్గినట్లు నివేదికలు తెలిపాయి. ఆగస్టుతో పోలిస్తే ఇది 70,000 బ్యారెళ్లు అధికం. అయితే గతేడాది సెప్టెంబరుతో చూస్తే పెద్దగా మార్పు లేదు. ఇందులో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లతో (34% వాటా) భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా అగ్రస్థానాన్ని కొనసాగిం చింది. ఈ ఏడాది మొదటి 8 నెలల్లో రష్యా నుంచి సగటు దిగుమతులతో చూస్తే మాత్రం, సెప్టెంబరులో అంతర్జా తీయ వాణిజ్య అనలిటిక్స్ సంస్థ కెప్లెర్ గణాంకాలు స్పష్టంచ శాయి. ఈ దిగుమతుల తగ్గుదలకు మార్కెట్ డైనమిక్స్ కారణమని.. అమెరికా బెదిరింపులకు, దీనికి ఎటువంటి సంబంధం లేదని అంతర్జాతీయ వాణిజ్య అనలిటిక్స్ సంస్థ కెప్లెర్ గణాంకాలు స్పష్టం చేశాయి.

## పాకిస్థాన్‌ను అమ్మేశారుగా.. :షెహబాజ్ షరీఫ్‌పై విమర్శలు



ఈజిప్టు, (మనసులో మాట), అక్టోబర్ 15: ఇజ్రా యెల్- హమాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజి ప్టులోని షర్మ్-ఎల్- షేక్‌లో శాంతి ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాక్ ప్రధాని షెహ బాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తడంపై స్వదేశంలోనే పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ట్రంప్ చేతిలో కీలుబొమ్మలా మారి.. పాక్‌ను అమ్మేశారంటూ నెటిజన్లు షరీఫ్‌ను దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడిని షరీఫ్ అంతలా పొగడాల్సిన అవసరం ఏముందని..ఆయన చర్యలు విదేశాల్లో తమ దేశాన్ని అవమానపరిచినట్లు ఉన్నాయని పాక్ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పాక్‌కు చెందిన చరిత్రకా రుడు అమర్ అలీ జాన్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. సమయం దొరికినప్పుడల్లా షరీఫ్ అనవసరంగా ట్రంప్‌ను ప్రశంసిస్తుండడం పాకిస్థానీయులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. ఇతర దేశాల పర్యటనకు వెళ్లినప్పుడల్లా షరీఫ్ ట్రంప్ దృష్టిలో పడడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారని..వాటివల్ల ప్రపంచ దేశాల ముందు ఆయన చులకన అవుతారని ఓ నెటిజన్ విమర్శించారు. షరీఫ్ ట్రం ప్‌ను ఏమని పొగిడారంటే?ఇటీవల ఈజిప్టులోని షర్మ్- షేక్ లో జరిగిన శాంతి ఒప్పంద సమావేశంలో షరీఫ్ మాటా ్లడుతూ..ట్రంప్‌పై పొగడ్తల వర్షం కురిపించారు. 'ఈ రోజు చరిత్రలో గొప్ప రోజులలో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు' అని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్- పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి.

# రోజురోజుకీ భూమిపై రాలిపోతున్న స్టార్‌లింక్ ఉపగ్రహాలు..



(మనసులో మాట), అక్టోబర్ 15: ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహాలు తరచూ భూవాతావరణంలోకి పడిపోతుండడం)పై ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీటివల్ల భూ కక్ష్య భద్రతకు ముప్పు కలిగించే ఖగోళ వ్యర్థాల చైన్ రియాక్షన్ ) ఉండే అవకాశం ఉందని స్మిత్సోనియన్ ఖగోళ శాస్త్రవేత్త జోనాథన్ మెక్‌డోవెల్ వెల్లడించారు. ప్రస్తుతం రోజుకు ఒకటి నుంచి రెండు స్టార్‌లింక్ ఉపగ్రహాలు భూ వాతావరణలోకి ప్రవేశిస్తున్నా యని.. ముందుముందు భూమిపై రాలిపోతున్న స్టార్‌లింక్ ఉపగ్రహాల సంఖ్య రోజుకు 5 వరకు పెరగవచ్చని తెలిపారు. భవిష్యత్తులో స్పేస్‌ఎక్స్, అమెజాన్ చేపట్టిన ప్రాజెక్ట్ క్రైపర్, చైనాకు చెందిన మరిన్ని ఉపగ్రహాలు కక్ష్యలోకి ప్రవేశించ డంతో వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం కక్ష్యలో 8 వేలకు పైగా స్టార్‌లింక్ ఉపగ్రహాలు ఉన్నాయని.. చైనా మరో 20 వేల ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెడుతుందనే అంచనా వేస్తున్నట్లు తెలిపారు. స్టార్‌లింక్ ఉపగ్రహ జీవిత కాలం దాదాపు ఐదు నుంచి ఏడేళ్లు ఉంటుందని.. అనంతరం వాటంతటవే కక్ష్య నుంచి తొలగి భూమిపై రాలిపోతాయన్నారు. ఒక్కోసారి ఉపగ్రహాలలోని వ్యవస్థల్లో తలెత్తే వైఫల్యాలు లేదా సౌర కార్యకలాపాల వల్ల కూడా అవి పడిపోతాయన్నారు. అయితే ఖగోళంలో ఇలాంటి ఉపగ్రహాలు, రాకెట్ శకలాల సంఖ్య పెరగడం వల్ల అంతరిక్ష వ్యర్థాలు ఎక్కువై.. కెస్లర్ సింద్రోమ్ అనే చైన్ రియాక్షన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్త జోనాథన్ మెక్‌డోవెల్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనివల్ల కక్ష్యలో ఉన్న ఇతర ఉపగ్రహాలు ఢీకొనే అవకాశం ఉంటుందని.. ఖగోళ వ్యర్థాల చైన్ రియాక్షన్, సౌర కార్యకలాపాలపై ప్రభావం ఉంటుందన్నారు. మరోవైపు స్టార్‌లింక్ తరచూ కక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం వల్ల అంతరిక్ష ట్రాఫిక్ ఏర్పడి.. మానవాళికి పెద్ద సవాల్‌గా మారుతుందన్నారు. రాబోయే పదేళ్లలో మస్క్ సంస్థ మరో పదివేల ఉపగ్రహాలను ప్రయోగించే అవకాశం ఉందని అంచనా వేశారుకెస్లర్ సింద్రోమ్ అంటేకెస్లర్ సింద్రోమ్ అనేది ఖగోళ వ్యర్థాలకు సంబంధించిన చైన్ రియాక్షన్. ఇక్కడ భూ కక్ష్యలో శిథిలాల సంఖ్య పెరిగినప్పుడు, అవి ఒకదానికొకటి ఢీకొని మరిన్ని శిథిలాలను సృష్టిస్తాయి. దీనివల్ల ఉపగ్రహాలకు, భవిష్యత్ అంతరిక్ష పరిశోధనలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంటుంది.

# మళ్లీ భగ్గుమన్న పాక్- అఫ్గాన్ సరిహద్దు..

పాకిస్థాన్,(మనసులో మాట), అక్టోబర్ 15: అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య మళ్లీ ఘర్షణలు మొదలయ్యాయి. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే అఫ్గాన్ సైన్యం దాడులకు పాల్పడిందని పాక్ అధికారులు ఆరోపించారు.అఫ్గాన్ దాడులకు తాము ప్రతిదాడులు చేశామని, దాని ట్యాంకులను, సైనిక పోస్టులను దెబ్బతీశామని స్థానిక మీడియాతో పాక్ భద్రతాధికారులు పేర్కొన్నారు. అఫ్గాన్‌లో ఖోస్ట్ ప్రావిన్స్‌లోని డిప్యూటీ పోలీసు ప్రతినిధి తాహిర్ అహ్రర్ కూడా ఈ ఘర్షణలను ధ్రువీకరించారు. పాక్ ప్రభుత్వ మీడియా ప్రకారం.. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే అఫ్గాన్ దళాలు, తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ సంయుక్తంగా తమ భూభాగంలోని పోస్టులపై కాల్పులు జరిపారని పేర్కొంది. దీనికి పాక్ దళాల నుంచి బలమైన ప్రతిస్పందన వచ్చిందని తెలిపింది. టీటీపీకి చెందిన విశాలమైన శిక్షణ కేంద్రాన్ని ధ్వంసం చేశామని పాక్ భద్రతాధికారులు తెలిపారుమధ్యవర్తిత్వానికి సిద్ధం: జేయూఐ-ఎఫ్ చీఫ్పాక్- అఫ్గాన్ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఘర్షణలపై 'జమైత్ ఉలేమా- ఈ- ఇస్లాం-ఫ్లజ్ పార్టీ చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహమాన్ స్పందించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు మధ్యవర్తిత్వం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గతంలో పాక్- అఫ్గాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో తాను కీలక పాత్ర పోషించానన్నారు. ఇప్పుడు కూడా తాను అది చేయగలనని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## ఆల్మట్టిపెంపుతో నష్టమే ఎక్కువ!

కర్నాటక ప్రభుత్వం కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచాలని తీసుకున్న నిర్ణయం మరోమారు తీవ్ర ఆందోళనకు దారి తీసింది. డ్యామ్ ఎత్తు పెంచితే ఆ రాష్టానికి ప్రయోజనం చేకూ ర్చే అవకాశం ఉన్నా.. తెలంగాణకు మరిం త నష్టం చేకూరే అవకాశాలు ఉన్నాయని సాగునీటి నిపుణులు, రైతు సంఘాలు, వా మపక్ష పార్టీల నేతలు ఎప్పటి నుంచో ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల అధికార, ప్రతి పక్ష పార్టీల నాయకులు తలో మాట మాట్లాడుతున్నా ఆల్మ ట్టి డ్యాం ఎత్తు పెంపును అడ్డుకోవడంలో వాళ్ళు చేసింది ఏమీ లేదని కళ్ళముందటి చరిత్ర నిరూపిస్తూనే వుంది. ఆల్మట్టి డ్యాం చుట్టూ వున్న రాజకీయాల్ని మొదటి నుంచి గమనిస్తున్న ప్రజాప్రతినిధిగా ఈ పాపంలో గతంలో రాష్టాన్ని ఏలిన పార్టీలదే అని చెప్పక తప్పదు. కృష్ణా జలాలపై కర్ణాటకకు 509 టీఎంసీలను కేటాయిస్తూ బచావత్ ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది.దానికి అనుగుణంగా అప్పర్ కృష్ణా నదిపై ఆల్మట్టి, నారాయణపూర్, హిప్పర్గి వియర్ ప్రాజెక్టులను చేపడుతూ వచ్చింది కర్ణాటక ప్రభుత్వం. 509 మీటర్ల ఎత్తులో ఆల్మట్టి డ్యాంను నిర్మాణం చేపట్టారు. అంత వరకు బాగానే ఉంది. కానీ 1994లో కర్ణాటకలో హెచ్‌డీ దేవెగౌడ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే ఆల్మ ట్టి డ్యాం ఎత్తును 509.016 అడుగుల నుండి 524.526 అడుగులకు పెంచాలని నిర్ణయం తీసుకుందిడ్యాం ఎత్తు పెంపు నిర్మాణం ఆ రాష్ట ప్రజలకు ఉపయోగకరమయినప్పటికీ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెం చితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్లగొండ, వికారాబాద్ జిల్లాలకు సాగునీరు, హైదరాబాద్ నగరానికి తాగునీరుకు సైతం ఇబ్బందులు వ స్తాయంటూ అనాడు సీపీఎం శాసన సభ నేతలుగా మేమంతా అసెంబ్లీలో ఆ అంశా న్ని లేవనెత్తాంకర్నాటక ప్రభుత్వం దిగువ రాష్ట్రాల అభ్యంతరాలను ఏమాత్రం లెక్క చేయడం లేదు. తమ రాష్ట వ్యవసాయ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి పెట్టింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఇది రాజకీయ రూపు దాల్చింది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు ఆల్మట్టి ఎత్తు పెంపు ఇబ్బందికర అంశంగా మారిపోయింది.ఆల్మట్టి డ్యాం ఎత్తు వివాదం ఇదేమి కొత్తకాదు. 2000లలోనే ఈ డ్యాం ఎత్తు పెంపుపై అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్య తిరేకత తెలిపింది. కృష్ణా ట్రిబ్యునల్ ముం దు దీన్ని లేవనెత్తింది. ఇప్పటికీ ఇది ట్రిబ్యునల్ ముందు విచారణలో ఉంది. చివరకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డ్యాం ఎత్తును 519 మీటర్లకు పరిమితం చేశారు. అయినప్పటికీ, కర్నాటక ప్రభుత్వం ఇప్ప డు భూసేకరణతో పాటు ఎత్తు పెంపునకు అడుగులు వేస్తోంది.ఈ నేపథ్యంలో గత నెల 16న కర్ణాటక రాష్ట మంత్రివర్గం ఆల్మ ట్టి ఎత్తు పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ పెంపు వల్ల కేవలం తెలంగాణ ప్రాంతానికే కాకుండా రాయలసీమ ప్రాంతం కూడా ఎడారిగా మారే ప్రమా దం ఉంది. హంద్రీనివాకు, తెలుగు గంగ కు నీళ్లు రావని క్రమంగా నీటి సమస్య ఏర్పడుతుందని, ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టుకు మరింత ఇబ్బంది ఏర్పడుతుందనేది అందరి వాదనఅధిక వర్షాల సమస్యలో వరద నీరు వచ్చిన సందర్భంలో తప్ప మిగతా సందర్భాల్లో ఆల్మట్టి వల్ల కృష్ణా పరివాహక ప్రాంతాల ప్రజలకు నష్టమే తప్ప లాభం లేదనేది ఎప్పటి నుంచో సీపీఎం పార్టీ చెబుతూ వస్తుంది. కృష్ణానదిపై కర్ణాటక ప్రభుత్వం బాగల్కోట్ జిల్లా ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం (1995 - 96) లోనే.. 'ఆ ప్రాజెక్టుతో మనకు ప్రమాదం పొంచివుందని' సత్తెనపల్లి శాస న సభ్యురాలిగా నేను అసెంబ్లీలో లేవనెత్తితే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు.'కమ్యూనిస్టులకు ముందే కలలు వస్తాయా?' అని అవహేళన చేశారు తప్ప ఆ సమస్య లోతును అర్థం చేసుకోలేక పోయారు. 1996 లోక్‌సభ ఎన్నికల్లో యునైటెడ్ ఫ్రంట్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, దేవగౌడ్ పట్ల మృదు స్వభావంగా వ్యవహరించడంతో అప్పటి కర్ణాటక అధికారులు యధేచ్ఛగా ఎత్తును పెంచుకుంటూ పోయారు. ఒకరకంగా 2002 నాటికే ఆ పనులు పూర్త య్యాయని చెప్పవచ్చు.గత సర్కార్ నిర్లక్ష్య'మా పాలన, మా నీళ్ళు, మా ఉద్యోగా లు' అంటూ అస్తిత్వ ఉద్యమాన్ని లేవనెత్తి న తెలంగాణ ఉద్యమ నాయకులు అధికారంలోకి వచ్చాక ఆల్మట్టి విషయంలో చే సిందేమీ లేదనీ చెప్పక తప్పదు. ఆంధ్ర పా లకుల వల్ల ఈ ప్రాంతం ఎడారిగా మా రిందని ఎద్దేవా చేసిన వాళ్ళు అధికారంలోకి వచ్చాక గత పదేళ్ల కాలంలో చేసిం దేమిటనేది ఆలోచించుకోవాలి. ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) వేదికల మీద మాట్లాడుతూ..

డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక



# ఆధ్యాత్మిక శీర్షిక....

## దీపారాధన ఫలితాలు మీకు తెలుసా..!?

**దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపంజ్యోతిః నమో నమః**
**దీపేన హరతేపాపం దీప దేవి నమో నమః**

దీపం పర బ్రహ్మ స్వరూపం. పరాయణత్వం కలిగిందై. పాప ప్రక్షాళన చేయును. మన ఇంట సిరులు ఇచేది దీపజ్యోతియే !

అట్టి దీపదేవికి నమస్కరిస్తున్నాను.దీపం జ్ఞానానికి చిహ్నం. నిర్లక్ష్యమన్న చీకటిని పారదోలే దివ్యజ్యోతి. ప్రతి ఇంట్లోనూ దేవుని ముందు ఉదయం, సాయంసంధ్యవేళ ఒకటి, రెండుసార్లు దీపారాధన చేయడం హిందూవుల ఆచారం. ఇళ్ళల్లో ఎప్పుడూ దీపం వెలుగుతూనే ఉంటుంది. దీనిని "అఖండ" దీపం అంటాము. అన్ని పవిత్ర సందర్భాలలోనూ జ్యోతి వెలిగించి ప్రారంభించే సంప్రదాయం మనకు ఉంది. దీప కాంతి చీకటిని పారదోలినట్లే, జ్ఞానం నిర్లక్ష్య ధోరణిని నిర్మూలిస్తుందం టున్నారు పెద్దలు. అందుకే అన్ని రూపాల్లోని సంపద అయిన గొప్ప జ్ఞానాన్ని సముపార్జించుకోవడం కోసం, అన్ని పవిత్ర సందర్భాలలోనూ మన ఆలోచనలకు, చర్యలకు సాక్ష్యంగా జ్యోతి వెలిగిస్తాము. సంప్రదాయబద్దంగా వెలిగించే నూనే దీపానికి ఆధ్యాత్మిక గుర్తింపు ఎక్కువుగా ఉంటుంది. దీపపు కుందిలో పోసే అవు నెయ్యి , వత్తి మనలోని కోరికలు, అహంభావ ధోరణులకు సంకేతం. భగవంతుని ముందు దీపం వెలిగించగానే మనలోని కోరికలు నెమ్మదిగా ఆవిరవుతూ, అహం కాలిపోతూ వుంటుందని అర్థం చేసుకోవాలి.రాతి యుగంలో రాతినే దీపపు సెమ్మెలుగా మలచి దీపారాధన చేసేవారు.అలాగే రకరకాల గుళ్ళల్లోనూ కూడ దీపారాధన కు ఉపయోగించేవారు. ఆ తరువాత మట్టి ప్రమిదలు వాడుకలోకి వచ్చేసాయి.ఆర్థికంగా ఉన్నవారు స్వర్ణదీపాలు, నవరత్నములు పొదిగిన దీపాల సెమ్మెలుగా మలచి దీపారాధన చేసేవారు.

**దీపారాధనలు కొన్ని ప్రదేశాలలో వెలిగించడం వల్ల విశే షమైన ఫలితాలు ఇస్తాయి.**

మనము ఇంట్లో చేసే నిత్య దీపారాధన ను "వ్యష్టి " దీపారాధన అంటారు. అంటే ఇంటికి వెలుగునిచ్చి, ఆ ఇంటిల్లిపాదికి ఐశ్వర్యసంపద కలిగించేది ....అలాగే దేవాలయాలలో చేసే దీపారధనకు దేవతల అనుగ్రహం కలుగుతుంది...విశే ష ఫలితాలు .తులసి కోట వద్ద చేసే దీపారాధనని " బృందావన" దీపారాధన అంటారు.

దేవుడికి ప్రత్యేకించి చూపించే దీపారాధనను "అర్చనా" దీపాలు అంటారు.నిత్య పూజలలో ఉపయోగించే చిరుదీపాలను నిరంజన దీపాలంటారు.గర్భగుడిలో వెలిగించే దీపాన్ని "నందా" దీపము అని అంటారు.లక్ష్మిదేవి ఉన్న గర్భగుడిలో గుడిలో వెలిగించే దీపాన్ని "లక్ష్మి దీపం" అంటారు.దేవాలయ ప్రంగణములొనున్న బలిపీఠం పై వెలిగించే దీపాన్ని ఆ దేవాలయ దృష్టి నివారణగా "బలిదీపం" అని అంటారు.ఆ సమీపాన ఉన్న ఎత్తాయిన స్థంబం పై వెలిగించిన దీపాన్ని "ఆకాశదీపం" అంటారు.పంచాయతన దేవాలయాలలో దేవతలు.. శివుడు, విష్ణువు, అంబిక, గణపతి, ఆదిత్యుడు(సూర్యుడు) లున్న ఒక్కొక్క దేవత దగ్గర వెలిగించే దీపారధనకు వివిధ పేర్లు ఉన్నాయి. శైవరూపంలో నందిరూపంగా, నాగరూపంలో మేళవించిన దీపాలు కనిపిస్తాయి.

**విష్ణువు వద్ద దీపకృతులు :**

శంఖు,చక్ర,గద,పద్మ"రూపాలు కనిపిస్తాయి.ఏక ముఖం- మధ్యమం, ద్విముఖం - కుటుంబ ఐక్యత, త్రిముఖం-ఉత్తమ సంతాన సౌభాగ్యం, చతుర్ముఖం - పశుసంపద మరియు ధన సంపద, పంచముఖం సిరిసంపదుల వృద్ధి ఫలితములు ఉండును.అలాగే మట్టి, వెండి పంచలోహాదుల ప్రమిదలు దీపారాధనకు వాడటం



శ్రేష్టం.వెండి కుందులు అగ్రస్థానం . పంచ లోహపు కుందులు ద్వితియ స్థనం.దీపారాధన చేసే తప్పుడు తప్పనసరిగా ప్రమిదల క్రింద చిన్న పళ్ళెము పెట్టడం శ్రేష్టం. మట్టి ప్రమిదలో దీపారాధన చేస్తే, ఆ ప్రమిద క్రింద మరో ప్రమిద పెట్టాలి.ఇంట్లో నిత్య దీపారాధన సంధ్యా సమయాలలో తప్పనసరిగ చెయ్యాలి. నిత్యం శు భఫలితాలను ఇస్తు, దుష్ట శక్తులు నశిస్తాయి. ఆ ఇంటా అందరు క్షేమముగా ఉంటారు.దీపం వెలించడానికి ఒక వత్తి ఉపయోగించరాదు. ఒక వత్తి దీపం శవం ముందు వెలిగిస్తారు. అంటే జీవుడు పరమాత్మలో కలిశాడని అర్థం.దీపారాధనకు స్టీలు ప్రమిదలు ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదు. అగ్గిపుల్లతో దీపం వెలిగించారాదు. అగరబత్తీల ద్వారా వెలిగించవచ్చు. దీపం కొండెక్కితే "ఓమ్ నమః శివాయ" అని 108 సార్లు జపించి దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల ఎలాంటి కీడు జరగదు.

దీపారాధన తర్వాత మూడు చోట్ల కుంకుమ పెట్టి అక్షితలు వేస్తే మంచిది. సూర్యాస్తమయం నుంచి సూర్యోదయందాకా, దీపమున్న ఇంటిలో, దారిద్ర్యముండదు. దీపారాధన చేసేటప్పుడు ముందుగా ఆవు నెయ్యి పొసి తర్వాత 3వత్తులు వేయాలి. ప్రదోశ కాలం సాయంత్రం 5 30 నుండి 6 30 లోపల దీపం వెలిగించి కృతజ్ఞతలు చెప్పి విశ్వం తో శంభాల తో కనెక్ట్ అయ్యి మరల ప్రకృతి మరియు మన శరీరం ఆత్మ తో కనెక్ట్ అవ్వాలి

..మీ ...
హరి హర నాధ రాజు
శంభాల 360
సొల్యూషన్స్



# సామాజిక వేదనల సుస్పష్ట స్వరం

కవిత్వాన్ని అందునా సామాజిక సమస్యల ప్రతిఫలనాల కవిత్వం రాయడం కష్టం. రాసి మెప్పించడం ఇంకా కష్టం. సంఘటనాత్మక కవిత్వం ప్రతిస్పందన వేగంగా వుండటం వలన అందులో ఆవేశం, వేదన తప్ప కవితాత్మ పలకదు అనేది సహజంగా వచ్చే మాట. అయితే సామాజికాన్ని కూడా సంలీనం చేసుకొని కవిత్వం పలికే వాళ్ళు అరుదుగా వున్నారు. అందులో ఒకరు పి.శ్రీనివాస్ గౌడ్. ఆయన ఇటీవల తెచ్చిన అంబపలుకు కవితా సంపుటి భిన్న భావాల మిశ్రమం. అనేక వాదాల ప్రతిబింబంఇందులో మొత్తం 53 కవితలున్నాయి. ఒక మూడు నాలుగు కవితలు మినహాయిస్తే మిగతావన్నీ గొప్పగా మెచ్చుకోదగ్గ కవితలు. ఇందులో చాలా వరకు సామాజిక స్పృహతో, మనిషంతా మగ్గిపోయి రాసిన కవితలుగా అగుపిస్తాయి. సమాజంపై విసిగిపోయి అరాచక వ్యవస్థను నగంగా నిలబెట్టి, తన కవితల తూటాలతో నిజంగానే కాల్చిపడేశారు. 'అంబ పలుకు' అంటున్నా కవితలో అమ్మోరు పూనినట్లు కవి త్రిశూలాన్ని పదును పెట్టినట్లు తన అక్షరాలను ఆయుధాలుగా పేర్చి, ప్రతి పాదాన్ని పదునైన కత్తిలా, ఆ కత్తి ప్రతి స్త్రీకి అండగా నిలిచే ఆయు ధాలుగా రూపొందించాడని చెప్పవచ్చు. మనం ఇక్కడ ఆ కవితలోని కొన్ని పాదాలను చూద్దాం."చిందరవందరయి రక్తమోడుతున్న మానంతోరోడ్డుమీద బరిబిత్తల పరిగెడుతున్నాఒక్క గుడ్డముక్క కప్పలేని కనికరం గలదేశం మనది%పుస్తేకట్టి పస్తులుంచి మొగుడు చేసేఅత్యాచారం అపచారం కాదని- సుద్దులు బుద్ధులు చెప్పే పుణ్యభూమి మనది..ఆడపిల్లని మహాలక్ష్మిని తలచే నేల మనదిస్త్రీని దేవతని పూజించే జాతి మనది..జై బోలో భారత్ మాతాకీ.." అంటూ మన దేశంలో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఆపదలో ఉన్న స్త్రీలకు కనీసం గుడ్డ కప్పలేదని ఎలాంటి మనుషులు దేశంలో నివసిస్తు న్నారని, కనీసం కనికరం చూపని దేశమని వ్యంగ్యంగా చెప్తూ ఈ మనుషుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపారు. అంతే కాదు, మనదేశం పుణ్యభూమిగా భావిస్తాం. స్త్రీని దేవతగా మహాలక్ష్మీగా పూజించే ఈ నేల మీద కేవలం భారత మాతకి జై అని నినాదాలు పలికే ఒట్టి మనుషులే మెండుగా ఉన్నారని, సహాయం చేసే చేతులు చాలా అరుదైపోయాయని పేర్కొన్నారు. ఇలాంటివి ఎన్ని జరిగినా మనుషులు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, మన జాతికి ఇలాంటివి జరిగితే గర్వంగా ఉంటుందా అని ప్రశ్నించారు. రీతీశీబస శీ %ఎ%వ %ఖ =ఖ%జూవ చీ%ఖ%ఱశీఅ అని అంటారు. రేప్ నేషన్ ఎంత వింత పదం కదా. విషాదమైన స్వరం కదా. మీనా కందస్వామి రాసిన ఈ కవిత సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే కదా..ఎన్ని చూస్తూ విస్తూపోయారో ఆ మాటన డానికి అతని గుండె, ఆలోచనలు, రక్తం ఎన్నిసార్లు మరిగి, గడ్డకట్టి, ఆవేదన నాళాలై ప్రవహించి ఉంటాయి. ఎన్నిసార్లు అతని నిద్రను పాడు చేసుంటాయి. ఎన్ని ప్రశ్నలు అతన్ని చుట్టు ముట్టాయి. కనపడని గాయాలకు తీవ్రమైన నొప్పిని అనుభవించాడు కనుకే ఆ మాట చెప్పగలిగారు కవి.మరొక పాదంలో తన గాఢమైన ప్రభావిత అక్షరాలను ఈవిధంగా చెప్తూ %ా% 'ఈ భారతదేశపు నాలుగు స్తంభాల లాగ/ ఆక్రోశించే ఆడపిల్లల కోసం ఏ దేవరాతి స్తంభము.. పేగిలిరాదు / భక్తి భావదాస్యాల సంకెల లోంచి ఏ వెలుగూ రాలిపడదు' అని విపరీతమైన భక్తులుగా కొలిచే దేవుళ్ళు ఆ రాతి స్తంభములు వచ్చి ఏ స్త్రీని ఏ ఒక్కసారైనా కాపాడాయా అంటూ ఆయన ప్రశ్నిస్తున్నాడు.ఈ అంబపలుకు కవితా ఒక్కటి చాలు ఆయన సమాజంలో జరిగే అఘాయిత్యాలను తన సాహిత్యంతో ఎదురిస్తూ, చెంపపెట్టులాగా, దేశంలో మకిలిగా నిద్రిస్తున్న ఎందర్నో చైతన్య వంతుల్ని చేస్తున్నారని చెప్పడానికి ఈ కవితొక్కటి చాలు. గుళ్లలోని అమ్మలు రారు. ఇంట్లో ఉన్న అమ్మలు మీరైనా రోడ్డెక్కండి, ఆడపిల్లను బలిచేసే మృగాలను కంటికి కనిపించకుండా చేయండి. నీ ఇంట్లోనే ఇలాంటి వ్యక్తులు ఉంటే వాళ్ళని కొంపల నుంచి బయటకు తరిమికొట్టండనీ చెప్తూన్నారు. ఇదిగో ఇలా %ా"గుళ్ళలోని అమ్మ ఎలాగూ పలకదఇళ్లలోనే అమ్మలు మీరైనా పలకండి%ొబలయిన ఆడపిల్లల్ని కాదమద బలిసిన మగవాళ్ళఇళ్లల్లో నుంచి బహిష్కరించండి" అని. ఎన్ని చట్టాలు మారినా, ఎన్ని తీర్పులు ఇచ్చినా, ఎన్ని శిక్షలు వేసినా మీరు కదలనంతా వరకు ఇవి ఆగవు జరుగుతూనే ఉంటాయి. మార్పు మీలో కూడా రావాలని చాలా దృఢ సంకల్పంతో స్త్రీలు ముందడుగు వేయాలని పిలుపునిస్తున్నారు కవి శ్రీనివాస్ గౌడ్. ఈ కవితలో కవి ఒక రెబల్‌గా, ఒక తిరుగుబాటు దారుగా కనిపిస్తాడు. అతని హృదయం ఒక బాధిత స్త్రీల పక్షాన నిలిచింది. అతని హృదయం ఎంత బలమైనదో, అంతా సున్నితమైనది కూడా అది కవి మనసు గొప్పతనానికి తార్కాణం. నాకు ఈ కవితల ద్వారా నిత్యం స్త్రీల పక్షాన నిలిచే తమిళనాడుకి చెందిన మీనా కందస్వామిని గుర్తుకు తెచ్చేరు. ఇలాంటి కవి స్వరాలు నేడు సమాజానికి చాలా అవసరం. ఎందుకంటే సమాజంలో మార్పు రావాలంటే, బాధితులే కాదు, మార్పు చేయగలవారు కూడా మాట్లాడాలి.ఇకపోతే చారిత్రాత్మకైన కట్టడాల్లో అందరూ దాని వెనకున్న చరిత్రను, శిల్పాలను, ఆ కట్టడాలను, రాజులను, వారి కీర్తిని చూస్తే కవి మాత్రం శిథిలాల హృదయాలను చూశాడు. వాటితో మనసు విప్పి మాట్లాడారు. ఆ రక్తపు మరకలను అంటించుకుని కబోదిలా నిలబడి పోయిన ఆ బండరాళ్లఓ కుమిలి పోయిన సైనికుల వీరగాథలను ఆయన తడిమి చూశారు. అందుకే హంపీ మీద ఒక పది కవితలు రాశారు. "ఒక రాయిని మీటితే ఏ రాగం వినిపిస్తుంది..?" అంటూ ఈ రాజ్యం ఒక రాయి లాంటి పాలన అని చెప్తారు. ప్రజల బాధలు ఏ రాగంలోనైనా పట్టించుకోని పాలకుల నిజమైన రాయిలా పాలన అందించారు అని చెప్తూ మరో పాదంలో కవి.. "రాజుల సంగతి సరే తల తెగిపడిన బంటుల కథలన్నీ బండరాళ్ళయి పడున్నాయా?" అంటారు.

ఇందులో కవి పూర్తిగా ప్రజల పక్షాన నిలిచి శ్రమ జీవుల చెమట చుక్కలతోను, సైనికుల నెత్తుటి మరణాలతోనూ ధారపోసి నిర్మించిన నగరాన్ని పాలకులు



మర్చిపోయారు. కేవలం రాజుల గురించే చెప్తున్న చరిత్ర సైనికుల త్యాగాలను మర్చిపోయింది అంటూ అవి కదలని శిల్పాల్లా, మోడుబారిన బండరాళ్ళలా మూలన పడున్నాయని కవి హృద్యంగా వర్ణించారు. ఇదే కవితలో %-% "రాయి రాయి కరిగే వేళ ఈ రాళ్ల కింద/ నలిగిన కథలు విని కరిగి నీరయే వారెవరు? ఈ బండల మాటున మోగిన గుండెల వెతలు కని/ కంటి చెమ్మనైన కనికరించేదెవరు?" అంటూ పాలకులు గర్వం నెత్తికెక్కి ఉన్నారు బంటుల పోరాటాన్ని మర్చి పోయారు. సైనికుల కథలు నలిగిపోయాయి. అవిప్పుడు వాడిపోయినా కథలు వాటిని తట్టిలేపడానికి ఎవరు లేరు రారు. కనీసం కంటనీరు కార్చేదెవరని' ప్రశ్నించారు. హంపీ వంటి ప్రదేశాన్ని కవి చూసిన విధానం సామాన్య వీక్షణం కాదుబీ అది ఒక చరిత్రతో జీవించే అనుభవం. అక్కడి శిల్పాలు, గోడలు, చీకటి, వెలుతురు అన్నీ కూడా అతని కవితల్లో బలమైన ప్రతిబింబాలుగా మారాయి. ఇది కేవలం కవితల సంపుటి మాత్రమే కాదుబీ ఇది సమాజంలోని అసమానతలపై, అన్యా యాలపై, నిశ్చేష్టతపై ఒక తీవ్రమైన స్పందన. ఈ కవితల్లో భావోద్వేగం మాత్రమే కాదు, ఒక అవగాహన, బాధితుల పట్ల సహానుభూతి, బాధను ప్రతిఫలించే గొంతు %ా% అన్నీ పాఠకులకు చాలా స్పష్టంగా వినిపిస్తాయి.

చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ప్రభుత్వ వ్యవస్థల నిర్లక్ష్య వైఖరి, నగరాల్లోని అక్రమ కట్టడాలు, కనుమరుగుతున్న చిన్ననాటి జ్ఞాపకాలు, ఒంటరితనపు నిర్వేదం, చైతన్య కాంతులు నింపిన అంబేద్కర్ గురించిన స్మరణం %ా% చాలా అంశాలు ఇందులో కవితలుగా అమరాయి. తల్లి మమకారం ఎలాంటిదో, అది లేని మనిషి ఎలా ఉంటాడో లోతైన భావోద్వేగంతో తల్లి ప్రేమను వర్ణించారు కవి. అమ్మలేని లోటును జీవితంలో ఏ జీవీ తీర్చలేదని, తన జీవితాన్ని తిరిగి అమ్మల కోసం త్యాగం చేస్తానని కవి తన సున్నిత హృదయాన్ని ఆవిష్కరించారు. ఈ కవితలన్నీ చాలా నైపుణ్యతతో కూడుకొని పాఠకుల మనసుని తాకుతాయి. బాధను పంచుకుంటాయి. అనేక ప్రశ్నలను మెదళ్ళలో మొలిపిస్తాయి. వాటి సమాధానాల కోసం మనల్ని ఆలోచించమని మన మెదడుకి మేత అందిస్తాయి. శ్రీనివాస గౌడ్ గొప్ప కవిత్వమే కాదుబీ మంచి కథలు రాశారు. విమర్శనా వ్యాసాలు రాశారు. అనువాదాలు చేశారు. సామాజిక స్పృహ ఉన్న సృజనశీలిగా వివిధ ప్రక్రియల్లోకి విస్తరిస్తున్న ఆయన నుంచి మరింత గొప్ప సాహిత్య భాగస్వామ్యాన్ని ఆశించవొచ్చు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 16 అక్టోబర్ 2025 పేజీ :5

# ఆత్మ నిర్భరతకు స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం

**విశాఖపట్నం(మనసులో మాట), అక్టోబర్ 15:** ఆత్మనిర్భరతకు స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం అని బిజెపి బిసి నేత మూల వెంకటరావు కొనియాడారు. కలాం 94వ జయంతి సందర్భంగా బుధవారం ఏయూ ఆర్ట్స్ కళాశాల వద్ద గల ఆయన విగ్రహానికి బిజెపి నేతలు మూల వెంకటరావు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ కేశవ్ కాంత్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూర్ భాషా షరీఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మూల వెంకటరావు మాట్లాడుతూ భారతదేశ క్షిపణి పితా మహుడు డాక్టర్ అబ్దుల్ కలాం శాస్త్ర సాంకేతిక రంగంలో దిగ్గజంగా చరిత్రలో నిలిచి పోయారన్నారు. ఆయిన రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత స్థాయిలో సేవలు అందించారని, ప్రపంచంలో ఏ అధ్యక్షునికి లేని గొప్ప పేరుప్రఖ్యాతలు ఆయినకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయనను " పీపుల్స్ ప్రెసిడెంట్"అని అభిమానంగా పిలుచుకుంటారన్నారు. దృఢ సంకల్పానికీ, అవిరళ కృషికి, నవీకరణకు జీవితాంతం చిరునామాగా నిలిచారన్నారు. భారతీయ రక్షణ పరిశ్రమ వికాసానికి గొప్ప ఊతమిచ్చారని, అంతరిక్ష, క్షిపణి పరిజ్ఞానాల స్వావలంబనలో కీలక భూమిక పోషించారని తెలిపారు. కలాం పర్యవేక్ష ణలోనే 1998లో పోఖ్రాన్-2 పరీక్షలు జరిగి భారత్ అంతరిక్షశక్తిగా అవతరించిందని చెప్పారు. సాయుధ దళాలు, పరిశోధకులు, పరిశ్రమల మధ్య సమన్వయ సహకారాలను పెంచి అత్యాధునిక ఆయుధాల రూపకల్పనకు బీటలు పరిచారన్నారు. అందుకు ఆయినను 1997లో భారతరత్న వరించిందని పేర్కొన్నారు. కలలు కనండి ... కలలే ఆలోచనలై కార్యా చనకు దింపుతాయని కలాం ఉద్బోదించేవారని గుర్తు చేసారు. భారత్ ను క్షిపణి రంగంలో అగ్రగామిగా నిలిపింది ఈ పిలుపేనని వెంకటరావు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఆత్మ నిర్భర్ భారత్



కార్యక్రమం క్రింద స్వదేశీ రక్షణ రంగం ఎంతో విస్తరించిందన్నారు. పేపర్ బాయ్ గా మొదలై క్షిపణి సృష్టి కర్తగా సాగిన కలాం జీవితం మాదిరిగానే భారత రక్షణ పరిశ్రమ కూడా ఇంతింతై వటుడింతై అన్నట్లు పెరిగిందన్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నట్లు - దేశ రక్షణ సమిష్టి బాధ్యత... కలాం కలలను నెర వేర్చడం ద్వారానే భారత్ మరింత ముందుకు దూసుకు పోగలదు. భారత్ ఇంత వరకు సాదించిన ప్రగతినీ, భద్రమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి మనం కంటున్న కలలను చూసి డాక్టర్ కలాం గర్విస్తారనడంలో సంధేహం లేదని మూల వెంకటరావు స్పష్టం చేసారు

# ఘనంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**అనకాపల్లి, విశాఖపట్నం (మనసులోమాట) అక్టోబరు 15:** అనకాపల్లి లో అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో బుధవారం ప్రముఖ శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తదితరులు డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ రామేశ్వరం అనే చిన్న పల్లెటూరులో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మించారన్నారు. తన పట్టుదల, స్వయంకృషి తో దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా ఎదిగారని ఆయన చరిత్ర నేటి యువతకు, తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మిస్సైల్స్ రంగంలో ఆయన చేసిన కృషికి ప్రపంచ దేశాల నడుమ భారతదేశాన్ని ఒక మహాశక్తిగా నిలబెట్టిందని అన్నారు. బాలిస్టిక్ క్షిపని మరియు ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధిపై చేసిన కృషికి ఆయనను "భారతదేశ క్షిపణి మనిషి" గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. విద్యార్థులతో మెలగడం, వారికి జ్ఞానాన్ని బోధించడం అంటే ఆయనకు ఎంతో ఇష్టమని నిరంతరం విద్యార్థుల తోనే ఎక్కువ సమయం గడిపే వారిని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారతదేశం ఎంతో ప్రతిష్టత్మకమైన భారతరత్న తో గౌరవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల సత్యనారాయణ , దాడి వీరునాయుడు, డివిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ , కర్రీ చిన్న అప్పలనాయుడు, కోరుబిల్లి ఆరుద్ర , కోటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆద్వర్యంలో సూపర్ జిఎస్టి : సూపర్ సేవింగ్స్ అవగాహన.

**పెందుర్తి (మనసులో మాట), అక్టోబర్ 15:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జీఎస్టీ సంస్కరణలతో పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ అందుతోందని జీవిఎంసీ 95వ వార్డు కార్పొరేటర్, బిజెపి నేత ముమ్మన దేముడు అన్నారు. జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్ లో బుధవారం సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మన దేముడు ముఖ్య అతిధిగా పాల్గొని స్థానికులతో కలిసి ర్యాలీ నిర్వహించి జీఎస్టీ గురించి ప్రలజకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 15 వేలు రూపాయలు వరకు నగదు అదా,వ్యాపారులకు అమ్మకాలుపెరుగుదల,రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ జీరో లేదా 5% కు తగ్గిందని వివరించారు. ఆరోగ్య,జీవిత బీమా గతంలో 18% కాగా ఇప్పుడు జీరో, మెడిసిన్ గతంలో 12% ఇప్పుడు



జీరో/5% గా మారిందన్నారు. దుస్తులు,పాదరక్షకులు గతంలో 12% నేడు 5%, మాత్రమేనని,ఎలక్ట్రానిక్స్,గూడ్స్ వాహనాలుపై భారీ జిఎస్టి తగ్గిందని కార్పొరేటర్ ముమ్మన పేర్కొన్నారు. అనంతరం ప్రధాని మోడీ ఫ్లెక్సీ కి క్షీరాభిషేకం చేశారు,కార్యక్రమంలో సిఓ ఈశ్వరరావు,కూటమి నాయకులు గంట్ల నర్సింహామూర్తి,కోన కళ్యాణ్,వర్మ,భాగ్యలక్ష్మి,ఆర్పీ మహిళ లహరి,డ్వాక్రా మహిళలు,తదితరులు పాల్గొన్నారు,

# విశాఖకు గూగుల్ రాకతో
## గాజువాక నియోజకవర్గం తెలుగుయువత సంబరాలు



**గాజువాక (మనసులో మాట), అక్టోబర్ 15:,** విశాఖపట్నం నగరంలో గూగుల్ సంస్థ 1,40,000 కోట్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్ను ఏర్పాటు చేయనుండటంపై తెలుగుదేశం కార్య కర్తలు సంబరాలు చేసుకున్నారు. గాజువాక కూడలిలో నియోజకవర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాద్ల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందన్నారుఈ చారిత్రాత్మక ఒప్పందం పట్ల గాజువాక యువత హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గాజువాక కూడలిలో బాణాసంచాలు పేల్చి యువత సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టును తీసుకురావడంలో చొరచూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంట్రాజు, గౌరవ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు (చిరంజీవి), మార్కెటింగ్ డైరెక్టర్ రంబాయ్, రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్, జనసేన సీనియర్ నాయకులు గంధం వెంకట్రావు, కరణం కనకారావు, బిజెపి నాయకులు కృష్ణంరాజు, గాజువాక తెలుగు యువత అధ్యక్షులు ఎం.గణపతి, ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, అలాగే మహిళలు, యువత, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# యువతకు భవిష్యత్తు కూటమితోనే



**గాజువాక (మనసులోమాట), అక్టోబర్ 15,** విశాఖలో 15 మిలియన్ డాలర్లతో గూగుల్ భారీ పెట్టుబడిగాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వడ్లపూడిలో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేసారు.ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ తగ్గించడంతోదాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్ణయించరని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అనంతరం . గూగుల్ సంస్థ వారు 15 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల యువతకు భారీ సంఖ్యలో ఉద్యోగాలుగా కల్పించ గలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు సిరిసిపల్లి కనకరాజు,బొడ్డేటి సత్తిబాబు, ఆనంద్ కుమార్, ద్రోణాద్రి అప్పలనాయుడు, సిరిసిపల్లి అప్పలరాజు, కర్రి కృష్ణ, వై నాగేశ్వరరావు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, కోరుకొండ శ్రీధర్, సుందర్ సునీల్, సన్యాసిరావు, బొండా అప్పలనా యుడు,మరిసా శ్రీను, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా గొటివాడ ఎంపిపి పాఠశాలలో
# అబ్దుల్ కలాం జయంతి, గ్లోబల్ హ్యాండ్ వాష్ డే వేడుకలు




**సబ్బవరం (మనసులో మాట) అక్టోబర్ 15:** సబ్బవరం మండలం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోటివాడలో అబ్దుల్ కలాం జయంతి మరియు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే గోటివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం జయంతి మరియు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి- జాకబ్ రవీంద్ర బాబు , సచివాలయం సెక్రటరీ అరుణ కుమారి , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పి. వి. ఆనంద్ , సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ కలాం జీవితంలోని ముఖ్య సంఘటనలు, ప్రేరణాత్మక విషయాలను విద్యార్థులకు వివరించారు. సెక్రటరీ అరుణ కుమారి చేతులు శుభ్రంగా కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ హ్యాండ్ వాష్ విధానాన్ని విద్యార్థులకు ప్రదర్శించారు.విద్యార్థులు అబ్దుల్ కలాం చిత్రపటాలు గీసి, ఆయన చెప్పిన సూక్తులను రాయడం ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.


### నాణ్యత ఆవిష్కరణలలో 2025కు అదానీ
# గంగవరం పోర్ట్ బంగారు వెండి పతకాలసాధన

**గాజువాక(మనసులో మాట), అక్టోబర్ 15:** భారతదేశం లోని తూర్పు తీరంలో అత్యంత లోతైన అన్ని వాతావ రణాలకు అనువైన ఓడరేవు అయిన అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఏ జి పి ఎల్), విశాఖపట్నం చాప్టర్లోని క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్వి ప్ సి ఐ)నిర్వహించిన 25వ చాప్టర్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్ (సి సి క్వి సి 2025)లో బంగారువెండి పతకాలతో సత్కరించబడింది. ఆత్మ నిర్భర్ విక్షిత్ భారత్ కోసం క్వాలిటీ కాన్సెప్ట్ అనే ఇతి వృత్తం దీని లక్ష్యం, కార్యాచరణ నైపుణ్యాన్ని నడిపించే ప్రభావవంతమైన చొరవలను ప్రదర్శించడానికి పరిశ్రమ నాయకులను నాణ్యమైన నిపుణులను ఒకచోట చేర్చింఅదానీ గంగవరం పోర్ట్ బృందాలు వారి వినూత్న ఆచరణాత్మక పరిష్కారాల కోసం ప్రత్యేకంగా నిలిచాయిఈ యస్ డి ఎమ్ బి యు బృందం ఆటోమేషన్పై దృష్టి సారించిన వారి ప్రాజెక్ట్ కోసం బంగారు పతకాన్ని గెలుచుకుంది.ఇది కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరిచింది మరియు మాన్యువల్ ఆధారపడటాన్ని తగ్గించికార్యాలయ భద్రత మరియు పర్యావరణ ప్రమాణాలను మెరుగుపరిచిన వారి వినూత్నమైన చిందటం నిర్వహణ పరిష్కారం కోసం టీమ్ ఇయస్ డి యార్డ్ రజత పతకాన్ని గెలుచుకునిరంతర అభివృద్ధి, ఆవిష్కరణ మరియు ఉద్యోగుల ఆధారిత శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించడంలో పోర్ట్ యొక్క బలమైన నిబద్ధతను ఈ విజయాలు ప్రతిబింబిస్తాయి. సి సి క్వి సి 2025లో గుర్తింపు నాణ్యమైన పద్ధతులు మరియు స్థిరమైన కార్యకలాపాలలో అగ్రగామిగా అదానీ గంగవరం పోర్ట్ స్థానాన్ని బలోపేతం చేస్తుందిఅని అన్నారఈ సమావేశం జ్ఞానాన్ని పంచుకోవడం,



సహకరించడం మరియు నాణ్యత స్ఫూర్తిని జరుపుకోవడం, స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క జాతీయ దార్శనికతకు అనుగుణంగా ఒక శక్తివంతమైన వేదికగా పనిచేసింది అని తెలిపారుఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ సి సి క్వి సి 2025లో మా బృందాలు ప్రదర్శించిన అద్భుతమైన పనితీరు పట్ల మేము చాలా గర్వకారణం అన్నారు. ఈ అవార్డులు అదానీ గంగవరం పోర్ట్ను నడిపించే ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. నాణ్యత, స్థిరత్వం మరియు కార్యాచరణ సామర్థ్యం పట్ల నిబద్ధత ఆత్మ నిర్భర్ మరియు విక్షిత్ భారత్ అనే జాతీయ దార్శనికతకు అనుగుణంగా కొనసాగుతోంది. శ్రామిక శక్తిని శక్తివంతం చేయడం మరియు సేవా బట్వాడా మరియు పర్యావరణ బాధ్యతను పెంచడానికి అత్యాధునిక పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంపైదృష్టి సారించాముఅని అన్నారు

### బాజపా రాష్ట్ర మీడియా
# పేనలుస్టుగా కేఎన్ఆర్ నియామకం



**గాజువాక (మనసులో మాట), అక్టోబర్ 15:** బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్టుగా గాజువాకకు చెందిన కరణంరెడ్డి నరసింగరావుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ . ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ తన కష్టాన్ని గుర్తించి రాష్ట్ర స్థాయిలో పార్టీకి పనిచేసే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్కి, జిల్లా అధ్యక్షులు పరశురాంరాజుకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను తాను శక్తి మేరకు నిరంతరం పని చేస్తున్నానని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం , రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మీడియా ద్వారా వివరిస్తానని అన్నారు. దాని ద్వారా బాజపా బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# జీఎస్టీ పైఅవగాహనా సదస్సు

**అనకాపల్లి రూరల్ (మనసులో మాట), అక్టోబర్ 15:** జీఎస్టీ పన్నుల తగ్గింపు తో ధరలు తగ్గి ప్రజలకు కలిగిన లాభాలు, ఉపయోగాలను తల్లిదండ్రులు, విద్యార్థు లకు వివరించాలని అనకాపల్లి మండల విద్యాశాఖ అధికా రులు శ్రీదేవి, కోటేశ్వరరావు కోరారు. అనకాపల్లిలో బుధ వారం మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు జరిగిన సమావేశంలో వారు మాటా ్లడారు. ఇటీవల జీఎస్టీ పన్నుల తగ్గింపు తో నిత్యవసర సరు కులు, నిత్యవసర వస్తువులు ధరలు చాలా వరకు తగ్గాయ న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మంగా తీసుకొని దీనిని ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి నిర్వహిస్తున్న ప్రచారంలో మనం కూడా భాగస్వాములు కావాలన్నారు.



అందరికీ అవగాహన కల్పించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల విద్యాశాఖ అధికారులు దివాకర్ రావు, శైలజ, విశ్రాంత ఎంఈఓ చిట్టిబాబు సిసి. వై. వెంకటేశ్వరరావు, డిసి పెనుమత్స కృష్ణంరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నక్కా శ్రీనుబాబు, కొనతాల గణేష్, ఎం. ఉమామహేశ్వరరావు, నూకేష్, కిరీటి, గంటల క్రిష్ణ, ఆనంద్, సీఆర్పీల సంఘ నాయకులు సబ్బవరపు శంకర్రావు, వెంకటేశ్వరరావు, నీలవేణి, దేవి, రామ, లక్ష్మీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి కూటమి నాయకులు క్షీరాభిషేకం



**పెందుర్తి (మనసులో మాట) అక్టోబర్ 15:** జీఎస్టీ సంస్కరణలతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు ఎన్డీఏ కూటమి నాయకులు పెందుర్తి కూడలిలో క్షీరాభిషేకం చేశారు. భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త గొర్లె రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేగి పరమేశ్వరరావు జనసేన నాయకులు వీధి దివాకర్ సహా పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని జిఎస్టి సంస్కరణల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు సంస్కరణలతో సమాజంలో అనేక రకాల నిత్యావసర వస్తువులు ధరలు భారీగా తగ్గాయని ప్రతి కుటుంబానికి కనీసం 10 వేల రూపాయలు ఆదా అవుతోందని గొర్లె రామునాయుడు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన సాగిస్తోందని వెల్లడించారు అంతకుముందు బాణాసంచా కాల్చి సందడి చేశారు మరోవైపు పెందుర్తి స్కిల్ డెవలప్మెంట్ విద్యాసంస్థలు మిస్సైల్ మాన్ డాక్టర్ అబ్దుల్ కలాం 94 జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి అందించే సేవలను రామ నాయుడు ప్రస్తుతించారు.

### ఘనంగా అనకాపల్లి లో డాక్టర్
# అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**అనకాపల్లి, (మనసులో మాట), అక్టోబర్ 15:** అనకాపల్లి జార్జ్ క్లబ్ సమీపంలో బుధవారం సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలోభారత రత్న , మాజీ రాష్ట్రపతి , అణు శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి వేడుకలను నిర్వహించారు. పట్టణం లోని జార్జి క్లబ్ సమీపంలో గల డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బల్లా నాగభూషణం మాట్లాడుతూడాక్టర్ అబ్దుల్ కలాం అణుశాస్త్రవేత్త గా దేశానికి ఎనలేని సేవలను అందించి దేశ రక్షణకు గొప్ప సేలను అందించారని, అలాగే భారత రాష్ట్రపతిగా ఎంతో నిబద్ధత, నిజాయితీ తో తన పదవికి గుర్తింపు తెచ్చిన గొప్ప మహనీయుడని , ఒక సంఘ సంస్కర్తగా , సామాజిక అభ్యుదయ కర్తగా దేశానికి విశేష మైన సేవలను అందించి భారతరత్న పురస్కారాన్ని అందుకున్న అత్యున్నత స్థాయి శిఖరాగ్ర నేతగా చరిత్రలో మరువలేని మహనీయ వ్యక్తి యని, వారి ఆశయ స్ఫూర్తితో యువత ఆదర్శం గా తీసుకొని తమ వంతు సమాజానికి సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిద్దార్ధ అసోసియేషన్ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమ రాజు, అయ్యగారు, వెంకట రమణ మూర్తి, ఊడా నాగేశ్వరరావు, పట్టణ వాకర్స్ క్లబ్ సభ్యులు నిల్లి సన్ని అప్పారావు, నిల్లి గురుమూర్తి, జి. నాగ శ్రీనివాసరావు, దాడి వికాస్, భీశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బల్క్ డ్రగ్ పరిశ్రమల వద్దు అంటూ కళాశీల నిరసన...

**అనకాపల్లి రూరల్ (మనసులో మాట) అక్టోబర్ 15:** సిఐటియు ప్రజా సంఘాల పిలుపుమేరకు బల్క్ డ్రగ్ పార్క్ ను రద్దు చేయాలనే ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలని కశింకోట మండలం లోని తాళ్లపాలెం లో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కళాశి లు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద పర్యావరణం పాడై ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపడుతుందని. ప్రజలు ,పర్యావరణం నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పరిశ్రమ వలన మత్స్యకారులకు ఉపాధి కోల్పోతారని,




చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని. ఇప్పటికె తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందులు పరిశ్రమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కాకినాడ తీరం తొండంగి వద్ద వచ్చిన బల్క్ పరిశ్రమని అక్కడ మత్స్యకారులు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించడంతో రాజయ్యపేట తీసుకొచ్చారని అన్నారు. హోంమంత్రి నియోజకవర్గంలో ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మద్దతు ఇచ్చిన హోం మంత్రి అనిత అధికారంలోకి రాగానే పరిశ్రమ తప్పనిసరిగా నిర్మించాలని చెబుతున్నారని పోలీసు నిర్బంధంతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు, వ్యతిరేకిస్తున్న ప్రజలపై తీవ్రనిర్బంధానికి పూనుకుంటున్నారని కేసులు నమోదు చేస్తున్నారని, పనులు నిలుపుదల చేస్తున్నామని చెబుతూనే మరోవైపు బల్క్ డ్రగ్ వ్యర్థాలు పంపడానికి పైపులైన్లు టెండర్లను కూడా పిలిచారని ఇది ఎవరిని మోసం చేయడానికో మంత్రి చెప్పాలని అన్నారు. మత్స్యకారులపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు

# ఖరీఫ్ ఇ పంట నమోదు పూర్తిచేయాలి

**ధాన్యం సేకరణకు 63 కేంద్రాలు ఏర్పాటు-బాణాసంచా తయారీ కేంద్రాలలో భద్రతాప్రమాణాలు తనిఖీచేయాలి-జిల్లా జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి**



అనకాపల్లి, అక్టోబరు 15( మనసు లో మాట):

ఖరీఫ్ సీజను కు సంబంధించి వరి పంటకు ఇ పంట వివరాలు నమోదు ప్రక్రియ అక్టోబరు 25 నాటికి పూర్తిచేయాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి అదికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరం నుంచి రెవిన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, సివిల్ సప్లయి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇ-పంట నమోదు, ధాన్యం సేకరణ, పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, ఐవిఆర్ఎస్, నీటితీరువా, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు జాహ్నవి సమీక్ష నిర్వహిస్తూ అక్టోబరు 25 నాటికి ఖరీఫ్ వరి పంటకు సంబంధించిన ఇ-పంట నమోదు నూరు శాతం పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం సేకరణకు జిల్లాలో 63 సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని, అవసరమైతే మరిన్ని కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని జాయింటు కలెక్టరు జాహ్నవి తెలిపారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అవసరమైన ఎనిమిది లక్షల యాభై వేల గోనె సంచులు అవసరమవు తాయని, అందులో నాలుగు లక్షల గోనె సంచులు బియ్యం మిల్లులు యజమాన్యాలు సరఫరా చేస్తాయన్నారు. ధాన్యం తీసుకువచ్చే రైతులు రవాణా, గోనె సంచులు సమకూర్చుకుంటే సదరు ఖర్చులు నేరుగా వారికే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి మండల, గ్రామస్థాయి కమిటీల నియామకం చేయాలన్నారు. తేమశాతం మిషన్లు సేకరణకేంద్రాలు, మిల్లులలో ఒకే కంపెనీవి వినియోగించాలని, మిల్లుల వద్ద లోడింగు గంటలోగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలియ జేసారు. ధాన్యం సేకరణ ప్రక్రియ మొత్తం డిజిటల్ రికార్డు అవుతుందని, గత సంవత్సరం అందించిన టార్పాలిన్లు, అందుబాటులో గల టార్పాలిన్లు వివరాలు అందజేయాలని అధికారులకు తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన సేవలను నిర్దేశించిన గడువులోపల అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇళ్లు కార్యక్రమం లో భాగంగా లబ్దిదారులకు అవసరమైన ఇంటి స్థలాలను ప్రస్తుతం గల లేఅవుట్ల లో ఖాళీలలో భర్తీచేయాలని, అదనంగా భూమి అవసరమైతే అందుబాటులోగల నివాసానికి అనుకూలమైన ప్రభుత్వ భూమి ని గుర్తించి సేకరించాలని తెలిపారు. అభ్యంతరంలేని ప్రభుత్వ భూములలో ఇళ్లు నిర్మించుకున్నవారికి రెగులరైజేషను చేయుటకు సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను డివిజను, మండల, మండల స్థాయిలో సి.సి.ఎల్.ఎ. నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిజస్టరు చేయాలన్నారు. తిరస్కరించే అర్జీలకు అందుకు గల కారణాన్ని అర్జీదారునికి అందజేయాలన్నారు.ప్రభుత్వ భూముల సర్వే చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలను గుర్తించినట్లయిన ఆక్రమణదారులకు నోటీసులు అందజేయాలన్నారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలన్నారు. వార్తాపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందించాల్సిందిగా అధికారులను జాయింటు కలెక్టరు జాహ్నవి ఆదేశించారు. దీపావళి పండుగ సంధర్భంగా బాణాసంచా క్రయవిక్రయాలు పెరుగుతాయని, కావున తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా లోపాలు గుర్తిస్తే నోటీసులు జారీ చేయాలన్నారు. ఓటరు లిస్టులకు సంబంధించి ఓటరు వెరిఫికేషను పూర్తి చేసిన పిదప, ప్రతి ఓటరు మ్యాపింగు చేయాలని తెలిపారు. ఓటరు చేర్పులకు సంబంధించి 40 సంవత్సరాలు లోపు వయస్సు గల వారిని మాత్రమే కొత్త ఓటరు రక్తసంబంధీకుల ఓటును లింకు చేసి నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు

## బిజెపి అధ్వర్యాన అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం



అనకాపల్లి, అక్టోబర్ 15 (మనసులో మాట):

అనకాపల్లి పట్టణంలోని జార్జ్ క్లబ్ సమీపంలో బుధవారం భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అద్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యం లో జిల్లా మైనారిటీ మోర్చా జిల్లా అద్యక్షులు రాష్ట్ర దూదేకుల కార్పోరేషన్ డైరెక్టర్ ఇబ్రహీం బాషా అధ్యక్షతనడాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం 95 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా బిజెపి జిల్లా అద్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ ఆ మహనీయులు అబ్దుల్ కలాం భారత మాత ముద్దుబిడ్డగా తన జీవితాన్ని భారత దేశానికి అంకితం చేసిన మహనీయుని గా, మిసైల్ మేన్ గా దేశానికి చేసిన సేవలు మరువలేనివని అభివర్ణించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి కర్రి రామక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర ప్రసాద్,జిల్లా కార్యదర్శి బానుమతి, ఓరుగంటి నాగమణి, మారిశెట్టి బాస్కరరావు, కనకమహాలక్ష్మి, కె. సన్యాసిరావు,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల సాధనకు కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పిలుపు**



విజయనగరం,అక్టోబరు 15 (మనసులో మాట): : జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకోసం కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. దీనికోసం ప్రభుత్వ శాఖలన్నీ తమ పనితీరును గణనీయంగా మెరుగు పర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ శాఖలు తాము ఏయే రంగాల్లో అవార్డులను సాధించే అవకాశం ఉందో గుర్తించి, ఆ దిశగా ప్రణాళికలను రూపొందించి, గడువులోగా లక్ష్యాలను సాధించాలని కోరారు. శాఖలవారీగా వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా శాఖల పనితీరు, లక్ష్యాల సాధనను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామర్థ్య సూచికలకు సంబంధించి జిల్లా స్థాయిలో 146 ఇండికేటర్లు ఉంటాయని, వాటన్నిటినీ ఆయా శాఖలు సకాలంలో, ఖచ్చితమైన వివరాలతో నింపాలని ఆదేశించారు. అంశాల వారీగా కూడా లక్ష్యాలు ఉంటాయని, వాటిని చేరుకోవడం ద్వారా మంచి ర్యాంకును సాధించవచ్చునని సూచించారు. నెలవారీ, త్రైమాసిక, అర్ధ సంవత్సర, వార్షిక లక్ష్యాలను సాధించడమే కాకుండా, వాటిని సకాలంలో ఆన్‌లైన్లో నమోదు చేయాలని చెప్పారు.కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, మత్స్య, వివిధ సంక్షేమ శాఖలు, పర్యాటకం, సాగు,త్రాగు నీరు, పారిశుధ్యం, వైద్యారోగ్యం తదితర శాఖలపై శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో ఉద్యాన సాగును 50 శాతానికి పెంచేందుకు క ృషి చేయాలని ఆదేశించారు. ఆయిల్ పాంకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రయివేటు రంగంలో పర్యాటక ప్రాజెక్టులకు అనుమతినిచ్చి, వాటిని ఏర్పాటు చేయించాలని సూచించారు. భూగత జలాలను పెంచేందుకు చెక్‌డ్యాములు, ఫారం పాండ్స్, చెరువుల మరమ్మతులు తదితర కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఆర్ఆర్ఆర్ పథకం క్రింద గరిష్ట స్థాయిలో చెరువులను మరమ్మతు, అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. పిల్లలకు సురక్షిత త్రాగునీటిని అందించాలని సూచించారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో పన్నుల వసూలు లక్ష్యాలమేరకు సాధించాలని చెప్పారు. జిల్లా లక్ష్యానికి అనుగుణంగా 17.11 శాతం వ ృద్ధి రేటు సాధించడానికి క ృషి చేయాలన్నారు. దీనికోసం అందరమూ కలిసికట్టుగా పనిచేసి, జిల్లాలో మార్పు తెచ్చేందుకు క ృషి చేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## అయ్యన్న విద్యా సంస్థ ల అదినేత డాక్టర్ ఖాశీం కు ఉత్తమ కరస్పాండెంట్ పురస్కారం ప్రధానం



కె.కోటపాడు, అక్టోబర్ 15 (మనసు లో మాట):

భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి, ప్రపంచ విద్యార్థి దినోత్సవం ను పురస్కరించుకొని విజయనగరం జిల్లా గజపతినగరం లో విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న సామాజిక సేవాభావం కలిగిన కె.కోటపాడు అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం కు ఉత్తమ కరస్పాండెంట్ పురస్కారం అందుకున్నారు. శ్రీ సత్య సాయి దివ్యామృతం ఆధ్వర్యంలో బాలాజీ విద్యా సంస్థలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధి దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, గౌరవ అతిధి టీచర్స్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, పాఠశాల విద్యాశాఖ ఆర్.జె.డి. బి.విజయభాస్కర్ చేతుల మీదుగా డాక్టర్ ఖాశీం పురస్కార పత్రంను అందుకున్నారు. ఈ పురస్కార ప్రధానోత్సవం లో బాలాజీ విద్యాసంస్థల అధినేత పావని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాగా తనకు పురస్కారం అందచేసిన వారికి డాక్టర్ ఖాశీం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ ఖాశీం కు అయ్యన్న స్కూల్ ఉపాధ్యాయులు, జూనియర్, డిగ్రీ కాలేజీల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## ఎంఎస్ఎంఈ పార్కు స్థలాల పరిశీలన



విజయనగరం, (మనసులో మాట): అక్టోబరు 15 : జిల్లాలో పారిశ్రామికాభివ ృద్ధిపై కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ద ృష్టి సారించారు. ఏపిఐఐసి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంఎస్ఎంఈ పార్కుల అభివ ృద్ధిని బుధవారం పరిశీలించారు. ముందుగా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి కొత్తవలస మండలం బలిఘట్టంలో నిర్మాణంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కును సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివ ృద్ధి పనులను తనిఖీ చేశారు. మ్యాపులను పరిశీలించారు. ఈ పార్కుకు సుమారు 57.09 ఎకరాలను కేటాయించడం జరిగిందని, దీనిలో తొలిదశ క్రింద 22 ఎకరాల్లో 82 ప్లాట్లను అభివ ృద్ధి చేస్తున్నామని ఎపిఐఐసి అధికారులు వివరించారు. ఒక్కో ప్లాటు విస్తీర?ం 300 చదరపు మీటర్లు ఉంటుందని,రోడ్లు, కాలువలు తదితర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కేటాయించిన 57 ఎకరాలు పోను, మిగిలిఉన్న 13 ఎకరాలను కూడా ఎపిఐఐసికే అప్పగించాలని కొత్తవలస తాహసీల్దార్ అప్పలరాజును కలెక్టర్ ఆదేశించారు. బొండపల్లి మండలం కొండకిండాంలో నిర్మితమవుతున్న ఎంఎస్ఎంఈ పార్కును కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఇక్కడి పార్కుకు కూడా మొత్తం 57 ఎకరాలకు కేటాయించడం జరిగిందని తాహసీల్దార్ రాజేశ్వర్రావు తెలిపారు. దీనిలో తొలిదశక్రింద 20 ఎకరాల్లో అభివ ృద్ధి చేస్తున్నామని ఎపిఐఐసి అధికారులు వివరించారు. సంబంధిత మ్యాపులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పార్కులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎపిఐఐసి డిజెడ్ఎం జయచంద్ర, జెఈ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కశింకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



అనకాపల్లి రూరల్, అక్టోబర్ 15 (మనసులో మాట)కశింకోట పోలీస్ స్టేషన్ నందు ఒక మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది., గవర పేట,పెద్ద గుమ్మం వీధి కి చెందిన ఒడిశెట్టి షణ్ముఖ నాయుడు 23-సెప్టెంబర్ 25 నుండి ఇంట్లో నుంచి వెళ్లిపోయారని, అప్పటినుండి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు,అని ఒడిశెట్టి ఓం ప్రకాష్ స్టేషన్ సీఐ స్వామి నాయుడుకు ఫిర్యాదు చేశారు. సిఐ స్వామి నాయుడు వ్యక్తి వివరాలను తెలియజేస్తూ అదృశ్యమైన వ్యక్తి ఒడిశెట్టి షణ్ముఖ నాయుడు వయస్సు 34 సంవత్సరాలు,ఎత్తు 6 అడుగులు చామలచాయ రంగు,అన్నారు. ఇంటి నుండి వెళ్లేటప్పుడు నల్లని ఫుల్ ఫాంటు, ఎర్రని గళ ్ళ షర్టు వేసుకున్నారు. అని పిర్యాది వడిశెట్టి ఓం ప్రకాష్ ఇచ్చిన వివరాలన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయం అధ్యాపకులకు యూకే పేటెంట్



విజయనగరం: (మనసులోమాట)::అక్టోబర్ 15: ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంకు మరో ప్రతిష్టాత్మక ఘనత లభించింది. విశ్వవిద్యాలయ అధ్యాపకులు రూపొందించిన“డిజిటల్ ప్లాట్‌ఫామ్ కంప్యూటర్ ఫర్ ట్రైబల్ ఎకానమీ ఎన్‌హాన్స్‌మెంట్” అనే ఆవిష్కరణకు యున్కెటెడ్ కింగ్‌డమ్ పేటెంట్ మంజూరైంది.ఈ పేటెంట్‌ను యూనివర్సిటీకి చెందిన డాక్టర్ గంగునాయుడు మండల, డాక్టర్ తారకేశ్వరరావు ఇప్పిలి, డాక్టర్ లతా కళ్యాంపూడి, డాక్టర్ దివ్య, డాక్టర్ కుసుమ్, డాక్టర్ ప్రమా చటర్జీ లు సంయుక్తంగా అభివృద్ధి చేశారు. ఈ డిజిటల్ ప్లాట్‌ఫాం గిరిజన సమాజ ఆర్థికాభివృద్ధికి దోహదపడే లక్ష్యంతో రూపొందించబడిరది. ఆధునిక సాంకేతికత ద్వారా గిరిజన ఉత్పత్తులను, సేవలను, మరియు సంప్రదాయ జ్ఞానాన్ని గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం.విశ్వవిద్యాలయ ఉపకులపతిప్రొ. టి. శ్రీనివాసన్, రిజిస్ట్రార్ . జితేంద్ర మోహన్ మిశ్రాఈ పేటెంట్ పొందిన అధ్యాపక బృందాన్ని అభినందిస్తూ, ఇది సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ప్రతిష'ను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచిందని పేర్కొన్నారు.ఈ యూకే పేటెంట్ సాధన గిరిజన విద్య, పరిశోధన, ఆర్థికాభివృద్ధిలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ యొక్క నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుందని, భవిష్యత్‌లో మరిన్ని సృజనాత్మక పరిశోధనలు గిరిజన సమాజానికి మేలుచేయడానికి దోహదపడతాయని విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపారు.

## అబ్దుల్ కలాం ఆదర్శనీయులు



విజయనగరం: (మనసులోమాట)::అక్టోబర్ 15:భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం మహోన్నత వ్యక్తి అని, తన నిరాడంబరమైన జీవితంతో, శాస్త్రవేత్తగా, దేశానికి రాష్ట్రపతిగా అద్వితీయ సేవలు అందించి, దేశానికి గర్వకారణంగా నిలిచారని, ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ ఎ. ఎస్. ప్రకాశరావు మాష్టారు తెలిపారు. భారతరత్న, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకల్ని స్థానిక అయ్యన్నపేట, క్లబ్ నడక మైదానం వద్దనున్న జగదాంబ నగర్‌లో బుధవారం ఉదయం సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ తాడ్డి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలాం పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల దినోత్సవంగా కూడా జరుపుకుంటారని, రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తి అని, సామాన్య కుటుంబంలో పుట్టి, దేశానికి రాష్ట్రపతిగా ఎదిగిన ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు.ఆయన ఆశయాలను అనుసరిస్తూ, దేశాభివ ృద్ధికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవ పెద్దలు జి. గోవిందరావు, కోట్ల సత్యనారాయణ,వై. నలమహారాజు, పి. అప్పలరాజు,యోగ గురువు సాలూరు చక్రధర్ పట్నాయక్,జి.శ్రీనివాస్ మాష్టారు,జె. వి. ఎస్.ప్రసాద్,ఐ. అప్పలరాజు,నరసింహామూర్తి, బాలు పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషి తోనే గూగుల్‌తో చారిత్రక ఒప్పందం. లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి




విజయనగరం: (మనసులోమాట)::అక్టోబర్ 15:విశాఖపట్నం లో అమెరికా తరువాత అతిపెద్ద ఏఐ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రపంచ సాంకేతిక దిగ్గజం గూగుల్ ప్రకటించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క ృషి తోనే సాధ్యమైనదని లోక్ సత్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు,సోమవారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భారత దేశ సాంకేతిక రంగ ప్రస్థానంలో విశాఖపట్నం భవిష్యత్తులో గొప్ప వేదిక కానుందని దీనికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించడం గర్వించదగ్గ విషయమని,ప్రపంచ సాంకేతిక లీడర్‌గా భారత్ స్థానాన్ని మరింత పటిష్టపరిచేందుకు అవకాశం ఉంటుందని సరికొత్త అంతర్జాతీయ సబ్ సీ గేట్ వే, తో పాటుగా భారీస్థాయి మౌలిక సదుపాయాలతో ఈ హబ్ ఏర్పాటు అవ్వడాన్ని లోక్ సత్తా నుండి ఆహ్వానిస్తున్నామని భీశెట్టి అన్నారు,ఉత్తరాంధ్ర అభివ ృద్ధికి భోగాపురం ఇంటర్నేషనల్ విమానాశ్రయం తో పాటు గూగుల్ ఏఐ డేటా సెంటర్ కీలకమని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చే ఐదేళ్లలో రూ 1.31.లక్షల కోట్ల పెట్టుబడితో 12 దేశాలకు సముద్ర మార్గంలో కేబుల్ అనుసంధాన కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం వికసిత భారత్ లో లక్ష్య సాధనలో ఇదో మైలురాయిగా భావిస్తున్నామని సాంకేతిక పరంగా గూగుల్ కంపెని స్థాయిని అందుకునే లా దాని ద్వారా ఉపాధి పొందేలా ఉత్తరాంధ్ర యువతిని సిద్ధం చెయ్యవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని భీశెట్టి అన్నారు,ఈ సమావేశంలో పౌర వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరావు, కార్యదర్శి తుమ్మగంటి రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## తుమ్మపాల అంగన్వాడి కేంద్రం లో పోషణా మాసోత్సవాలు



అనకాపల్లి రూరల్, అక్టోబర్ 15,( మనసులో మాట)

ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం 2025 సందర్భంగా తుమ్మపాల గ్రామపంచాయతీలో ఉన్నటువంటి , కేంద్రం నందు బుధవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సూర్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను అందులో పురుషుల భాగస్వామ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురుషులతో పౌష్టికాహారం వండించడం జరిగింది .సైకిల్ ర్యాలీ, తల్లిదండ్రుల , పిల్లల సెల్ఫీ ఫోటోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏ సి డి పి ఓ టి. శశికళ , సూపర్వైజర్ సిహెచ్ కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు ,గర్భిణీలు బాలింతలు ,తల్లులు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

### ఏషియన్ ఛాంపియన్షిప్

## ఫవర్ లిఫ్టింగ్ పోటీల విజేత రాము



అనకాపల్లి రూరల్, అక్టోబర్ 15 (మనసులో మాట): హాంకాంగ్లో జరుగుతున్న ఏషియన్ ఛాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనకాపల్లి మండల పరిషత్తు కార్యాలయ పరిపాలన అధికారి రాము ప్రతిభ చాటి పతకం అందుకు న్నారు. 120 కేజీల విభాగంలో 125 కేజీల బరువు ఎత్తి రెండో స్థానంలో నిలిచారు.ఆయన అనకాపల్లి విచ్చేసిన ఈ సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యో గులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
గురువారం 16 అక్టోబర్ 2025


నగర పాలక సంస్థ కమిషనర్ గా

# రాహుల్ మీనా బాధ్యతలు స్వీకరణ

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15 :** రాజమండ్రి నగర పాలక సంస్థ (ఆర్ఎంసీ) కమిషనర్ గా రాహుల్ మీనా బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తున్న రాహుల్ మీనాను రాజమండ్రి నగర పాలక సంస్థ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆర్ఎంసీ కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ అభయ కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. నగర వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యలుంటే తనను సంప్రదించాలని కోరారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సాంకేతికత సాయంతో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. అలాగే నగర పాలక సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు కమిషనర్ కు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలియజేసిన వారిలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకట రమణ, సెక్రటరీ జీ శైలజ వల్లి, ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వీ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండీ అబ్దుల్ మలిక్, ఈఈ మదర్సా అలీ, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఇతర ఆర్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 'పోలవరం' సత్వరం పూర్తి చేయాలి

- ▸▸ ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఎంతో అవసరం
- ▸▸ మాజీ సీఎం, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15 :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో అటు కేంద్రం, ఇటు ఉభయ తెలుగు రాష్ట్రాలు శ్రద్ధ వహించి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రాజమండ్రి విచ్చేసిన ఆయన ఎమ్మెల్సీ సోము వీర్రాజు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నల్లారి మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో జరుగుతోందని, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం జరగాలన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉండగా పోలవరం ప్రాజెక్టు అంచనా రూ.16 వేల 100 కోట్లు ఉంటే, ఇప్పుడు చాలా పెరిగిందన్నారు.

పోలవరం పూర్తయితే 7,20,000 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకి నీళ్లు అందుతాయని, 23లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుందని అన్నారు. 960 మెగావాట్ల జల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, నీటితో విద్యుత్తు చవకగా వస్తుందని చెప్పారు. 13 లక్షల ఎకరాలకు రాయలసీమ, తెలంగాణకు నీరు వచ్చే అవకాశం ఉన్న ముఖ్యమైన ప్రాజెక్టు పోలవరం అని, అందుకే త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇక కృష్ణా జలాలపై 1976లో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 811 టీఎంసీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాడుకోవడానికి అవకాశం ఉందని, అందుకే ప్రతి నీటి బొట్టును మనం వాడుకోవాలని అభిప్రాయపడ్డారు. అయితే ట్రిబ్యునల్ ఆర్డర్స్ పునఃపరిశీలన చెయ్యాలని తెలంగాణ అడుగుతోందని, దీనిపై మన ప్రభుత్వం కూడా స్పందించాలన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఫోన్లో ఈ అంశం మాట్లాడినట్లు తెలిపారు. నీరు ఉన్నప్పుడు పర్వాలేదని, నీళ్ళు లేకపోయినప్పుడే సమస్య ఉత్పన్నం అవుతుందని అన్నారు. తెలంగాణా ఇచ్చిన స్టేట్ మెంట్ చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. అయితే దానిపై రాష్ట్రంలో మంత్రులు ఎవరూ ఎందుకు మాట్లాడటం లేదో అర్థం కావటం లేదన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆర్డర్స్ ని వ్యతిరేకిస్తూ తాను ముఖ్యమంత్రిగా ఉండగా 2011లో అఖిల పక్షాన్ని ప్రధాన మంత్రి వద్దకు తీసుకెళ్ళానని కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. దానిపై సుప్రీం కోర్టుకి వెళ్లి స్టే కూడా తెచ్చామని ఆయన వివరిస్తూ, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కలిసికట్టుగా ఆలోచన చేసి, ఈ అంశంపై కోర్టులో గెలవటం చాలా ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వేగంగానే పనిచేస్తోందని, అయితే మరింత వేగంగా పనిచేయాలని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రధాని మోడీ కూడా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నందున మరింత సహకారం అందించేలా ప్రయత్నం చేయాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధితోపాటు మన రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని నల్లారి సూచించారు. మన ప్రాంతంలో రొయ్యలు, చేపలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని, దీని వలన 11వేల కోట్ల ఆదాయం వచ్చేదని, అమెరికాలో తీసుకున్న పన్నుల విధానం వలన ఏర్పడిన ఇబ్బందిని అధిగమించే చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. కలిసి ఉంటే కలదు సుఖమని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గానే ఉండాలని తాము కోరుకున్నామని కిరణ్ కుమార్ రెడ్డి చెబుతూ, అప్పట్లో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉండేదని, ఇప్పుడు ఆంధ్రా, తెలంగాణ ఏ స్థానంలో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. తొలుత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా సోము వీర్రాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పురోహితులు వేదాశీస్సులు అందజేశారు. పలువురు పూలమాలలతో, పుష్పగుచ్చాలతో, శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, నాయకులు రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ, యెనుముల రంగబాబు, నర్శిపల్లి హారిక, పరిమి రాధాకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు

# కేటాయించండి

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 15** ఉదయ్ పూర్ లో జరిగిన 2వ. రోజు సమావేశంలో గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్ లుగా తిరుపతి, విశాఖల అభివృద్ధితో పాటు త్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.



## కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15 :** నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనాను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మర్యాదపూర్వకంగా కలిశారు. నగర పాలక సంస్థ ఆవరణలోని ఆయన ఛాంబర్‌లో పార్టీ నాయకులతో పాటు రాహుల్ మీనాను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రాజమండ్రి నగరాభివృద్ధి, రానున్న పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై చర్చించారు. టీడీపీ నగర కమిటీ సభ్యులు, నాయకులు, వివిధ ధార్మిక సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# నూతన కమిషనర్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15:** రాజమండ్రి నగర పాలక సంస్థ నూతన కమిషనర్ రాహుల్ మీనా బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, శానిటేషన్, మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై ఇరువురూ చర్చించారు.



## మేజర్ కు ఎమ్మెల్యే నసీర్

# ఘన నివాళి

**గుంటూరు (మనసులో మాట) అక్టోబరు 15 :** మేజర్ భరద్వాజ్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సంగడిగుంటకు చెందిన మేజర్ భరద్వాజ్ రాజస్థాన్ లోని సైనిక స్థావరంలో యుద్ధ విన్యాసాలు చేస్తూ మరణించారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక సంగడిగుంటలో మేజర్ పార్థివదేహానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేజర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సరిహద్దుల్లో రక్షణగా నిలిచారని చెప్పారు. మేజర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి

# అత్యంత ప్రాధాన్యత

## ఎపిఐఐసి పరిశ్రమ 'డ్రైవ్'వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 15 :** జిల్లాలో నెలరోజుల పాటు ఎపిఐఐసి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. దస్థానిక కలెక్టరేట్ లో బుధవారం సాయంత్రం ఎపిఐఐసి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" పై ముద్రించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా ఈ నెల 15 నుంచి నవంబర్,15వ తేదీ వరకు నెలరోజుల పాటు ఎపిఐఐసి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" అమలు చేస్తూ 4 వారాలపాటు పారిశ్రామిక ప్రాంతాలలో పారిశ్రామిక పార్కులను స్థిరత్వం, భద్రత, పెట్టుబడిదారుల సంసిద్ధత ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం, పౌర మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, పచ్చదనం, నీరు & ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

దివ్యాంగులు సంక్షేమ కార్యక్రమాల కొరకు

# దరఖాస్తు చేసుకోండి

## కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 15 :** సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం జాతీయ వైట్ కేన్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ వద్ద ర్యాలీ ని కలెక్టర్ వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని వాటి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలన్నారు. అర్హులైన ప్రతీ దివ్యంగులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని, ఇంకా ఎవరైనా సంక్షేమ కార్యక్రమాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఏలూరు కలెక్టరేట్ ఆవరణలోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పిస్తే, తప్పక పరిశీలించి మంజూరు చేస్తామన్నారు.

# అమలాపురంలో భారీ అవినీతి తిమింగలం

## 6,38,000 రికవరీ చేసిన ఏసీబీ అధికారులు



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 15:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం తహసిల్దార్ కార్యాలయం పై బుధవారం సాయంత్రం ఏసీబి అధికారులు దాడి చేశారు. రాజువోలు గ్రామం రాజమండ్రి కి చెందిన గంధం దుర్గ కొండలరావు అనే వ్యక్తి తన తండ్రి వెంకట సత్యనారాయణ 1995లో 15 సెంట్లు భూమిని అమలాపురంలో కొన్నారని, తన తండ్రి చనిపోగా ఆ స్థలాన్ని అమ్ముకోవడానికి అమలాపురం తాసిల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ చేయడానికి తహసిల్దార్ అశోక్ ప్రసాద్ ని సంప్రదించగా లక్ష రూపాయలు డిమాండ్ చేసారని 50వేలకు డేటా ఎంట్రీ రాము ద్వారా సెటిల్ చేశారని ఏసీబీ డిఎస్పి ఎం కిషోర్ కుమార్ తెలిపారు. ఆ సొమ్ము ను బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ రాము ద్వారా తాసిల్దార్ అశోక్ ప్రసాద్ తీసుకొనచుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసిబి డిఎస్పి కిషోర్ కుమార్ తెలిపారు. అంతేకాకుండా డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న అశోక్ కుమార్ టేబుల్ చొరుగును తనిఖీ చేయగా 5,88,000 రూపాయలు అనాధికారంగా ఉన్నట్లు గుర్తించామని మొత్తం 6 లక్షల 38 వేల రూపాయలను తాసిల్దార్ అశోక్ ప్రసాద్ వద్ద నుండి రికవరీ చేసినట్లు డిఎస్పి తెలిపారు. ఇదిలా ఉండగా డేటా ఎంట్రీ ఆపరేటర్ రామును కష్టడిలోకి తీసుకుని తాసిల్దార్ అశోక్ ప్రసాద్ ను ఇంటికి తీసుకెళ్ళి ఏసీబీ అధికారులు విచారించారు. గురువారం రాజమండ్రి కోర్టులో తహసిల్దార్ అశోక్ ప్రసాద్ ను ఏసీబీ కోర్టులో హాజరు పరిచి అనంతరం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే టేబుల్ సొరుగులో అనాధికారకంగా ఉన్న 5,88,000 ఎక్కడ వనే దానిపై విచారణలో తేలుతుందని డిఎస్పి కిషోర్ తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు సతీష్ ఎన్ వి భాస్కర రావు లు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# కోటి సంతకాల సేకరణ



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు15:** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ పిలుపు కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ బుధవారం ఆవిష్కరించారు. మార్గాని ఎస్టేట్స్ లోని వైసీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన బ్రోచర్ ఆవిష్కరిస్తూ..మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తి అని, అందుకే ప్రజలే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల తరపున పోరాడుతున్నారని, అయితే ప్రజలు కూడా సంఘీభావం తెలుపుతూ సంతకాలు చేయాలని భరత్ కోరారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలని నినదించారు.


## రాజమండ్రి వచ్చిన

# తెలంగాణా పీసీసీ చీఫ్

## - సాదర స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15 :** తెలంగాణా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం రాజమండ్రి విచ్చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహ రిసెప్షన్లో పాల్గొనే నిమిత్తం రాజమండ్రి విచ్చేసిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాజీ ఎంపీ హర్ష కుమార్ స్వగృహానికి వెళ్లి తేనీరు సేవించి అటు తర్వాత అనారోగ్యంతో ఉన్న కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు దోకల మురళిని పరామర్శించారు. అనంతరం తెలంగాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కాకినాడ వెళ్లారు. మహేష్ కుమార్ గౌడ్ తో పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బోడా వెంకట్, సందీప్, ముండ్రు శ్రీనివాస్, చామర్తి లీలావతి, ఇజ్జ రౌతు సత్యనారాయణ, ఎన్ఎస్యూఐ నాయకులు తారకేష్, బిల్డర్ బాబి తదితరులు పాల్గొన్నారు.





సుప్రీంకోర్టు న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తిపై

## శాఖాపరమైన చర్యలకు ఫిర్యాదు

**జగ్గంపేట, (మనసులోమాట) అక్టోబరు 15 :** భారతదేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన బి.ఆర్ గవాయిపై షూ విసిరిన రాజ్ కిషోర్ అనే వ్యక్తిపై జగ్గంపేట మండల ఎమ్.అర్.ఓ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాఖపరమైన చర్యలకు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా అణగారిన వర్గాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోఇలాంటి ఘటన జరగడం చాలా అమానుషం అని దానిని తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్వో ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు అల్లు జయరాజ్.జై భీమ్ రావు భారత్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ కన్వీనర్ సత్యానందం వల్లూరి.ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు కరుణాకుల రామలింగేశ్వర రావు.మాల మహానాడు సీనియర్ నాయకులు దేవా బత్తుల నూకరాజు.జై భీమ్రావు భారత్ పార్టీ జగ్గంపేట టౌన్ అధ్యక్షులు మర్రి పృథ్వీరాజ్.సిపిఎం సీనియర్ నాయకులు ఎడ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై ఘనంగా మహాసంప్రోక్షణ కార్యక్రమం



**అన్నవరం ( మనసులో మాట ) అక్టోబరు 15 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు లోక కళ్యాణార్ధం ప్రత్యేక యాగాలు, హెూమాలు " మహా సంప్రోక్షణ " మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ, భక్తులను సకల ఆపదలు, దోషాల నుండి రక్షించాలని కోరుతూ ఆలయ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. ఈ యాగాల సమయంలో మన్యు సూక్త పారాయణం, చండీ పారాయణం, మరియు సురభి మంత్రాలను పఠించారు. వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం చివరి రోజైన మూడవ నాడు పూర్ణాహుతితో ఈ యాగం ముగిసింది. అనంతరం, మహా సంప్రోక్షణ నిర్వహించారు. ఇందులో భాగంగా, మంత్రించిన పవిత్ర జలాలను ఆలయ ప్రాంగణం అంతటా, ఆలయ సిబ్బందిపై మరియు హాజరైన భక్తులపై చల్లారు. ఈ పవిత్ర జలాల సంప్రోక్షణ ద్వారా సకల దోషాలు తొలగిపోయి, ప్రజలకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు సిద్ధిస్తాయని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని మార్చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇన్‌టెలిజెన్స్ ప్రజలందరికీ చేరువలోకి




**అనపర్తి (మనసులో మాట) అక్టోబరు 15:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విపరీత వేగంతో ముందుకు దూసుకెళు న్న టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే కాలంలో ప్రతి రంగాన్నీ పూర్తిగా మలుపుతిప్పే, ఈ టెక్నాలజీని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, మేఘాలయ డిజిటల్ అధినేత నల్లమిల్లి గోపి కృష్ణారెడ్డి తెలిపారు. ఏఐ గురించి పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన 150ం పేజీల సమగ్ర పి. డీ. ఎఫ్ పుస్తకాన్ని (సాఫ్ట్ కాపీ) విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీని అసలు ధర రూ.599/-లు కాగా, అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేవలం రూ.99లు/-కు అందజేస్తున్నట్లు చెప్పారు. 2001 నుండి ఫోటోగ్రఫీ రంగంలో సక్రియంగా ఉన్న గోపి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎటువంటి కొత్త టెక్నాలజీ వచ్చినా ముందుగానే అవగాహన సంపాదించి, దాన్ని ప్రజలకు పంచడం తన ఆనందకర బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఇప్పటి వరకు ఫోటోగ్రఫీపై మూడు పుస్తకాలు రచించడం, అలాగే సుమారు 180 గంటలకు పైగా ట్రైనింగ్ డీవీడీలు రూపొందించడం కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేటి తరానికి ఏఐ పై సరైన సమాచారాన్ని అందించాలన్న సందేశంతో ఈ పుస్తకాన్ని ప్రజలకు సమర్పిస్తున్నట్లు, గోపి కృష్ణారెడ్డి అన్నారు.

హామీలతో అధికారంలోకి వచ్చి..

# ఆపై విస్మరించి..

- కూటమిది నయవంచన పాలన
- కడియంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన ఆగ్రహం





**రాజమండ్రి రూరల్ (మనసులో మాట), అక్టోబరు 15:** హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను గాలికి వదిలేసిన నయ వంచన పాలన కూటమిదని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి రూరల్ కడియం గ్రామంలో బుధవారం 'రచ్చబండ' ద్వారా కల్తీ మద్యంపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి చెల్లుబోయిన ముఖ్య అతిథిగా హాజరై కూటమి సర్కార్ పై నిప్పులు చెరిగారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి ప్రజలను వంచనకు గురిచేసిన కూటమి ప్రభుత్వ పాలకులను తూర్పుర పట్టాలని, ప్రజలకు జరిగిన మోసాన్ని వైసీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను ఇంకా మభ్యపెడుతూనే పాలన సాగిస్తోందన్నారు. వైసీపీ శ్రేణులు పాలకుల దుర్నీతిని, అక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం దందాను నిర్వహిస్తూ అడ్డగోలుగా ప్రజాధనాన్ని ఈ ప్రభుత్వం కొల్లగొడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాణసంచా అమ్మకపుదారులు నిబంధనలు పాటించక పోతే

## కఠినచర్యలు - డీఆర్ఓ



అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 15 : బాణసంచా అమ్మకం దారులు ప్రభుత్వ నిబంధన లను కచ్చితంగా పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి కె మాధవి హెచ్చరిం చారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వివిధ శాఖల అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సంద ర్భంగా ప్రజలు పెద్దయెత్తున బాణాసంచా కోనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణా సంచా విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడంతో పాటు అనుమ తులు లేకుం డా విక్రయించే అవకాశం ఉందన్నారు. అటువంటి వారిని గుర్తిం చేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామ న్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే షాప్ సీజ్, లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. బాణాసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపా టించాలని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయు క్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాణాసంచా అమ్మకపుదారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన ప్రాంతాలను మాత్రమే బాణసంచా దుకాణాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మేజిస్టేట్ నుంచి ముందు గానే అనుమతికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని బాణసంచా విక్రయాలలో భద్రతాపరమైన లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేప ట్టాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకో వాలని పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. బాణాసంచా విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నినిరోదక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘట నలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను నిర్వహించి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలు నివాస ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, మార్కెట్లు వంటి ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు. తాత్కాలిక షాపులు నిర్మాణంలో గుడా రాలు లేదా ప్లాస్టిక్ షీట్లు వా డరాదన్నారు .విద్యుత్ కనెక్షన్లు లూజ్ వైర్లు లేకుండా ఉండాల న్నా రు .పొగ త్రాగడం, మొబైల్ వినియోగం, మంట లతో సంబంధం ఉన్న పరికరాలు పూర్తిగా నిషేధించాలన్నా రు వాహనాల పార్కింగ్ కనీసం 15 మీటర్ల దూరంలో ఉండాల న్నారు. కార్మికులు విక్రయదా రులు రక్షణ భద్రత పరికరాలు ధరించాలన్నారు. ప్రజా భద్రతను కాపాడటానికి దీపావళి పండగ బాణా సంచా విక్రయా లలోతగిన చర్యలు తీసుకోవా లన్నారు. బాణాసంచా తాత్కాలిక దుకాణాలకు మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూ డటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా 'L' ఆకారంలో దుకాణాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నివాస ప్రాంతాలకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతి వ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. స్థానిక జి ఎం సి బాలయోగి స్టేడియంలో పరిమితికి మించి దుకా ణాలకు అనుమతిం చబో మన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమ తులు దిగుమతులు జరపాలని అదే సమయంలో అన్ని ముంద స్తు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మాధవి విక్రయదారులకు సూచించారు.

## 'నన్నయ'లో ఘనంగా ఆహార్ మహెూత్సవ్

గోదావరి రుచులు, అభిరుచులకు నన్నయ వేదిక - వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ






**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15:** ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార్ మహెూత్సవ్- 2025 కార్యక్రమాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రారంభించారు. బుధవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరయ్యారు. ఎన్ సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి కన్వెన్షన్ సెంటర్ పై నుండి మెగా బ్యానర్ ను వీసీ ఆవిష్కరించారు. కన్వెన్షన్ సెంటర్ లో నన్నయ విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమై చక్కని అనుబంధాలు, అభిరుచులకు వేదికైన గోదావరి జిల్లాల ప్రాశస్త్యాన్ని తెలియజెప్పేలా, ఈ ప్రాంత ప్రజల వంటకాల గొప్పతనాన్ని ఇనుమడింపజేయడానికి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో మూడు రోజుల ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 14న క్విజ్, డిబేట్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి అకడమిక్ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. అక్టోబరు 15న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామని, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రాజమహేంద్రవ రం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి సిబ్బంది, విద్యార్థులు కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ దీనిలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా ఆహార పదార్థాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారని సాంప్రదాయ వంటకాలతో, విభిన్న రుచులతో సాల్స్ కనువిందు చేశాయని చెప్పారు. ఆధునిక జీవితంలో ప్రపంచీకరణ ప్రభావంతో ఆత్మీయతలు, అనుబంధా లు మాయమై సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగ వుతున్నాయన్నారు. తరాల మధ్య సంబంధాన్ని చాటి చెప్పేందుకే చక్కని ఈ కార్యక్రమాన్ని రూపొందిం చామన్నారు. పిజ్జాలకు, బర్గర్లకు అలవాటుపడిన నోటికి అచ్చమైన ఆవకాయ వంటి సంప్రదాయ రుచులు తెలియడం లేదన్నారు. పరాయీకరణకు లోనైపోతున్న జాతికి తమ వారసత్వ సంపదను, తమ సంప్రదాయాలను, ఆహారపు అలవాట్లను, వంటకాల ను ఆరోగ్యకరమైన జీవితాన్ని, గోదావరి జిల్లా వంటల గొప్పతనాన్ని తెలియజేయాలనే ప్రయత్నం మెగా ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యం అన్నారు. 1960 కి ముందు అమ్మమ్మ, నాన్నమ్మలు వండిన వంటలు, 1980 కి ముందు వచ్చిన, తర్వాత వచ్చిన కొత్త కొత్త వంటలు, 2001 నుండి ఈ మధ్య కాలంలో వచ్చిన కొత్త కొత్త ఆహారపు అలవాట్లు, వంటలు వీటన్నిటిని సమీక్షించేందుకు నన్నయ వర్సిటీ మెగా ఫుడ్ ఫెస్టివల్ వేదిక అవుతుందన్నారు. నాన్నమ్మ తాతయ్యల ఒడిలోని వెచ్చదనం ఎలా కోల్పోయామో ఆరోగ్యకరమైన వంటల గొప్పతనాన్ని కూడా మనం కోల్పోతున్న దశలో ఉన్నామని, అవన్నీ ఇవాళ జనరేషన్ కి తెలియాల్సిన అవసరం తప్పని సరిగా ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లా వాసులు వివిధ రకాల ఆహార పదార్థాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారని, నేడు (16వ తేదీ) పశ్చిమ గోదావరి జిల్లాల వాసులు ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా జిల్లా రోగ నిరోధకత అధికారి కోమలి, కెమిస్ట్రీ లెక్చరర్ బి.బి.నలినీ, గైనకాలజిస్ట్ డాక్టర్ చందన పర్వత వర్ధిని, సత్యదేవ నర్సరీ యజమాని శ్రీలక్ష్మీ సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ పుష్పలత హాజరై వివిధ కేటగిరీలలో ఆహార పదార్థాలను పరిశీలించారు. విజేతలకు గురువారం ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందిస్తారు. ఆహార్ మహెూత్సవ్ లో భాగస్వామ్యం అయిన అందరికీ యూనివర్సిటీ తరపున సర్టిఫికెట్లు అందిస్తారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డీ కళ్యాణి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ కే రామచంద్ర, హైకోర్టు అడ్వకేట్ ఏ రాజేశ్వరరావు, పుల్లా చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం

## జయంతి వేడుకలు

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 15 :** మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జగ్గంపేటలో ఘనంగానిర్వహించారు. స్థానిక శివాలయం వీధిలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. పేపర్‌బాయ్ నుంచి దేశానికి రాష్ట్రపతికి ఎదిగిన ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఆయన జన్మదినాన్ని యుఎన్‌వో అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన దేశ రక్షణ శాఖకు శాస్త్రవేత్తగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు కే ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ వై విజయలక్ష్మి, కే అనిత, ఆర్ సి హెచ్ వెంకటేశ్వర్లు, కే సతీష్ బాబు, కే ఎస్ హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సేవింగ్స్ జీఎస్టీ-2.0 పై

## అవగాహన సదస్సు భారీ ర్యాలీ




**అన్నవరం (మనసులో మాట) అక్టోబరు 15 :** శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం బుధవారం నాడు జీఎస్టీ 2.0 అవగాహన ర్యాలీని శ్రీ సత్య దేవ జూనియర్ కళాశాల నుండి గ్రామం ప్రధాన రహదారి గుండా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల.సుబ్బారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2017లో ప్రవేశపెట్టిన జీఎస్టీ వల్ల ఆర్థిక రేటు బలపడిందని ఇప్పుడు జీఎస్టీ 2.0 వలన సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులోకి వచ్చాయన్నారు. విద్యార్థులకు కూడా పుస్తకాలు,పెన్నులు వంటి పలు వస్తువులపై జిఎస్టి భారం చాలావరకు తగ్గిందని ఈ మార్పును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు . జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జిఎస్టి 2.0 పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేయొచూ వారికి జీఎస్టీ అంశముల పట్ల వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబురావు మాట్లాడుతూ చిన్న పరిశ్రమల వ్యవస్థాపకులు ప్రతినిత్యం కొనుగోలు చేసే వారికి పెద్ద ప్రయోజనాలు ఉంటాయని ఈ మార్పు మన ఆర్థిక వ్యవస్థకు మంచి బలాన్ని చేకూర్చుతుందని తెలియజేశారు. జూనియర్ కళాశాల నుండి జరిగిన ఈ భారీ ర్యాలీ నందు దేవస్థానం ఏఈఓ భాస్కర రావు, సూపర్నెంట్ యనమల.అప్పారావు, పసుపులేటి. రమేష్, సెక్యూరిటీ సిబ్బంది, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత



అనపర్తి, (మనసులో మాట) అక్టోబరు 15: పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అనే నినాదంతో, ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది, దీనిలో భాగంగా బుధవారం అనపర్తి నాలుగవ సచివాలయం, చాకలి వీధిలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లును నీటి నిల్వలు లేకుండా ఉండాలని, నీటి నిల్వలు ఉండటం వలన జ్వరాలు ఇతర కీటక జనిత వ్యాధులు వ్యాపిస్తాయని, కావున ప్రజలందరూ నీటి నిలువ లేకుండా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు. డెంగు, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని, తద్వారా ఈ సీజన్లో వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో తాగిపడేసిన కొబ్బరి బొండాలు, ఉపయోగించని టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు ఇనప సామాన్లు, పరిసరాల్లో లేకుండా



ఎప్పటికప్పుడు బయటకు పంపించాలని, ఎవరైనా జ్వర అనుమానితులుంటే వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన చికిత్స పొందాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి సిహెచ్ శ్రీనివాస్, సూపర్వైజర్ పి. శ్రీనివాస్, ఏఎన్ఎం చంద్ర ఎం ఎల్ హెచ్ పి నిర్మల, మరియు ఆశాలు పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ లో మహిళ ఆరోగ్యంపై

## అవగాహన సదస్సు



**గండేపల్లి (మనసులోమాట) అక్టోబరు 15 :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం (అండాశయ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధి పై) నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాజమండ్రి కి చెందినహెలియోస్ హాస్పిటల్ డా. లలిత కంభంపాటి మరియు ముంబై కు చెందిన ఎం.ఎస్.డి. ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, సీనియర్ థెరపీ మేనేజర్ అష్రఫ్ మహమ్మద్ చావడా ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. డా.లలిత కంభంపాటి మహిళల్లో అండాశయ వ్యాధి నియంత్రణ, హార్మోన్ల సమతుల్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత గురించి వివరించారు. అష్రఫ్ మహమ్మద్ చావడా గర్భాశయ క్యాన్సర్ టీకా యొక్క ప్రాముఖ్యత మరియు అది సర్వైకల్ మరియు ఇతర పెల్విక్ క్యాన్సర్లను నివారించడంలో చేసే పాత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 312 మంది విద్యార్థినులు మరియు మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు, అనంతరం అతిధులను ఆదిత్య యూనివర్సిటీ తరపున ఫార్మసీ కళాశాల డీన్.డా. డి. సతీష్ కుమార్ దుశ్శాలువా జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
గురువారం 16 అక్టోబర్ 2025


# కాకతీయ విద్యానికేతన్ నందు ఘనంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం



ధర్మవరంబీ **అక్టోబర్ 15 (మనసులో మాట)** పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ నందు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని జరిగే ప్రపంచ విద్యార్థుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి డైరెక్టర్లు శెట్టిపి పద్మ, శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం అక్టోబర్ 15 ..1931 వ సంవత్సరం తమిళనాడులోని రామేశ్వరంలో సాధారణ కుటుంబంలో జన్మించి, తన కృషి పట్టుదలతో భారతదేశంలో గొప్ప శాస్త్రవేత్తగా రచయితగా, రాజకీయవేత్తగా ఎదిగి 2002 నుండి 2007 వరకు భారతదేశానికి 11 వ రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందన్నారు. వీరి సేవలు దేశానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఆయనను మిసైల్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు అని తెలిపారు. ఎందుకంటే అతను భారత క్షిపని , అణు కార్యక్రమాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు అని తెలిపారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నతో సహా అనేక అవార్డులు పొందిన ఆయన తన సరళమైన జీవితం , స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల ద్వారా దేశవ్యాప్తంగా ముఖ్యంగా యువతలో విద్యార్థుల్లో ఎంతో ప్రజాదరణ పొందడం జరిగిందన్నారు. తదుపరి కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు కాలేజ్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పులాహారంతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు



ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)** రాయలసీమలోని కర్నూల్లో హైకోర్టు బెంచ్ కావాలని ధర్మవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు మూడు రోజులపాటు విధులు బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి డిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడు నూరుల్లా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కర్నూల్లో హైకోర్టు బెడ్జి పెట్టాలని ఎన్ని వెనుకలు చేసినా ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఉండడం వల్ల రాయలసీమ ప్రజలకు ఎంతో ఉపయోగ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు మారిన న్యాయవాదుల సమస్య మారడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వానికి నిరసనగా కోర్టుకు మూడు రోజులు బహిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలోని గ్రామ ప్రజలు జీవించాలి రూరల్ ఎస్సై శ్రీనివాసులు.



ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)**చట్ట పరిధిలోని గ్రామ ప్రజలు జీవించాలని, అప్పుడే సుఖవంతమైన జీవితం లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని నాగలూరు గ్రామంలో గ్రామ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని, కలసి మెరిసి ఐక్యమత్యంతో ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే మహిళా పోలీసులకు, రూరల్ పోలీసులకు సమాచార ఇవ్వాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సి పి ఆర్ అవేర్నెస్




ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)** స్థానిక ఎల్ పి సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సి పి ఆర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ షాహిద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వస్తె సీ పి ఆర్ ఏ విధంగా చేయాలోషాహిద్ డమ్మీ హ్యూమన్ బాడీ ద్వారా విద్యార్థినులకు ప్రాక్టికల్ గా వివరించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా అక్టోబర్ 13 నుంచి 17 వరకు సి పి ఆర్ అవేర్నెస్ వీక్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించా మనీ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థినులకు మరియు అధ్యాపకులకు సర్టిఫికెట్ లను అందచేశారు.

# జనసమర్థ్ పోర్టల్ పై అవగాహన సదస్సు

## ఇన్చార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబి



ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ రమణ కుమార్ సహకారంతో ధర్మవరం ఎంపీడీవోఆఫీస్ నందు ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబి అధ్యక్షతన జన సమర్థ పోర్టల్ పై ఫీల్డ్ లెవల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబి మాట్లాడుతూ జనసమర్థ్ పోర్టల్లో కేంద్ర ప్రభుత్వ%శీ% స్పాన్సర్ పథకం లు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. సమర్థ పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్ నందు ఇప్పుడు ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి వివర్స్ ముద్ర యోజన , పి .యం. ఈ .జి.పి , ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన , పీఎం స్వానిధి సంబంధించిన రుణాలు జనసమర్థ్ పోర్టల్ నందు సత్యసాయి జిల్లా వాసులు అందరు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. చేనేత అభివృద్ధి అధికారి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కృష్ణ రెడ్డి, నాగభూషణ, రామకృష్ణ జనసమర్థ్ పోర్టల్ పై అవగాహన కల్పించారు. ఏ ఈ విద్యుత్ శాఖ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన జనసమర్థ్ పోర్టల్ నందు సులభంగా నమోదు చేయవచ్చు అని తెలిపారు

## ధర్మవరం పట్టణం18వ వార్డులో చెత్త డంపింగ్‌తో ప్రజలకు ఇబ్బందులు



ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)** పట్టణంలోని 18వ వార్డు కాయగూరల మార్కెట్, రిజిస్టర్ ఆఫీస్ ఆవరణంలో గత మూడు రోజులుగా చెత్త డంపింగ్ చేయడం వలన తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. మార్కెట్ అంతటినీ ఒకే చోట చెత్త వేయడం తో పాదాచారులు, వ్యాపారులు, అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా దోమల బెడద పెరగడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రపరచాలని డిమాండ్ చేస్తున్నారు

# ఘనంగా జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



ధర్మవరంబీ **అక్టోబర్ 15 (మనసులో మాట)** పట్టణ కాలేజీ సర్కిల్ నందు గల డా. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర్నాథ్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించి,భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడని ,అబ్దుల్ కలాం దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కలాం అని తెలిపారు. జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ "కలలు కనండి...వాటిని సాకారం చేసుకోండి " అని తెలిపారు. ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం బత్తలపల్లి మండల అధ్యక్షులు చైతన్య రెడ్డి,విభాగం నాయకులు చెన్నారెడ్డి,నాగార్జున,దాదు, హస్సేన్, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాం అడుగుజాడల్లో అందరూ నడవాలి



ధర్మవరంబీ **అక్టోబర్ 15 (మనసులో మాట)** అబ్దుల్ కలాం అడుగుజాడల్లో అందరూ నడవాలని రిషి విద్యాలయ డీన్ భాస్కర్ రెడ్డి, హెడ్మాస్టర్ స్వరూపాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శమని, పేద కుటుంబంలో జన్మించి, దేశానికి రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా, ఉన్నతమైన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడని వారు తెలిపారు. పాఠశాల సీఈఓ రవీంద్ర మాట్లాడుతూ కష్టాలు వచ్చినప్పుడే విజయాలను సాధించగలమని అబ్దుల్ కలాం జీవితం నుండి అందరూ గ్రహించాలని తెలిపారు. తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గణిత అష్టావధానం- అరుణ్ శివప్రసాద్



పలమనేరు అక్టోబర్ 15( మనసులో మాట): పట్టణ సమీపంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం గణిత అష్టావధాన కార్యక్రమాన్ని అరుణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ ప్రశ్నలు గణితంలో అడగగా చక చక తెలిపారు. విద్యార్థినీలు అడిగిన క్లిష్ట తరమైన ప్రశ్నలను అలవోకంగా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, చంద్రశేఖరయ్య, గిరిధర్ మూర్తి, డాక్టర్ స్రవంతి, శ్రీవిద్య, ప్రిన్సిపాల్ కుమారి, సావిత్రి, సాయి లక్ష్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పాఠశాల కు మరమ్మత్తులు పునరుద్దించండి



ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)** పట్టణంలోని 40 వ వార్డులో గల గుట్ట కింద పల్లి అంగన్వాడి పాఠశాలకు మరమ్మత్తులు చేయించి పునరుదించాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు. అనంతరం ప్రజలు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న సాక్షర భారతి (అంగన్వాడి పాఠశాల) మూసివేసి వార్డులో మరొకచోట అద్దభవనంలో నిర్వహిస్తున్నారని, పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉందని వారు తెలిపారు. మున్సిపల్ అధికారులు గమనించి, ఈ భవనానికి మరమ్మత్తులు చేస్తే, అంగన్వాడి పాఠశాల ఇక్కడే ఉంచితే, మంచి విద్యను అందించే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా పాఠశాల ముందు ఒక కాలువ కూడా ఉందని, ఈ కాలువ ద్వారా వ్యర్థాలతో నిండి మొరుగుతో స్థానికులుగా తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికే జనసేన పార్టీ నాయకులు అధికారుల దృష్టికి తెచ్చినా కూడా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కావున మున్సిపల్ అధికారులు స్పందించి పాఠశాల భవనాన్ని మరమ్మత్తులు చేయించి, అక్కడే పాఠశాలను నడపాలని తెలిపారు.

## చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సందా రాఘవ



ధర్మవరం **అక్టోబర్ 15 (మనసులో మాట)** పట్టణంలోని 27వ వార్డు వైయస్సార్ కాలనీకి చెందిన చేనేత కార్మికురాలు అన్నం రాజేశ్వరి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఐటీడీపీ టీమ్ సభ్యుడు ఆనంద్ రెడ్డి వెంటనే చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధా రాఘవ కి సమాచారం అందించారు. రాఘవ స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, మృతురాలి కుటుంబానికి సహాయంగా రూ.10,000 నగదు అందజేయమని సూచించారు. అనంతరం టీడీపీ నాయకులు రాజేశ్వరి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, తోట వాసుదేవ రాయల్, వార్డు నాయకులు తిరుపాలు, నీరుగంటి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పి పి ఎస్ అధ్యక్షులు నరసింహులకు సన్మానం



పలమనేరు **అక్టోబర్ 15 ( మనసులో మాట)**: పి జె సి కళ్యాణమండపం వద్ద బుధవారం బలిజ అభ్యుదయ సేవ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. బలజ సంఘంలో కొన్ని ముఖ్యమైన విషయాలను చర్చించడం జరిగింది. అనంతరం ఇటీవల నూతనంగా పి పి ఎస్ అధ్యక్షులుగా నరసింహులను ఎన్నుకోవడం జరిగింది. ఆయనకు బలిజ సంఘం సభ్యులందరూ కలసి ఆయనకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్, పి జె సి బాబు, అరుణ్ కుమార్, కిరణ్, శంకరన్న, శ్రీధర్, నరేష్, కోటీశ్వరులు, శ్యామ్, సుదర్శన్ బాలాజీ, రామ్ జయం, రఘునాథ్, గణేష్,మునిరాజా, కిషోర్, దైవప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పరాజులకు అండగా రాణులు



చాపాడు **అక్టోబర్ 15 (మనసులో మాట)**:ఎర్రచందనం.. ప్రపంచంలో యాడ లేని ప్రకృతి ప్రసాదం మన అడవుల్లో విరివిగా దొరుకుతుంది. విలువైన సరకు.. దేశ విదేశాల్లో అధిక గిరాకీ ఉండటంతో కొందరు వీటిపై కన్నేశారు. నరికించడం.. అమ్మడాన్నే వృత్తిగా ఎంచుకున్నారు. అటవీ, పోలీసులు అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు చేపడుతున్నా లెక్క చేయడం లేదు. కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నా మారడం లేదు. దీంతో అధికారులు కఠిన చర్యలకు దిగారు. నేరగాళ్లపై మరింత ఉక్కుపాదం మోపేలా పీడీ యాక్ట్ నమోదు చేశారు. చాపాడు మండలం ఖాదర్‌పల్లెకు చెందిన పలువురిపై తాజాగా ఈ కేసులు మోపారు. నేరాల్లో మహిళలూ ఉండటం గమనార్హం.

అలా నరికి.. ఇలా తరలిస్తారు తమిళనాడులోని వేలూరు, సేలం జిల్లాల నుంచి కూలీలను తీసుకొస్తారు. అడవిలో వారం పది రోజులపాటు ఉండి ఎర్రచందనం చెట్లు నరికేలా బియ్యం, సరకులు వారికిస్తారు. నరికిన దుంగలను కడప రిమ్స్ ప్రాంతంలోని పాలకొండలకు చేరుస్తారు. అక్కడి నుంచి వాహనాల్లో ప్రొద్దుటూరులోని జగనన్న కాలనీలో నివాస యోగ్యం లేని ఇళ్లకు చేర్చి భద్రపరుస్తారు. ఆ తర్వాత దిల్లీ, హరియాణాకు పంపుతారు. అక్కడ కిలో రూ. 1,300 నుంచి రూ. 1,800 వరకు విక్రయిస్తారు. నగదు లావాదేవీలన్నీ హవాలా మార్గంలో నడుపుతారు. ఎక్కువగా ఎలక్ట్రికల్ వస్తువులు సరఫరా చేసే కంటెయినర్లలో రవాణా చేస్తారు. చెక్‌పోస్టుల వద్ద సీల్ చేసిన వాహనాలను కేవలం బిల్లులు మాత్రమే పరిశీలించి పంపడంతో వీటిని గుర్తించలేకపోతున్నారు.అభినవ వీరప్పన్‌లు వీళ్లు...సీంపతి లాల్‌బాషా.. ఇతనిపై మొత్తం 132 కేసులున్నాయి. గండ్లు లతీఫ్‌బాషాపై పోలీసులు 27 కేసులు నమోదు చేశారు. సెప్టెంబరు 5న అతనిపై పీడీ యాక్ట్ నమోదైంది. ఫక్రుద్దీన్ పై 122 కేసులుండగా.. అతని భార్య షాహీన్‌పై రెండు నమోదయ్యాయి. ఇతనిపై ఇప్పటికి మూడుసార్లు పీడీ యాక్ట్





నమోదైంది. దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటకు చెందిన నాగ దస్తగిరిరెడ్డిపై 126 కేసులున్నాయి. ఇతనిపై ఈ నెల 9న పోలీసులు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఇతని భార్య లాల్‌బీపై కూడా రెండు కేసులున్నాయి. జాకీర్‌పై 92 వరకు కేసులు నమోదయ్యాయి. వీటిలో పీడీ యాక్ట్ ఒకటి. ప్రస్తుతం ఈ కేసులో అతను జైలులో ఉన్నాడు. (స్మగ్లర్లు జైలులో ఉన్నప్పుడు ములాకత్‌ల ద్వారా చరవాణులను మహిళలు సరఫరా చేశారు. ఇందుకు కొందరు జైలు అధికారులు కూడా తమవంతు సహకారం అందించారు.)ఓనమాలు రాకున్నా.. టెక్‌ముదుర్లు పీడీ యాక్ట్‌తో పాటు ఎర్రచందనం అక్రమ రవాణాలో భాగస్వాములైన పలువురికి అక్షరజ్ఞానం లేదు. అయినా వీరు సాంకేతికతను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. పోలీసులు లొకేషన్ ట్రాక్ చేకుండా వాట్సప్ కాల్‌లోనే మాట్లాడతారు. ఒకసారి వినియోగించిన నంబరును తొలగిస్తారు. ఇతరుల వైఫైను వినియోగిస్తారు. దుంగలు తూకం వేసే సమయంలో వీడియో కాల్‌లో వివరాలు తెలుసుకుంటారు. లావాదేవీలు సాగించే వ్యక్తుల చిత్రాలను ముందుగానే తెప్పించుకుంటారు.

# అనుమతి లేకుండా బాణసంచా నిల్వలు



కడపఅక్టోబర్ **15 (మనసులో మాట)**: వెలుగుల పండగ దీపావళి అంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఇష్టమే. కుటుంబమంతా బాణసంచా కాలుస్తూ ఆనందిస్తారు. ఈ నేపథ్యంలో ఏటా రూ. కోట్ల విలువైన వ్యాపారం సాగుతుంటుంది. ఇదే అదనుగా కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. రూ.కోట్ల విలువైన సరకును ఎలాంటి అనుమతులు లేకుండా దిగుమతి చేసుకుని నిల్వ ఉంచుతున్నారు. పండగ రోజు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ప్రొద్దుటూరులో పోలీసులు ఇటీవల తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన 12 టన్నుల మందుగుండు సామగ్రిని సీజ్ చేశారు.ప్రొద్దుటూరు పట్టణం శ్రీనివాస నగర్‌కు చెందిన తల్లీ కుమారుడు పేలుడు పదార్థాలు, బాణసంచా దిగుమతి చేసుకుని ఇంట్లోనే నిల్వ ఉంచారు. పోలీసులు తనిఖీ చేసి 290 కిలోలసరకునుస్వాధీనంచేసుకున్నారు.తెస్తున్నారు..దాచేస్తునా ఏరుఏడాదిపాటు కొనసాగే హోల్‌సేల్ దుకాణాలు జిల్లా వ్యాప్తంగా 14 వరకు ఉన్నాయి. దీపావళి సందర్భంగా నెలకొల్పే తాత్కాలిక దుకాణాలు 400 పైగా ఉంటున్నాయి.

వ్యాపారులు చాలా వరకు తమిళనాడులోని శివకాశీ, బెంగళూరు ప్రాంతాల నుంచి సరకు తెప్పిస్తుంటారు.

కొందరు ఏకంగా నివాస ప్రాంతాల మధ్య నిల్వ చేస్తున్నారు.తాత్కాలికంగా అనుమతి తీసుకున్న దుకాణాల వ్యాపారులు మిగిలిన సరకును కొన్నచోటికే తిరిగి పంపాల్సి ఉంటుంది. కొందరు అలా చేయడం లేదు. పలుచోట్ల గుట్టుగా నిల్వ చేసి ఇతర సమయాల్లోనూ అమ్మేస్తున్నారు. కొందరైతే ఎలాంటి అనుమతి లేకపోయినా పొరుగు ప్రాంతాల నుంచి పేలుడు పదార్థాలు తెప్పించి ఇళ్లలోనే టపాసులు తయారు చేస్తుండటం ఆందోళన కలిగించే పరిణామం. పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు స్పందించి తనిఖీలతో కొరడా ఝుళిపించకపోతే ఈ నిల్వలతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# కలాం స్ఫూర్తి.. ప్రయోగాలతో కీర్తి



కొండాపురం **అక్టోబర్ 15 (మనసులో మాట)**: పూరి గుడిసెలో.. దీప కాంతుల్లో.. చదువుకున్న ఆ వ్యక్తి ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త అవుతారని ఎవరూ ఊహించలేదు.. శాస్త్రసాంకేతిక రంగాల్లో అద్భుత విజయాలతో అభిమానం చూరగొని రాష్ట్రపతిగా అత్యున్నత పదవి అలంకరించారు. నిరంతర అధ్యయనం మహోన్నతుడిగా నిలిపింది. అంతేకాదు.. స్ఫూర్తి నింపేలా ప్రసంగాలు చేసి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఆయనే దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం. బుధవారం ఆ మహనీయుడి జయంతి సందర్భంగా 'ప్రపంచ విద్యార్థుల దినోత్సవం' జరుపుకొంటున్నారు. కలలు కనండి..సాకారం చేసుకోండి అనే కలాం మాటలను ఆదర్శంగా తీసుకుని. ఆ బాటలో సాగుతున్న విద్యార్థుల స్ఫూర్తిగాథలతో 'న్యూస్‌టుడే' కథనం..రాష్ట్ర స్థాయిలో నమూనా ప్రదర్శన..వైజ్ఞానిక ప్రదర్శనలో ముద్దనూరు విద్యార్థిని జరీనా ఈ విద్యార్థిని పేరు జరీనా, ముద్దనూరులోని జడ్పీ బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఈ బాలికకు చిన్నప్పటి నుంచి అబ్దుల్ కలాం అంటే చాలా ఇష్టం. గత ఏడాది నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో జరీనా చేపట్టిన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. మంచానికి పరిమితమైన వారికి వీపు భాగంలో గుల్లలు రాకుండా ఉండేందుకు సర్క్యూట్ అండ్ స్విచ్‌లతో ఓ పక్క సగం బెడ్, మరో వైపు రంధ్రాలతో కూడిన చెక్కను అమర్చారు. దీని కింద ఫ్యాన్, హీటర్, పాస్ పోయేందుకు వీలుగా టబ్బును ఏర్పాటు చేశారు. పరుపు కింద సర్క్యూట్‌తో కూడిన బజర్‌ను బిగించడం వల్ల వ్యక్తి తడి చేయగానే సైరన్ మోగుతుంది. దీంతో ఆ వ్యక్తిని పక్కన పడుకోబెట్టి ఫ్యాన్ ఆన్ చేస్తారు. శరీరంపై ఉండే తడి ఆరిపోవడంతో పాటు బెడ్‌ను ఆరబెట్టడం వల్ల ఎలాంటి గుల్లలు రావు. ఈ ప్రయత్నాన్ని అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు ప్రశంసలతో ముంచెత్తారు. మరిన్ని విజయాలు సాధించేలా ఆ బాలికలో మరింత స్ఫూర్తిని నింపారు.

దక్షిణ భారత పోటీల్లో సత్తా..ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థి గౌరీశంకర్, ఉపాధ్యాయుడు ప్రసాద్‌ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కార్బన్ డయాక్సైడ్ వాయువును వేరుచేసే ప్రాజెక్టును పులివెందులలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అహోబిలాపురంలో పదో తరగతి చదివిన విద్యార్థి గౌరీశంకర్, సైన్సు ఉపాధ్యాయుడు సివి ప్రసాద్



రూపొందించారు. ఈ ప్రయోగం జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి దక్షిణ భారత దేశ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. మైదుకూరు పర్యటనలో సీఎం చంద్రబాబు గురుశిష్యులను ప్రశంసించారు. మాజీ రాష్ట్రపతి, డాక్టర్ అబ్దుల్ కలాం సేవలు ఆదర్శమని, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కలాం సేవలు ఆదర్శమన్నారు. విద్యార్థి గౌరీశంకర్ పదో తరగతి పూర్తి చేసుకుని నూజివీడు ట్రిబుల్‌ఐటీలో చదువుతున్నాడు.

# నదీ పరివాహక ప్రాంతాల్లో కబ్జాలు

రాజంపేట గ్రామీణ, సుండుపల్లి, నందలూరు **అక్టోబర్ 15 (మనసులో మాట)**:చెయ్యేరు నదీ పరివాహక ప్రాంతం ఇసుకాసురులు, భూ కబ్జాదారుల చేతిలో చిక్కి శల్యమవుతోంది. ప్రకృతి వనరులను చెరబట్టి యథేచ్ఛగా దోపిడీ సాగిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. భవిష్యత్ తరతరాలకు ఉపయోగపడాల్సిన సహజ వనరులు కనుమరుగవుతున్నా అధికారులు స్పందించకపోగా ఆక్రమణలకు చట్టబద్ధత కల్పించినట్లు కన్పిస్తోంది. ఈనాడు-ఈటీవీ ప్రత్యేక పరిశీలనలో వెలుగు చూసిన భూభాగోతాలివి.చెయ్యేరు.. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా, రాయపాడు కొండల్లో పుట్టి చిత్తూరు జిల్లా నుంచి అన్నమయ్యలోకి మదనపల్లి మీదుగా ప్రవహిస్తుంది. సుండుపల్లి మండలం రాయవరం వద్ద పింఛ, బాహుదా నదులను తనలో కలుపుకొని శేషాచలం కొండల మధ్య హొయలు పోతూ విశాలంగా ప్రవహిస్తుంది. వైఎస్సార్ కడప జిల్లాను తాకి సిద్దవటం వద్ద పెన్నాలో కలుస్తుంది.

మారుతున్న రూపురేఖలు రాజంపేట మండలం బాలరాజుపల్లి వద్ద చెయ్యేటిలో కొండమట్టి వేసి చదును చేయడంతో పాటు వ్యవసాయ భూములుగా మార్పు చేశారు. ఒకేచోట 30 ఎకరాల మేర ఆక్రమించారు. ఇక్కడ ఇసుక రేవులకు అనుమతులు ఇవ్వడంతో నదిలోకి దారులు వేసి భారీ ఎత్తున తరలిస్తున్నారు. దీంతో నది స్వభావమే మారిపోయింది. మందరం కొత్తపల్లి వద్ద ఏకంగా 200 ఎకరాల వరకు ఆక్రమణకు గురైంది. వీటిని వ్యవసాయ భూములుగా మార్చి మామిడి తోటలు వేశారు. కొత్తపల్లి, నారాయణ నెల్లూరు పరిధిలోనే 400 ఎకరాలు వరకు ఆక్రమణదారుల చెరలో ఉన్నాయి.సుండుపల్లి గ్రామం



పెద్దబలిజపల్లి నుంచి తిమ్మసముద్రం మధ్య నదీ తీరం వ్యవసాయ పొలంగా మారిపోయింది. పెద్దబలిజపల్లి - భాగంపల్లి గ్రామాల మధ్య నది ఆక్రమణకు గురికావడంతో విస్తీర్ణం తగ్గిపోయింది. నందలూరు మండలంలోని పాటూరు, నాగిరెడ్డిపల్లి, నందలూరు, ఆడపూరు, లేబాకా, టంగుటూరు, తోగురుపేటల్లో 380 ఎకరాల వరకు అక్రమార్కుల చేతిలోకి వెళ్లింది.నారాయణ నెల్లూరు, కోమంతరాజుపురం, ఓబిలి, సిద్ధవరం, కోడి చెన్నయ్యగారిపల్లి, ఎన్‌ఆర్.పురం గ్రామల పరిధిలో 100 ఎకరాల వరకు వ్యవసాయ భూములుగా మారాయి. ఆదేశాలున్నా కదలరునదీ తీర ప్రాంతాన్ని రక్షించాల్సిన యంత్రాంగం కంచె చేసు మేసిన చందంగా అక్రమార్కులకు వత్తాసు పలుకుతోంది. ఈ భూములను సర్వే చేయాలని గతంలో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా స్థానిక సిబ్బంది కదలడం లేదు. ఇప్పటికైనా స్పందించి చక్కదిద్దకపోతే నది నామరూపాల్లేకుండా పోతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# సుండుపల్లిలో దోచేశారు

సుండుపల్లి **అక్టోబర్ 15 (మనసులో మాట)** : వైకాపా హయాంలో జరిగిన అవినీతి భాగోతాలు ఒక్కొక్కటే వెలుగులోకి వస్తున్నాయి. సుండుపల్లి ఎంపీడీవో కార్యాలయ నిధులు అప్పనంగా కాజేసినట్లు విచారణలో తేలింది. ఎలాంటి తీర్మానాలు లేకుండా.. పనులు చేయకుండా.. చివరకు లెక్కలు కూడా రాయకుండా సొంత ఖాతాలకు నిధులను మళ్లించుకున్న వ్యవహారం బయటపడింది. అవినీతి ఆరోపణలపై జడ్పీ సీఈవో ఓబులమ్మ విచారణ జరిపించారు. ఉన్నతాధికారులకు అందిన విచారణ నివేదికలో ఆశ్చర్యకర విషయాలు వెలుగు చూశాయి. పంచాయతీ అధికారి చేపట్టిన విచారణలో అక్రమాలు బయటపడ్డాయి. గతంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పని చేసిన కె.రామచంద్రారెడ్డి ఆరు విడతలుగా రూ.1,32,13,819 నిధులను కాజేసినట్లు బయటపడింది. పనులకు సంబంధించిన ఎం-బుక్‌లు, క్యాష్ బుక్‌లు ఇతర దస్త్రాలు లేకుండానే అప్పనంగా కాజేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ అధికారిపై సస్పెన్షన్ వేటుతో విధులకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన ఎన్.రామచంద్రారెడ్డి అనే ఎంపీడీవో సైతం మూడు విడతల్లో రూ.28,12,402 కాజేసినట్లు తేలింది. ఈ అధికారి కూడా ఎలాంటి దస్త్రాలు లేకుండా అప్పనంగా కాజేసినట్లు బయటపడింది. వీరి తర్వాత వచ్చిన ఎ.అమర్‌నాథ్ అనే ఎంపీడీవో సైతం రూ.23,52,743 కాజేయగా ప్రస్తుతం ఎంపీడీవోగా పనిచేస్తున్న ఎస్.సుధాకర్‌రెడ్డి సైతం రూ.3,68,142 మేర కాజేసినట్లు విచారణలో తేలింది. ఈ నలుగురు అధికారుల కాలంలో మొత్తంగా రూ.1,87,47,106 మేర ఖజానా నుంచి కాజేసినట్లు జడ్పీ సీఈవోకు అందిన నివేదికలో తేలింది.




పంచాయతీరాజ్ నిబంధనలు పాటించకుండా నిధుల్ని ఇష్టారాజ్యంగా వాడేసుకున్నారు. ఎక్కువ మొత్తం వైకాపా హయాంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తమ సొంత ఖాతాలకు మళ్లించుకున్నట్లు విచారణలో తేలింది. నిధుల దుర్వినియోగంపై నేతి రామ్మోహన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై గత కలెక్టర్ చామకూరి శ్రీధర్ విచారణకు ఆదేశించారు. విచారణలో భాగంగా అక్రమాలు బయటకొచ్చాయి. దాదాపు రూ.2 కోట్లు వరకు దుర్వినియోగం కాగా.. అనధికారికంగా ఇంకా ఎక్కువ మొత్తంలో ఉన్నట్లు తెలుస్తోంది. ములకలచెరువు ఎంపీడీవో రూ.20 లక్షల మేర నిధులను పనులు చేయకనే నేతలకు పప్పుబెల్లాల్లా పంచేశారు. ఈ వ్యవహారంపై చిత్తూరు జడ్పీ సీఈవో విచారణకు ఆదేశించారు. ఈ మూడు మండలాల్లోని అధికారులపై వేటు వేయడమే కాకుండా క్రిమినల్ చర్యలకు ఉన్నతాధికారులు ఆలోచిస్తున్నారు.

## మరింత బాధ్యతతో పని చేయాలి



ఆసుపత్రికి అవార్డు రావడం పై సూపరింటెండెంట్ ను అభినందించిన ఎమ్మెల్యే పలమనేరు **అక్టోబర్ 15( మనసులో మాట)**:పలమనేరు ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి అభిప్రాయపడ్డారు. స్థానిక ఆసుపత్రిలో స్వచ్ఛత మరియు అందుతున్న సేవలకు గాను జిల్లా స్థాయి స్వచ్ఛత అవార్డు లభించింది. దీంతో ఆసుపత్రి సూపరిమింటెండెంట్ మమతా రాణి మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ రెడ్డిలు ఎమ్మెల్యేను బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయని కాబట్టి సేవా దృక్పథంతో ఆసుపత్రిలో మెరుగైన సేవలందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు వచ్చేందుకు కృషి చేయాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు మరియు సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన రెస్కో డైరెక్టర్



పలమనేరు **అక్టోబర్ 15 (మనసులో మాట)** :పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని కుప్పం విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) డైరెక్టర్ గా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డి, వీ.కోట నాయకులతో కలసి బుధవారం సన్మానించారు. వీ.కోట మండలం చింతల ఎల్లాగరం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డిని రెస్కో డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. దీంతో పదవి రావడానికి దోహదం చేసిన స్థానిక ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గతంలోనూ చంద్రశేఖర్ రెడ్డి రెస్కో డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉండడంతో రైతుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. అదేవిధంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ.కోట మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, సోమశేఖర్, సతీష్, లక్ష్మణ్,మురుగేష్, జనార్ధన్, కేశవ్ తదితరులున్నారు.

## కర్నూలులో మోదీ పర్యటన.. చరిత్రలో గుర్తుండిపోయేలా ఉండాలి



నంద్యాల పట్టణం **అక్టోబర్ 15 (మనసులో మాట)**: ఉమ్మడి కర్నూలు జిల్లాలో అక్టోబర్ 16న ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బృందం నంద్యాలకు చేరుకుంది. నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రుల బృందం, పార్టీ ముఖ్య నాయకులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. మోదీ పర్యటనను చారిత్రాత్మక పర్యటనగా గుర్తుండిపోయేలా ఉండాలని, విజయవంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి పెద్దపీట వేస్తున్న ప్రధాని మోదీ మన ప్రాంతానికి రావడం అత్యంత సంతోషదాయకం. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ పర్యటన మరింత ఉత్తేజాన్ని ఇస్తుంది. ప్రధాని సభకు ఉమ్మడి కర్నూలు జిల్లా నలుమూలల నుంచి లక్షలాదిగా తరలివచ్చే ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించాం. పోలీసు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాం. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించాం" అని మంత్రులు తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై మంత్రులు దిశానిర్దేశం చేశారు.

# సర్వజనం విన్నవిస్తోంది ఎయిమ్స్ తరహా సేవలకు

కర్నూలు **అక్టోబర్ 15 (మనసులో మాట)**: సర్వజన వైద్యకళాశాలను ఎయిమ్స్ స్థాయిలో తీర్చిదిద్ది స్వయం ప్రతిపత్తి గల తుంగభద్ర మెడికల్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని.. రాష్ట్ర విభజన అనంతరం 2015లో ప్రతిపాదించారు.. ఆ దిశగా ఇప్పటికీ అడుగులు పడలేదు.. ఏడు దశాబ్దాలుగా రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తోంది.. ఏటా సుమారు పది లక్షల మంది ఓపీ, లక్ష మందికిపైగా ఐపీ సేవలు అందిస్తూ రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఆయా అంశాలను పరిగణనలోకి తీసుకొని తుంగభద్ర మెడికల్ ఇన్‌స్టిట్యూట్ అంశాన్ని ఈనెల 16న నగరాకొస్తున్న ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా వాసులు విన్నవిస్తున్నారు.అసంపూర్తిగా అభివృద్ధి పనులుసర్వజన వైద్యశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి, ఆధునికీకరణ పనులు, మరమ్మతులు ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. 2022లో నాడు- నేడు కింద చేపట్టిన ఓపీడీ బ్లాక్ నిర్మాణం నిధుల కొరతతో నిలిచిపోయింది. సుమారు రూ.150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన దీనికి గత ప్రభుత్వం సరిపడా నిధులు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిపెట్టకపోవడంతో పురోగతి కరవైంది. దీంతో వివిధ వార్డుల్లో సరిపడా గదులు, పడకలు లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓపీడీ బ్లాక్ పూర్తయితే సుమారు 650 పడకలు, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి వస్తాయి.వైద్య పరీక్షలు ఖరీదే బోధనాసుపత్రికి అనుబంధంగా స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అందుబాటులోకి వచ్చి ఏడాది గడిచినా పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందడం లేదు. ఇక్కడ వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు కరవయ్యాయి. దీంతో సర్వజన వైద్యశాల లేదా ప్రైవేటుగా పరీక్షలు చేయించుకోవాల్సి



వస్తోంది. ఇక్కడ చేరిన పేదలు ఖరీదైన వైద్య పరీక్షలను ప్రైవేటు చేయించుకునేందుకు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.మెట్రో నగరాలకెళ్తేనే మెరుగైన వైద్యం వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న సర్వజన ఆసుపత్రిలో ఇప్పటికీ గ్యాస్ట్రో సర్జికల్ విభాగం, కార్డియో థొరాసిక్ విభాగంలో డీఎంసీట్లు లేవు. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రత్యేక విభాగం, పీడియాట్రిక్, న్యూరో ఫిజిషియన్, న్యూరో సర్జరీ ప్రత్యేక ఐసీయూ వంటి విభాగాలతో పాటు కొన్ని యూనిట్లలో మొక్కుబడి సేవలు అందుతున్నాయి. ఇప్పటికీ కర్నూలు వైద్య కళాశాలలో కొన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాలు ప్రొఫెసర్లు లేక ఇన్‌ఛార్జులతో నడుస్తున్నాయి. సర్జికల్ గ్యాస్ట్రో, పీడియాట్రిక్ కార్డియో సర్జరీ, కొన్ని క్యాన్సర్ సర్జరీలు క్రిటికల్ కేర్‌కు సంబంధించిన కొన్ని జబ్బులకు వైద్యసేవల కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సర్వజన వైద్యశాలలో అక్యూట్ మెడికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నా దీనికి గుర్తింపు లేకపోవడంతో ప్రత్యేకంగా వైద్యులు, సిబ్బందిని నియమించలేదు. దీనికి గుర్తింపు లభిస్తే ప్రత్యేక వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి వస్తారు. ఎంతోమంది ప్రాణాలు కాపాడేందుకు వీలవుతుంది.

## నిలిచిన నెట్‌వర్క్ వైద్యసేవల
## ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు



అనంతపురం**అక్టోబర్ 15 (మనసులో మాట)**: ఓ ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రిలో ఎన్‌టీఆర్ వైద్యసేవ కింద రోజు వారీగా 10 నుంచి 15 మంది రోగులు రిజిస్టర్ చేసుకుని చికిత్స పొందేవారు. ప్రస్తుతం ఒకటి నుంచి రెండు మాత్రమే నమోదు చేసుకుని సేవలు అందిస్తున్నారు. అవి కూడా అత్యవసరమైనవి ఉంటున్నాయి. మరో ఆసుపత్రిలో సగటున రోజుకు ఐదు కేసులు నమోదయ్యేవి. ప్రస్తుతం ఒక కేసుని కూడా తీసుకోవటం లేదు. కదిరికి చెందిన ఓ మహిళకు మంగళవారం గుండె సంబంధిత సమస్య తలెత్తటంతో స్థానిక వైద్యులు పరీక్షలు చేసి అనంతపురంలోని ఓ ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో ఆమె అక్కడికి రాగా ఎన్‌టీఆర్ వైద్యసేవలు నిలిపివేశామని రూ.1.50 లక్షలు కడితే చికిత్స అందిస్తామని సదరు ఆసుపత్రి నిర్వాహకులు తెగేసి చెప్పారు. అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ పథకం కింద ఈనెల 10నుంచి చికిత్సలను నిర్వాహకులు ఆపేశారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు కడితే చికిత్స అందిస్తామని కొన్ని యాజమాన్యాలు చెబుతుండటం గమనార్హం. దీంతో చేసేది ఏమీలేక ప్రభుత్వ సర్వజన, సూపర్‌స్పెషాల్టీ వైద్యశాలలకు వెళ్లి చికిత్స పొందుతున్నారు.ఉమ్మడి జిల్లాలో ఇలా.ఎన్‌టీఆర్ వైద్యసేవ సేవలు అందించే ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులు : 59గతంలో రోజు వారీగా రిజిస్టర్ అవుతున్న కేసులు: సుమారు 50ప్రస్తుతం కేసుల సంఖ్య : సగటున 5 నుంచి 10 గతంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆర్థోవిభాగంలో రోజూ ఐపీ కేసులు: దాదాపు 50 ప్రస్తుతం నమోదు : 70 నుంచి 75ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాండాక్టర్ కిరణ్కుమార్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్, ఎన్‌టీఆర్ వైద్యసేవ కొన్నిచోట్ల ప్రభుత్వాసుపత్రులకు వెళ్లాలని రెఫర్ చేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే 104కు గాని, తమ విభాగం నంబరు 92810 68151కు వివరాలు తెలియజేస్తే వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రుల్లో ఉండే ఆరోగ్యమిత్రలను కలిసి సమస్య తెలిపినా.. వారు తమ దృష్టికి తీసుకొస్తారు. తొమ్మిది అత్యవసర కేసులకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సత్వర చికిత్సలు అందించాం.

# ఏడేడు కొండల్లో ఎన్నెన్నో తీర్థాలు చూసొద్దామా

శ్రీ వేంకటేశ్వరుడి దర్శనానికి వచ్చే భక్తులు తిరుమలతో పాటు చుట్టుపక్కల ప్రముఖ ఆలయాలను సందర్శించి వెళుతుంటారు. శేషాచలంలోనే చూడదగిన తీర్థాలు ఎన్నో ఉన్నా కొన్ని మాత్రమే చూడగలం. మరికొన్ని ప్రత్యేక రోజుల్లోనే అనుమతిస్తారు. అవి సందర్శించాలంటే జాగ్రత్తలూ తప్పనిసరి. ముఖ్యమైన తీర్థాలు చూసొద్దామా..ఆకాశగంగ ఎక్కడుంది: తిరుమల నుంచి 3 కి.మీ.లుఎలా వెళ్లాలి: ఆలయాల బస్సులు, ప్రైవేటు వాహనాల్లో..సందర్శన: ఈ తీర్థ జలంతో శ్రీవారికి అభిషేకం చేస్తారు. నిత్యం వెళ్లొచ్చు. పాండవ..శ్రీవారి ఆలయానికి తూర్పున పాప వినాశనం మార్గంలో రింగు రోడ్డు సమీపంలో.. ప్రైవేటు వాహనాల్లో వెళ్లొచ్చు. ఆలయం నుంచి 2.5 కి.మీ.ల దూరంలో ఉంటుంది. శివరాత్రికి శ్రీవారి ఆలయం నుంచి అర్చకులు పాండవతీర్థం చేరుకుని స్వామివారికి అభిషేకం చేస్తారు. నిత్యం వెళ్లొచ్చుచక్రతీర్థం శిలాతోరణం సమీపంలో..ఆలయ దర్శన బస్సులు, ప్రైవేటు వాహనాల్లో శిలాతోరణం వరకు చేరుకొని.. అక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లాలి. నిత్యం అనుమతిస్తారు. తుంబురు..శ్రీవారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరంలో.పాపవినాశనం వరకు బస్సులో, ఆపై నడిచి .ఏటా ఫాల్గుణ మాసం ఉత్తర ఫాల్గుణి నక్షత్రం పౌర్ణమి నాడు నిర్వహిస్తారు. నిర్దేశిత సమయంలోనే అనుమతి. (వచ్చే ఏడాది: ఏప్రిల్ 01)కుమారధారజి ఆలయానికి వాయువ్య దిశలోపాప వినాశనం వరకు బస్సులో, ఆపై 4 కి.మీ.లు. కాలినడకన ( ఫాల్గుణ మాసం పౌర్ణమినాడు తీర్థ ముక్కోటి నిర్వహిస్తారు.నిర్దేశిత సమయంలో అనుమతిస్తారు. (వచ్చే ఏడాది: మార్చి 3న)పాపవినాశనంతిరుమల నుంచి 8 కి.మీ.లు.ప్రైవేటు వాహనాలను ఉదయం నుంచి సాయంత్రం 5 వరకు అనుమతిస్తారు. ఆర్టీసీ బస్సు ఉంటుంది. నిత్యం సందర్శన

# గడివేముల మండలం కొర్రపోలూరు మార్గంలో వాలిన విద్యుత్తు స్తంభం



నంద్యాల పట్టణం, పాణ్యం **అక్టోబర్ 15 (మనసులో మాట)**: ఉమ్మడి జిల్లాలో విద్యుత్తు వ్యవస్థ అధ్వానంగా ఉంది. చాలా ప్రాంతాల్లో స్తంభాలు దెబ్బతిని కూలిపోయేలా ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. వీటిని సరిచేయడంలో విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా మరమ్మతులు చేసి మమ అనిపించేస్తున్నారు. ఫలితంగా జనం ప్రాణాలు కోల్పోతున్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల సమయంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోంది.ఎవరూ పట్టించుకోక..జిల్లాలో దశాబ్దాల కిందట ఏర్పాటుచేసిన విద్యుత్తు లైన్లు ఎక్కువగా ఉన్నాయి. కొలిమిగుండ్ల, జూపాడుబంగ్లా, పాములపాడు, డోన్, నందికొట్కూరు, కొత్తపల్లి, ప్యాపిలి, బనగానపల్లి తదితర మండలాల్లో ఏర్పాటుచేసిన విద్యుత్తు తీగలకు కాలం చెల్లింది. వీటిని ఎప్పటికప్పుడు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. నిధుల కొరత నేపథ్యంలో డిస్కంలు వీటిని ఏర్పాటు చేయలేకపోతున్నాయి. ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా ప్రాంతాల్లో స్తంభాలు ఒరిగిపోతున్నాయి. వీటిని సరిచేయడం.. లేకుంటే కొత్తవి ఏర్పాటుచేయాల్సి ఉంది. విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది వీటిపై దృష్టి సారించడం లేదు. పరిస్థితి ఇదీ గడివేముల మండలం కొర్రపోలూరు ప్రాంతంలో రహదారి పక్కన ఏర్పాటుచేసిన విద్యుత్తు స్తంభం ఒరిగిపోయింది. ఏడాదిగా ఇలానే ఉన్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గడివేముల మండలం కె.బొల్లవరం గ్రామానికి వెళ్లే మార్గంలో ఏర్పాటుచేసిన విద్యుత్తు నియంత్రిక, స్తంభాలు రెండూ ఒరిగి ప్రమాదకరంగా మారాయి. నియంత్రికను సరిచేయకుండా అలానే నడిపిస్తున్నారు. దీని ద్వారానే వ్యవసాయ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. ఏడాదికిపైగా ఇలానే నడిపిస్తుండటం గమనార్హం. గడివేముల, పాణ్యం, కొలిమిగుండ్ల, మిడుతూరు మండలాల్లో కొన్నిచోట్ల స్తంభాలకే ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చడంతో బరువు కారణంగా పక్కకు ఒరిగిపోతున్నాయి. నియంత్రికలు కాలిపోయిన సమయంలో వాటిని రైతులే మరమ్మతు కేంద్రాలకు తరలిస్తున్నారు.ప్రత్యామ్నాయ చర్యలేవీ..జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రుద్రవరం, మహానంది, వెలుగోడు, చాగలమర్రి, ఉయ్యాలవాడ, గడివేముల, శిరివెళ్ల, ఆత్మకూరు తదితర మండలాల్లోని పొలాల్లో పలుచోట్ల విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి తీగలు కిందకు వేలాడుతున్నాయి. గడివేముల నుంచి గని గ్రామం వరకు ఉన్న 33 కేవీ విద్యుత్తు లైను స్తంభాలు పదుల సంఖ్యలో వాలిపోయాయి. మూడేళ్ల కిందటే ఇవి ఒరిగిపోయినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. నెల రోజుల కిందట కురిసిన వర్షాలకు స్తంభాలు నేలకూలడంతో 24 గంటలపాటు మంచాలకట్ట, గని, ఎల్‌కేతండా, వైకే తండా, పైబోగుల తదితర గ్రామాలకు 24 గంటలపాటు విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. చిన్నపాటి సమస్య వచ్చినా గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఆగిపోతుండటంతో జనం నరకయాతన అనుభవిస్తున్నారు. పంపిణీ వ్యవస్థ నిర్వహణలో లోపాలు, మానవ తప్పిదాలతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
గురువారం 16 అక్టోబర్ 2025


# పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

**అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ..**

నల్గొండ **అక్టోబర్ 15 (మనసులో మాట)**బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సమస్యల పరిష్కారంపై ఇటీవల జిల్లా లోని పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖల మంత్రి ఆడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి హైద్రాబాద్ నుండి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు



సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది,ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్ ,మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఐరాస మానవ హక్కుల మండలికి ఏడోసారి ఎన్నికైన భారత్

**ఏకగ్రీవంగా సభ్యత్వాన్ని కైవసం చేసుకున్న ఇండియా**

**2026-28 కాలానికి కొనసాగనున్న సభ్యత్వం**



హైదరాబాద్ **అక్టోబర్ 15 (మనసులో మాట)** అంతర్జాతీయ వేదికపై భారత్ మరో కీలక దౌత్య విజయాన్ని సొంతం చేసుకుంది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి సభ్య దేశంగా ఏడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైంది. 2026-28 కాలానికి గాను ఈ పదవిలో భారత్ కొనసాగనుంది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ చారిత్రక విజయంపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి హరీశ్ పి. హర్షం వ్యక్తం చేశారు. "మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛల పరిరక్షణలో భారత్‌కు ఉన్న అచంచలమైన నిబద్ధతకు ఈ ఎన్నిక ఒక ప్రతీక" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా మద్దతు పలకడం ద్వారా భారత్‌పై ఉంచిన నమ్మకాన్ని ఇది తెలియజేస్తోందని అన్నారు. ఈ ఎన్నికల్లో మద్దతు తెలిపిన అన్ని సభ్య దేశాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ పదవీ కాలంలో మానవ హక్కుల పరిరక్షణ లక్ష్యాన్ని మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లడానికి భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ప్రోత్సాహం, పరిరక్షణతో పాటు, వాటి ఉల్లంఘనలపై సమీక్ష జరపడంలో మానవ హక్కుల మండలి అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విజయంతో అంతర్జాతీయ స్థాయిలో భారత్ తన నాయకత్వ పటిమను మరోసారి చాటుకుంది.

# మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం

**జయంతి సందర్భంగా ఘన నివాళి**


**జయంతి వేడుకలో పాల్గొని ప్రసంగించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**



పటాన్చెరు. **అక్టోబర్ 15 (మనసులో మాట)**దేశభక్తి, విజ్ఞానం, మరియు వినమ్రతకు ప్రతీక అయిన భారతరత్న డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, పటాన్‌చెరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో ఉన్న విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, బీఆర్ఎస్ నాయకులు, మరియు ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని, డాక్టర్ అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ డాక్టర్ కలాం కేవలం శాస్త్రవేత్త మాత్రమే కాదు, ఆయన దూరదృష్టి కలిగిన నాయకుడు. స్వప్నాలు కనండి, వాటిని సాధించడానికి కృషి చేయండి అని ఆయన చెప్పిన మాటలు ఈరోజు కూడా ప్రతి భారత యువకుడి హృదయంలో మార్మోగుతున్నాయి. ఆయన చూపిన మార్గం మనందరికీ శాశ్వత ప్రేరణ, అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక సేవకులు పాల్గొని డాక్టర్ కలాం గారి సేవలను స్మరించారు. విద్యార్థులు కలాం గారి జీవితం, సాంకేతిక అభివృద్ధి, యువతకు ఇచ్చిన ప్రేరణ పై ప్రసంగాలు చేశారు.

# బీజేపీ బలమైన రాజకీయ ప్రత్యర్థి

**బీజేపీ పనితీరుపై అసదుద్దీన్ ఒవైసీ**



హైదరాబాద్ **అక్టోబర్ 15 (మనసులో మాట)**తెలంగాణలో బీజేపీని 'బలమైన రాజకీయ ప్రత్యర్థి' అని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ అభివర్ణించారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ రానురాను సీట్లు ఎక్కువగా కైవసం చేసుకుంటుందని బిజెపి పార్టీని ఎదుర్కోవడం అంత ఆషామాషే విషయం కాదని ఆయన సెటైరికల్ గా మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆ పార్టీ, నేతలు కార్యకర్తలు రాత్రింబవళ్లు పని చేస్తారని ప్రశంసించారు. బీజేపీని ఓడించడం అంత సులువు కాదు. తాను అనుకున్న పనిని రెప్పపాటు కాలంలో చేయగలదు. ప్రతిపక్షాలు బీజేపీని ఎదుర్కొవాలంటే దాని ప్రతి కదలికపై అప్రమత్తంగా ఉండాలి" అని ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. అలాగే, బిహార్‌లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ 'ఓట్ చోరి' ఆరోపణలపై.. ఆయన తరపున మాట్లాడలేనని, కానీ బీజేపీలా పోరాట పటిమను చూపకపోతే ఆ పార్టీని ఓడించలేమని ఓవైసీ అన్నారు.

# రూ.3 కోట్ల ఆస్తిని ప్రభుత్వానికి దానం

**కొడుకు పట్టించుకోవడం లేదని చేసిన మాజీ ఎంపీపీ**

**ఆ స్థలంలో తన భార్య జ్ఞాపకార్థం**

**ఒక భవనం నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

హన్మకొండ జిల్లా **అక్టోబర్ 15 ( మనసులో మాట)**ఎల్కతుర్తి మండల కేంద్రంలో తన కొడుకు రంజిత్ రెడ్డి ఆస్తి లాక్కొని ఇంటి నుండి గెంటేశాడని, తన కూతురికి కట్నం కింద ఇచ్చిన భూమిని సైతం ఆక్రమించాడని ఆవేదన వ్యక్తం చేశారు మాజీ ఎంపీపీ గోలి శ్యామ్ సుందర్ రెడ్డి.
తన సొంత ఇంటిని, తన భార్య పేరిట ఉన్న భూమిని సైతం లాక్కున్నాడని, అదేంటని అడిగితే తనపైనే దాడి చేశాడని శ్యామ్ సుందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తనకున్న 6 ఎకరాల భూమిలో 3 ఎకరాలను ప్రభుత్వానికి ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు, హన్మకొండ కలెక్టర్ స్నేహ



శబరీష్‌కు తెలిపిన సదరు వ్యక్తి అభిప్రాయాన్ని తెలియజేశారు. ఆ స్థలంలో చనిపోయిన తన భార్య వసంత పేరిట ఒక భవనం నిర్మించాలని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన వారికి ఇది ఒక గుణపాఠం కావాలని శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు .

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

## కవిత సంచలన ప్రకటన



హైదరాబాద్, **అక్టోబర్ 15 (మనసులో మాట)** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. అది కరెక్ట్ కాదు...కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కుట్రతో బయటకు పంపారు...జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. ప్రభుత్వంపై విమర్శలు.. ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. రాజీనామాపై...'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యాత్ర పోస్టర్ విడుదల జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు

## అబ్దుల్ కలాం 95వ జయంతి వేడుకలు



మాచర్ల **అక్టోబర్ 15 (మనసులో మాట)** అబ్దుల్ కలాం 95వ జయంతి వేడుకలు మాచర్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. "అబ్దుల్ కలాం సేవాసమితి" మాచర్ల వారి పదవ వార్షికోత్సవం సందర్భంగా వ్యవస్థాపకులు షేక్ పాషావలి ఆధ్వర్యంలో "వి. వి. ఎన్ గార్డెన్స్"లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ , గురజాల మున్సిపల్ చైర్మన్ షేక్ బడేజాని, గౌరవ అతిథి మద్రాస్ విశ్వవిద్యాలయం మాజీ తెలుగు శాఖాధ్యక్షులు మాడభూషి సంపత్ కుమారు, పల్నాటి కవి డాక్టర్ బెజ్జంకి జగన్నాథాచార్యులు, గాదె రామకృష్ణ, మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి పిచ్చయ్య, ఓరుగంటి చెన్నకేశవరావు, షేక్ పాషావలి, సాంబేలు శాంతబాయి, మన్నెంపాండు రంగారావు చాకలి ఐలమ్మ సేవాసమితి వ్యవస్థాపకులు కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వి వి యన్ గార్డెన్స్ లో జయంతిసభ ఏర్పాటు చేశారు. సభలో గుర్రం జాషువ మనవడు సుషీల్ జాషువా,గౌరవ అతిథి మాడభూషి సంపత్ కుమార్, అబ్దుల్ కలాం జీవిత విశేషాలను వివరించారు. గాదే రామకృష్ణారావు విశ్రాంత డిప్యూటీ డి. ఇ. ఓ, కవి కరిముల్లా, మాచర్ల చైర్మన్ మదార్ సాహెబ్ తదితరులు ప్రసంగించారు. ప్రధానంగా "కడపనుంచి వచ్చిన 10/- రూపాల డాక్టర్ గా సోషల్ మీడియాలో ప్రచారమైన యంగ్ డైనమిక్ డాక్టర్ నూరి పారి తన ఉపన్యాసం సభ్యుల మధ్యలో పిల్లలవద్దకు వెళ్ళి ప్రసంగించటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోషల్ మీడియాలో చూచిన ఆమెను ప్రత్యేకంగా చూడటం అందరినీ ఆశ్చర్య పరచినది. పిల్లలను ఆకట్టుకునే విధంగా ఉపన్యశించారు. అనంతరం ప్రముఖులను సన్మానించి జ్ఞాపికలుబహూకరించారు. అతిథులందరికి చక్కని విదుభోజనం ఏర్పాటు చెశారు. ఎందరో విద్యార్థినీ విద్యార్థులు హాజరైనారు

# తెలంగాణకు ప్రాధాన్యత శుభపరిణామం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు**

**శ్రీశైలం అభివృద్ధి బోర్డు సభ్యులు**

**చిలివేరి కాశీనాథ్ కు సన్మానం**



షాద్ నగర్ **అక్టోబర్ 15** (మనసులో మాట) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక అభివృద్ధి పరంగా తెలంగాణ ప్రాంత నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో చేయూతను అందిస్తున్నారని ఆయా దేవాలయాల అభివృద్ధి సంక్షేమ బోర్డులకు సంబంధించి తెలంగాణ నాయకుల భాగస్వామ్యాన్ని కోరుతున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. శ్రీశైలం పవిత్ర పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగం బోర్డు సభ్యులుగా నూతనంగా తెలంగాణ ప్రాంతం నుండి ఎంపికైన చిలివేరి కాశీనాథ్ కు ఆయన సన్మానించారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి జానంపేట దేవాలయంలో ఆయనకు స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో సదుద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా తనకు మొట్టమొదట అవకాశం కల్పించారని ఆ తర్వాత తెలంగాణ ప్రాంతానికి చెందిన నర్సిరెడ్డిని కూడా టీటీడీ బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించినట్లు గుర్తు చేశారు. అలాగే సనత్ నగర్ టిడిపి మాజీ ఎమ్మెల్యే శ్రీపతి రాజేశ్వరరావు కుమారుడు బీసీ సెల్ నాయకులు శ్రీపతి సతీష్ కు కాణిపాకం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రెస్ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డికి శ్రీకాళహస్తీశ్వర బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించాలని గుర్తు చేశారు. తెలంగాణకు ఆధ్యాత్మికపరంగా సముచిత స్థానం లభించేలా ఇక్కడి నాయకులకు అవకాశాలు కల్పిస్తున్న నారా చంద్రబాబు నాయుడు అదే విధంగా యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రాంతాలు వేరైనా మన అంతరంగం ఒకటేనని రెండు ప్రాంతాలను సమదృష్టితో చూస్తూ నాయకులకు ఆధ్యాత్మికపరంగా కూడా ఆయా దేవాలయాల్లో సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పిస్తున్నందుకు ఆయన తెలుగుదేశం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం



హుస్నాబాద్**అక్టోబర్ 15 (మనసులో మాట)**: దేశ వ్యాప్తంగా భాజపాకి వ్యతిరేకంగా ఉన్న లక్షల ఓట్లను తొలిగించి ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అనభేరి చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పొన్నం పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ..“ ఓట్ల చోరీకి పాల్పడుతున్న అంశాన్ని రాహుల్ గాంధీ ఈ దేశ ప్రజల ముందు ఉంచారు. ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాల్సింది పోయి రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా విచారణకు ఆదేశించే పరిస్థితి వచ్చింది. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మన ఓటును తొలగించే ప్రయత్నం చేస్తుంది. హుస్నాబాద్ నియోజకవర్గంకి చెందిన ప్రజలంతా ఓటు చోరీపై సంతకాల సేకరణ చేయాలి" అని పొన్నం పిలుపునిచ్చారు.

## సర్వీస్ రహదారి.. అధ్వానంగా మారి



హైదరాబాద్: **అక్టోబర్ 15 (మనసులో మాట)**: అవుటర్‌పైకి ఎక్కడానికి దిగేందుకు సర్వీసు రహదారులే కీలకం. ఆయా రోడ్లు భారీ వర్షాలతో గుంతలు పడ్డాయి. వేగంతో వెళ్లేటప్పుడు చిన్న గుంత ఉన్నాసరే...అది ప్రమాదాలకు దారి తీస్తుంది..'నిర్వహణ వీరిదే..: అవుటర్ రింగ్ రోడ్డు నిర్వహణ బాధ్యతలు ఏడాది క్రితం ప్రభుత్వం ప్రైవేటు సంస్థకు ఇచ్చింది. ప్రధాన రహదారితోపాటు సర్వీసు రహదారులను ఆ సంస్థే చూడాలి. టోల్ వసూళ్లలో ఉన్నంత వేగం.. నిర్వహణలో కన్పించడం లేదు. ఎక్కడంటే..: నార్సింగి, గండిపేట్‌గేట్, ఆర్థిక జిల్లా, మైహెూం అవతార్ తదితర ప్రాంతాల్లో వరద పోటెత్తడంతో పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. వివిధ కారణాలతో రెండు వైపులా దాదాపు 14 ప్రాంతాల్లో అనుసంధానం జరగలేదు. లింకులు లేని చోట సమీపంలోని గ్రామీణ రహదారుల నుంచి వెళ్లి సర్వీసు రహదారులపైకి చేరుకొంటున్నారు. అక్కడ నుంచి అవుటర్ రింగ్‌రోడ్డుపైకి వెళ్తున్నారు. ఇక్కడ చెరువులు, ఇతర జలవనరులతోపాటు శంషాబాద్, ఘట్‌కేసర్, ఈదులనాగులపల్లి ప్రాంతాల్లో రైల్వే ట్రాక్‌లు అడ్డు వస్తున్నాయి. ఇక్కడ పై వంతెనలు నిర్మించాలి.

## హనుమంత వాహనంపై విహరించిన మలయప్ప స్వామి



నాచారం **అక్టోబర్ 15 (మనసులో మాట)**: : నాచారం హెచ్ఎంటీ నగర్‌లోని శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల్లో మలయప్ప స్వామి హనుమంత వాహనంపై శ్రీరామచంద్రుడి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళల కోలాటం, దాండియా, గోవింద నామ సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ఆర్. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శేషారెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణరాజ్, పాల్గొన్నారు.

# సర్కారు బడులకు 1.10 లక్షల రాత పుస్తకాలు



చౌటుప్పల**అక్టోబర్ 15 (మనసులో మాట)**:విద్యాభివృద్ధికి చేయూత' పేరుతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలిక పరిధి లింగోజీగూడెంలోని దివిస్ ల్యాబొరేటరీస్ యాజమాన్యం చౌటుప్పల్ మండల పరిధిలోని 60 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.70,18,834 విలువైన 1.10 లక్షల నోట్ బుక్స్, 7630 స్కూల్ బ్యాగులు పంపిణీ చేసింది. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో గురువారావు, పురపాలిక కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డిల చేతుల మీదుగా వీటిని విద్యార్థులకు అందజేశారు. విద్యతోనే జీవితాలు మారతాయనే నమ్మకంతో దివిస్ సీఎండీ దివి కె మురళి నిర్ణయం ప్రకారం ఏడేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి నీటి శుద్ధి యంత్రాలు, స్టీలు నీళ్ల సీసాలు, బల్లలు, డ్యూయల్ డెస్కులు, ప్రయోగశాల పరికరాలు, భవనాలు, విద్యార్థులకు రాత పుస్తకాలు, బ్యాగులు తదితరాలకు రూ.63.25 కోట్లు ఖర్చు చేశామని దివిస్ జీఎం పెండ్యాల సుధాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యాభివృద్ధికి దివిస్ అందిస్తున్న సహకారంతో విద్యార్థులకు మేలు జరుగుతున్నదని ఎంఈవో, పుర కమిషనర్, ప్రధానోపాధ్యాయులు హర్షం ప్రకటించారు. దివిస్ ప్రతినిధులు బి.కిషోర్‌కుమార్, బి.గోపి, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బిల్లుల భారం చదువులకు దూరం



వరంగల్ అక్టోబర్ 15 (మనసులో మాట): ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా ఎంపిక చేసిన విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్య అభ్యసించేందుకు అవకాశం ఉంది. అందుకోసం ఆయా పాఠశాలలు, తరగతుల వారీగా ఏడాదికి విద్యార్థులకయ్యే అన్ని ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అందులో భాగంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలు ఇతర విద్యా సామగ్రి అందించాల్సి ఉంటుంది. మూడేళ్లుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు విద్యార్థులను పాఠశాలలకు అనుమతించడం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువులకు ఆటంకం కలుగుతుందని, బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని మొరబెట్టుకున్నారు. జిల్లాలో రూ. 4.59 కోట్లు పెండింగ్ జిల్లాలో ఈ పథకం కింద మొత్తం 703 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అయిదు రెసిడెన్షియల్, మూడు సెమీ రెసిడెన్షియల్ ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. ప్రతి ఏడాది విద్యార్థుల ఫీజుల ఒకటో తరగతి నుంచి నాలుగో తరగతి వరకు ఏడాదికి రూ. 28 వేలు, అయిదు నుంచి పదో తరగతి వరకు రూ. 42 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. పథకంలో ఎంపికైన విద్యార్థులకు సంబంధించి మూడేళ్లుగా ప్రభుత్వం రూ. 4.59 కోట్లు చెల్లించాల్సి ఉంది. అందులో ఎస్సీ విద్యార్థులకు రూ. 2.92 కోట్లు, ఎస్టీ విద్యార్థులకు రూ. 1.67 కోట్లు చెల్లించాలి. డిప్యూటీ సీఎం సీరియస్! వివిధ అంశాలపై జిల్లా అధికారులతో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో బెస్ట్ అవైలబుల్ పథకం బిల్లుల జాప్యం కారణంగా.. విద్యార్థులను అనుమతించని పాఠశాల నిర్వాహకుల తీరుపై రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. బిల్లులతో సంబంధంలేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించాలని పాఠశాలల నిర్వాహకులకు సూచించారు. తొలి విడతలో 40శాతం పెండింగ్ బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం.

# కార్డొచ్చినా అందని సంక్షేమం

హుజూరాబాద్ అక్టోబర్ 15 (మనసులో మాట) కొత్త రేషన్ కార్డులు వచ్చినా.. వీటి ద్వారా సంక్షేమ పథకాలు అందక ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. నాలుగైదు నెలలు గడిచినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ ఆప్షన్ ఇవ్వలేదు. పురపాలికలు, మండల పరిషత్తు కార్యాలయాల్లో ప్రజాపాలన కేంద్రాలు లేక నేరుగా దరఖాస్తులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. సంక్షేమ పథకాల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. తమ చేతుల్లో ఏమీ లేదంటూ సమాధానమిస్తున్నారని రేషన్ లబ్ధిదారులు వాపోతున్నారు. నెలల తరబడి తప్పని ఎదురుచూపులు రేషన్ కార్డులనే ప్రామాణికంగా చేసుకొని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కానీ ఏళ్ల తరబడి రేషన్ కార్డులు లేక, సంక్షేమ పథకాలు అందక వేలాది మంది నిరుపేదలు నష్టపోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత నెల వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి 87,755 కొత్త రేషన్ కార్డులు మంజూరవగా 1,91,464 మంది సభ్యులు లబ్ధిదారులుగా నమోదయ్యారు. చాలా ఏళ్ల తర్వాత



వీరికి రేషన్ కార్డులు వచ్చినప్పటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించక కేవలం ఉచిత బియ్యం తీసుకోవడానికే పరిమితయ్యారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఏడాదిన్నర నుంచి దరఖాస్తులు స్వీకరించడం లేదు. ఫలితంగా నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించే వారికి గృహజ్యోతి, పింఛన్లు, రూ. 500లకే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందక తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. అర్హత కలిగిన వేలాది మంది ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నా.. ప్రభుత్వం మాత్రం దరఖాస్తులు స్వీకరించడానికి అవకాశమివ్వడం లేదు. మీసేవలో వెబ్ ఆప్షన్ ఇచ్చిన తర్వాతే దరఖాస్తు చేసుకోవాలని, అంతవరకు తామేమీ చేయలేమని అధికారులు చెబుతున్నారు.

# సీపీఆర్ చేద్దాం ప్రాణం పోద్దాం

ఆదిలాబాద్ అక్టోబర్ 15 (మనసులో మాట): ప్రస్తుత కాలంలో పిల్లల నుంచి వృద్ధుల వరకు గుండెపోటు సమస్య ఎదుర్కొంటున్నారు. వ్యాయామం లేకపోవటం, రోజువారీ ఆహారంలో తేడాలు, జంక్‌ఫుడ్ తినడంతో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి రక్త సరఫరాను అడ్డుకోవడంతో ఈ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్య శాఖ బాధితుల ప్రాణాలను రక్షించటానికి సీపీఆర్(కార్డియో పల్మనరీ రీసస్కిటేషన్)పై అవగాహన కార్యక్రమాలను సోమవారం నుంచి ప్రారంభించింది. సీపీఆర్ చేయటానికి వైద్యులే అవసరం లేదు.. అవగాహన ఉన్న వారెవరైనా చేయవచ్చని పేర్కొంటున్నారు. సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాలను ఈ నెల 17 వరకు నిర్వహించనున్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఒక్కసారిగా పడిపోతుంటాడు. గుండె పనిచేయకపోవటంతో ఇలా జరుగుతుంటుంది. దీన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు. గుండె స్తంభించిపోవడం.. లేదా హృదయ స్పందన ఆగిపోవడం.. కొందరికి నొప్పి రాకుండానే ఈ రకమైన గుండెపోటు వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యులు



చెబుతున్నారు. గుండెలోని ఏదైనా భాగంలో రక్త సరఫరా ఆగిపోతే గుండెపోటుగా వ్యవహరిస్తారు. ఇలాంటప్పుడు అవగాహన ఉన్న వారెవరైనా వెంటనే స్పందించి సీపీఆర్ చేస్తే పునర్జీవనం పోసే అవకాశాలు ఉంటాయి. నిమిషాల వ్యవధిలో నిర్దేశించిన ప్రకారం బాధితుడి ఛాతిపై రెండు అరచేతులు ఒకదానిపై ఒకటి ఉంచి హృదయ స్పందన తిరిగి ప్రారంభమయ్యేలా నొక్కుతూ ఉంటే బతికే అవకాశాలున్నాయి. ఈ విషయమై వైద్య శాఖ సోమవారం జిల్లాలోని పలు పీహెచ్‌సీల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. రోజుకు పది మంది..ఛాతిలో నొప్పి వస్తుందంటూ రిమ్స్ ఆసుపత్రికి ప్రతిరోజు దాదాపు పది మంది వస్తున్నారు. వైద్యులు ఈసీజీ తీసి నిర్ధారణ చేస్తుంటారు. కొందరికి గ్యాస్ వల్ల ఛాతిలో, కడుపులో ఇతర ప్రాంతాల్లోనూ నొప్పి వస్తుంటుంది. ఈసీజీలో తేడా ఉంటే ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ లేకపోవటంతో ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. జిల్లాలో కేవలం ప్రైవేటులో మాత్రమే ఒక కార్డియాలజిస్ట్ అందుబాటులో ఉన్నారు. ఎక్కడంటే..జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌లు, రద్దీ ప్రాంతాలు, మాల్స్, జిల్లా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు తదితర ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## 'వైద్యులుండరు..సేవలందవు'జిల్లాలో ఆరోగ్య కేంద్రాల దుస్థితి



మంచిర్యాల (మనసులో మాట) అక్టోబర్ 15: ఇది నూతన మండలం భీమారంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం. ఇటీవలే ఆర్భాటంగా మంత్రి ప్రారంభించారు. నిర్మాణ సమయంలో తరచూ పర్యవేక్షించిన అధికారులు సేవలు మొదలైన తర్వాత పట్టించుకోవడమే మరిచారు. ఈ పీహెచ్‌సీలో సిబ్బందిని నియమించలేదు. జిల్లాలోని ఒక్కో కేంద్రంనుంచి ఒక్కో విభాగానికి చెందిన సిబ్బందిని ఇక్కడికి కేటాయించి అరకొరగా సేవలందిస్తున్నారు. జిల్లాలో మొత్తం తొమ్మిది పీహెచ్‌సీలు 24గంటలు సేవలందిస్తున్నాయి. ఇక్కడ కనీసం ముగ్గురు అవసరం ఉంటుంది. కానీ ఈ తొమ్మిదింటిలో రెండు, మూడు తప్పితే మిగతా అన్ని కేంద్రాల్లో ఒక్కరితోనే నెట్టుకొస్తున్నారు. మారుమూల ప్రాంతాలైన కోటపల్లి, భీమిని, నెన్నెల, వేమనపల్లిలో ఒక్కరితోనే సరిపెట్టారు. రాత్రుల్లో అత్యవసర సేవలకు ఇక్కడికి రావాలంటే ఆలోచించాల్సిందే. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గ్రామీణప్రాంతాల్లో ప్రజారోగ్యం చూసే ఈ విభాగంలో సేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. ఈ శాఖకు శాశ్వత అధికారి లేకపోవడం ఒక లోటైతే.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో అరకొర వైద్యులే ఉండటం మరో సమస్యగా మారింది. 12 గంటలు, 24 గంటలు సేవలందించే ఆసుపత్రులకు తేడా లేకుండా పోయింది. అక్కడ.. ఇక్కడ ఒక్కొక్కరితోనే నెట్టుకొస్తున్నారు. ఫలితంగా మధ్యాహ్నం వరకే వైద్యుడు పరీక్షించి చికిత్స అందిస్తుండగా.. తర్వాత కిందిస్థాయి సిబ్బందే దిక్కవుతున్నారు. అంతంతమాత్రమే.. జిల్లాలో ప్రస్తుతం 29మంది వైద్యులు అందుబాటులో ఉండగా ఒకరు ప్రసూతి సెలవులో ఉన్నారు. మిగతా 28 మందిలో 12 గంటలు సేవలందించే జిల్లాలోని నాలుగు యూపీహెచ్‌సీల్లో ఇద్దరేసి చొప్పున ఎనిమిది మంది వైద్యులు (తాత్కాలిక పద్ధతి) సేవలందిస్తుండగా మిగతా 18 పీహెచ్‌సీల్లో (ఇందులో తొమ్మిది 24 గంటలు) కేవలం 20 మంది మాత్రమే ఉన్నారు. ఈ స్థాయిలో కొరత ఉంటే ప్రజలకు మెరుగైన వైద్యం ఎలా అందుతుందనేది ప్రశ్నార్థకమే. వీటికితోడు రాష్ట్ర, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలని, జిల్లా కార్యాలయాల్లో శిక్షణ, సమీక్షలంటూ ఆ కేంద్రాల వైద్యాధికారులను హాజరుకావాలని ఆదేశిస్తుండటంతో పీహెచ్‌సీల్లో వైద్య సేవలు కుంటుపడుతున్నాయి. స్టాఫ్‌నర్సులతోనే సరిపెడుతూ.. పీహెచ్‌సీల్లో రాత్రి సమయంలో వైద్యులే ఉండాల్సిన అవసరం లేదని, స్టాఫ్‌నర్సులే దాదాపు అన్ని రకాల సేవలందిస్తారని, దీంతో ఒక్కో కేంద్రంలో ఒక్కో వైద్యుడితోనే సరిపెడుతున్నట్లు ఆరోగ్యశాఖలో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ బాధితులకు అందించే చికిత్సలో ఏదైనా సమస్య వస్తే మాత్రం వైద్యుడు లేకుండా చికిత్స ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించడం మొదలుపెడతారని శాఖలోనే ఆరోపణలు వస్తున్నాయి.

# ప్రియుడితో భర్తను చంపించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి



నాగర్‌కర్నూలు,(మనసులో మాట) అక్టోబర్ 15: వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ఓ మహిళ.. ప్రియుడికి ఫోన్ చేసి తన భర్తను హత్య చేయించిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ డీఎస్పీ బి.శ్రీనివాసులు మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లాలోని శ్రీపురం గ్రామానికి చెందిన రాములు (35) ప్లంబర్‌గా పనిచేస్తూ.. భార్య మానస (35), ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తుండేవాడు. వీరి ఇంట్లో ఆరు నెలల క్రితం బంగారం చోరీ జరిగింది. ఎవరు దొంగిలించారో గుర్తించాలని నాగర్‌కర్నూల్ మండలం పెద్ద ముద్దునూరు గ్రామానికి చెందిన మంత్రగాడు సురేష్ గౌడ్ (27) వద్దకు వెళ్లారు. ఇక్కడే మానసకు సురేష్‌తో పరిచయం ఏర్పడింది. ఇది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయమై భార్యభర్తల నడుమ తరచూ గొడవలు జరిగేవి. అక్రమ సంబంధానికి భర్త అడ్డొస్తున్నాడని, అతడిని అంతమొందించాలని మానస తన ప్రియుడిని కోరింది. ఈనెల 8న ఆమె తన పుట్టింట్లో వివాహం ఉందని వెళ్లింది. ఇదే సమయంలో తన భర్తను హత్య చేస్తే అనుమానం రాదని ప్రియుడికి తెలిపింది. డెయిరీ ఫామ్ నిర్వహిస్తున్న సురేష్.. తన వద్ద పనిచేస్తున్న బాలపీరు, అతని బావమరిది హనుమంతులతో కిరాయి హత్యకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. చెరో రూ. 2.80 లక్షలు ఇస్తానని చెప్పాడు. దీంతో ముగ్గురూ కలిసి.. మద్యం తాగేందుకు రాములును పెద్ద ముద్దునూరుకు పిలిచారు. పథకం ప్రకారం అతడికి ఎక్కువ మద్యం తాగించి స్పృహ కోల్పోయేలా చేశారు. అనంతరం నోరు, ముక్కుకి ప్లాస్టర్ వేసి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చారు. ఆ తర్వాత ఒంటిపై గాయాలు చేసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్టు చిత్రీకరించారు. రోడ్డు పక్కన పడి ఉన్న రాములు మృతదేహాన్ని చూసిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. ఘటనా స్థలిని పరిశీలించిన రాములు . మానస- సురేష్ మధ్య అక్రమ సంబంధం ఉందని, కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, వారే హత్య చేసి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సురేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. దీంతో ప్రియుడు సురేష్ గౌడ్, బాలపీరు, హనుమంతు, మానసలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# త్వరలో సర్కారు విద్యార్థులకు స్నాక్స్



ధన్వాడ అక్టోబర్ 15 (మనసులో మాట)ప్రభుత్వ నిర్ణయం సర్కారు పాఠశాలల రూపురేఖలను మరింత మార్చనున్నాయి. ఇప్పటికే మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్న ప్రభుత్వం పదో విద్యార్థులకు నవంబరు నుంచే స్నాక్స్ ఇవ్వబోతోంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అందరు విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు చర్యలు చేపట్టనుంది. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం సహజం. సాయంత్రం ఇళ్లకు వెళ్లడానికి ఆలస్యం అవుతుందన్న ఉద్దేశంతో సాయంత్రం పూట వీరికి స్నాక్స్ ఇస్తున్నారు. వీటిని సంక్రాంతి తర్వాత మొదలుపెట్టి సుమారు 40 రోజులపాటు కొనసాగిస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబరు ఒకటో తేదీ నుంచి అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ఆర్థికంగా ప్రభుత్వానికి భారమైనా విద్యార్థులకు ఉపయుక్తం కానుంది. ఈ ఏడాది ఇప్పటికే ప్రత్యేక తరగతులు మొదలయ్యాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొత్తం 596 ఉన్నత పాఠశాలలు ఉండగా సుమారు 40 నుంచి 45 వేల మంది పదో తరగతి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. నవ్వులపాలు కాకూడదంటే..అల్పాహారం అమలుకు ఇంకా సమయం ఉండటంతో ప్రభుత్వం ఇప్పటి నుంచే పక్కాగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీలకు నెలనెలా బిల్లులు రావడం లేదు. గౌరవ వేతనం సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు. నిర్వాహకులు గట్టిగా నిలదీయలేకపోతున్నారు. ఒక వేళ అల్పాహారం పథకం మొదలైతే ఏజెన్సీ నిర్వాహకులు ఉదయం 7 గంటలలోపే పాఠశాలలకు రావాల్సి ఉంటుంది. వారికి అదనపు వేతనం అందజేయాలి. ఇవేమి పట్టించుకోకుండా మొదలుపెడితే నవ్వులపాలు కాక తప్పదని ఉమ్మడి జిల్లావాసులు అభిప్రాయపడుతున్నారు. అల్పాహారం.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 3,215. వీటిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య 3 లక్షలు. ప్రధానంగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు గ్రామాలకు దూరంగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు ఉదయం 7 గంటలకే ఇళ్ల నుంచి బయలుదేరాల్సి వస్తుంది. పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు కావడం, తల్లిదండ్రులు కాయకష్టం చేయాల్సి వస్తుండటం తదితర కారణాలతో అంతలోపు ఇళ్ల వద్ద అల్పాహారం సిద్ధం చేయడం అసాధ్యంగా మారుతోంది. దీంతో చాలా మంది పిల్లలు ఏం తినకుండానే పాఠశాలలకు వస్తుంటారు. ఇక్కడ మధ్యాహ్న భోజనం ఒంటి గంటకు పెడతారు. ఖాళీ కడుపులతో విద్యార్థులు బోధనపై దృష్టిసారించలేకపోతున్నారు. వీటన్నింటి ప్రభావం వార్షిక పరీక్షలపై పడుతోంది. దీంతో ప్రభుత్వం ఉదయం పూట అల్పాహారం అందించాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది ఖాయంగా అందజేస్తామని విద్యాశాఖ చెబుతోంది.

# ఇదేం పద్ధతి



హైదరాబాద్ (మనసులో మాట) అక్టోబర్ 15:జువెనైల్ హోంలో చిన్నారులను కంటికి రెప్పలా కాపాడాల్సిన సంరక్షకుడే కామాంధుడిగా మారాడు. హైదరాబాద్ నగరంలోని సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని ప్రభుత్వ వీధి బాలురగృహంలో ఆరుగురు బాలురపై లైంగిక దాడి చేశాడు. అభం శుభం తెలియని బాలురపై అసహజరీతిలో తరచూ వేధింపులకు పాల్పడిన ఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. బాలుడిపై లైంగిక వేధింపుల ఘటన బాధిత విద్యార్థిని మానసికంగా కుంగదీయగా.. పోలీసు కేసు, అవమాన భారం సదరు ఉపాధ్యాయుడిని ఆత్మహత్యకు పురిగొలిపింది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలోని ఓ పాఠశాలలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది విద్యార్థులపై లైంగిక వేధింపులు కేవలం బాధితుల వ్యక్తిగత జీవితాలను మాత్రమే కాదు.. గురుశిష్యుల పవిత్ర బంధం వలాలను పెకిలించి యావత్ విద్యావ్యవస్థ విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇలాంటి వేధింపులను అరికట్టడంలో విద్యాసంస్థల నిర్వాహకులు విఫలమైతే పాఠశాలలు, వసతిగృహాలపై విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతారు. ప్రశ్నార్థకంలో ఉపాధ్యాయ వృత్తి..కొంతమంది కీచక ఉపాధ్యాయుల చర్యల వల్ల ఉపాధ్యాయ వృత్తికే మచ్చపడుతోంది. తల్లిదండ్రులు, విద్యార్థులు.. టీచర్లను అనుమానంగా చూసే పరిస్థితి ఏర్పడుతోంది. భవిష్యత్తులో నిందపడుతుందనే భయంతో.. మంచి ఉపాధ్యాయులు సైతం విద్యార్థులతో వ్యక్తిగత సమస్యలు, మానసిక వికాసం గురించి మాట్లాడటానికి సంకోచిస్తారు. ఇది గురుశిష్యుల మధ్య ఆరోగ్యకరమైన బంధాన్ని అడ్డుకుంటుంది. పోలీసు కేసులు, ఆరోపణలతో తమ పరువుకు భంగం కలిగిందని భావిస్తారు. మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యలకూ వెనుకాడరు. విద్యార్థులపై మానసిక ప్రభావం.. పాఠశాలలు, వసతిగృహాలు సురక్షిత ప్రాంతాలు కాదనే భావన విద్యార్థుల్లో దీర్ఘకాలిక భయాన్ని సృష్టిస్తుంది. గురువులను ఆదర్శంగా, రక్షకులుగా భావించాల్సిన పిల్లలు వారిపై నమ్మకాన్ని కోల్పోతారు. బాధిత విద్యార్థులు తీవ్రమైన మానసిక ఆందోళన, కుంగుబాటు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలతో బాధపడతారు. చదువుపై దృష్టిసారించలేరు. ఈ ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుంది. వీటిపై దృష్టిసారిస్తేనే..లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం(పోక్సో) గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ఈ చట్టం కింద శిక్షలు కఠినంగా ఉంటాయనే విషయం తెలియాలి. వేధింపులకు పాల్పడే ఉపాధ్యాయులపై తక్షణం శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదుచేయాలి. విద్యార్థులు ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి. బాలల హెల్ప్‌లైన్ నంబర్-1098తో కూడిన ఫ్లెక్సీలను విద్యాసంస్థల్లో ఏర్పాటుచేయాలి. వ్యక్తిగత భద్రత విద్యను పాఠశాలల్లో తప్పనిసరి చేయాలి. పిల్లలు ఏవిషయమైనా తల్లిదండ్రులతో చెప్పుకొనే వాతావరణం కల్పించాలి. పిల్లల అసాధారణ ప్రవర్తన గమనించి వారికి కలుగుతున్న ఇబ్బందులను తెలుసుకోవాలి. ఉన్నతమైన వృత్తిలో ఉన్నామనే విషయాన్ని ప్రతి ఉపాధ్యాయుడు గుర్తించాలి.

# తక్షణం స్పందిస్తే.. ప్రాణాలను నిలబెట్టినట్టే

ఖమ్మం, (మనసులో మాట) అక్టోబర్ 15:గుండె ఆగిపోయిన వెంటనే బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) విధానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. పీహెచ్‌సీల పరిధిలోని విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల్లో శుక్రవారం వరకు ఈ కార్యక్రమం నిర్వహించనుంది. సీపీఆర్ వల్ల ప్రయోజనాలు వివిధ రకాల కారణాలతో గుండె ఆగిపోయిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించేలోపు లేదా వైద్యసహాయం అందేలోపు సీపీఆర్ చేయటం ఎంతో అవసరం. తద్వారా మెదడు, ఇతర ముఖ్య అవయవాలకు ఆక్సిజన్ కలిగిన రక్తం తాత్కాలికంగా సరఫరా అవుతుంది. దీనివల్ల మెదడు దెబ్బతినకుండా ఉంటుంది. తక్షణమే సీపీఆర్ చేయటం వల్ల బాధితులను ప్రాణహాని నుంచి కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల వయస్సుతో నిమిత్తం లేకుండా అనేకమంది గుండెపోటుకు గురవుతున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు సీపీఆర్ విధానంపై శిక్షణ ఇవ్వాలని ఆరోగ్యశాఖ నిర్ణయించింది. నైపుణ్యం కలిగిన వైద్యబృందంతో మాన్‌క్విన్స్, వీడియో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించనుంది. ప్రాథమిక చికిత్సలపై అవగాహన తప్పనిసరిఅత్యవసర సమయాల్లో ప్రజలకు ప్రాథమిక చికిత్సలపై అవగాహన తప్పనిసరి. సీపీఆర్ వంటి ప్రాణాలను రక్షించే నైపుణ్యాలపై అవగాహన కలిగిన పౌరులు ఆయా సందర్భాల్లో ధైర్యంగా స్పందించి బాధితులకు సహాయం చేయాలన్నదే ఆరోగ్యశాఖ ఉద్దేశం. గుండెపోటు వంటి ఆకస్మిక ఆరోగ్య సమస్యల వల్ల సంభవించే మరణాలను తగ్గించేందుకు సీపీఆర్ కీలకంగా పనిచేస్తుంది.

## హనుమంత వాహనంపై విహరించిన మలయప్ప స్వామి

నాచారం, (మనసులో మాట) అక్టోబర్ 15: నాచారం హెచ్ఎంటీ నగర్‌లోని శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల్లో మలయప్ప స్వామి హనుమంత వాహనంపై శ్రీరామచంద్రుడి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళల కోలాటం, దాండియా, గోవింద నామ సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ఆర్. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శేషారెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణరాజ్, పాల్గొన్నారు.

# ఎల్ఐసీ నుంచి 2 కొత్త స్కీమ్స్.. ఈ పాలసీ మహిళలకు మాత్రమే

ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రెండు కొత్త పాలసీలను లాంచ్ చేసింది. జన సురక్ష (ప్లాన్ 880), బీమా లక్ష్మి (ప్లాన్ 881) పేరుతో రెండు ప్లాన్లను తీసుకొచ్చింది. అక్టోబర్ 15 నుంచి ఈ రెండు పాలసీలు కొనుగోలుకు అందుబాటులో ఉంటాయి. తక్కువ ఆదాయం ఉన్న వారి కోసం 'జన సురక్ష'ను తీసుకురాగా.. 'బీమా లక్ష్మి' కేవలం మహిళల కోసం ఉద్దేశించినది.

జన సురక్ష అందరికీ బీమా కల్పించాలన్న ఉద్దేశంతో తక్కువ ధరలో జన సురక్ష ప్లాన్‌ను ఎల్ఐసీ తీసుకొచ్చింది. ఇది నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్. అంటే ఇది మార్కెట్‌కు అనుసంధానమై ఉండదు. బోనస్ చెల్లింపులూ ఉండవు. తక్కువ ప్రీమియం చెల్లింపులు ఉండడం ఈ స్కీమ్ ప్రత్యేకత. 18-55 ఏళ్ల వయసున్నవారు ఎవరైనా ఈ ప్లాన్ ఎంచుకోవచ్చు. 12-20 ఏళ్లు పాలసీ కాలవ్యవధి ఉంటుంది. కనీస బీమా హామీ మొత్తం రూ.లక్ష కాగా.. గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు ఎంచుకోవచ్చు.పాలసీ వ్యవధిని 12-20 ఏళ్ల మధ్య ఎంచుకోవచ్చు. ఎంచుకున్న పాలసీ వ్యవధిని బట్టి ఐదేళ్లు తక్కువగా ప్రీమియం చెల్లింపు ఉంటుంది. అంటే 12 ఏళ్లు ఎంచుకుంటే 7 ఏళ్ల పాటు ప్రీమియం చెల్లించాలన్నమాట. వార్షిక ప్రీమియంపై 4 శాతం చొప్పున గ్యారంటీడ్ అడిషన్స్ చెల్లిస్తారు.మెచ్యూరిటీ సమయంలో హామీ మొత్తంతో పాటుం గ్యారెంటీడ్ అడిషన్‌ను చెల్లిస్తారు. పాలసీ కాలవ్యవధిలో పాలసీదారుడికి ఏదైనా జరిగినా హామీ మొత్తాన్ని చెల్లిస్తారు.నెలకోసారి, త్రైమాసికానికి, ఆరు నెలలు, ఏడాది.. మీ వీలును బట్టి ప్రీమియం చెల్లింపు వ్యవధిని ఎంచుకోవచ్చు. ఈ పాలసీపై రుణ సదుపాయం కూడా ఉంది. రైడర్ల కూడా ఎంపిక చేసుకోవచ్చు. బీమా లక్ష్మి మహిళలకు బీమా సదుపాయం కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో తీసుకొచ్చిన పాలసీ ఇది. ఇందులో బీమాం పొదుపు కలగలిపి ఉంటుంది. ఇది కూడా నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ స్కీమ్. అంటే మార్కెట్




ఒడుదొడుకులతో సంబంధం లేదు. పైగా బోనస్ చెల్లింపులు ఉండవు. ఇందులో మూడు రకాల ఆప్షన్‌లు ఉంటాయి. మీరు ఎంచుకున్న ఆప్షన్ బట్టి హామీ మొత్తాన్ని విడతల వారీగా పొందొచ్చు. పాలసీ వ్యవధి 25 సంవత్సరాలు 7 నుంచి 15 ఏళ్ల వరకు చెల్లింపుల వ్యవధిని ఎంచుకోవచ్చు. పాలసీ తీసుకోవడానికి కనీస వయసు 18 ఏళ్లు కాగా.. గరిష్ఠ వయసును 50 ఏళ్లుగా నిర్ణయించారు. కనీస బీమా హామీ మొత్తం రూ.2 లక్షలు. గరిష్ఠ మొత్తంపై పరిమితి లేదు.ఆప్షన్ పాలసీ చెల్లింపు వ్యవధి పూర్తయ్యాక 50 శాతం మొత్తాన్ని వెనక్కి ఇస్తారు. ఆప్షన్ ప్రతి 2 ఏళ్లకు హామీ మొత్తంలో 7.5 శాతం చొప్పున మొత్తం 12 సార్లు చెల్లిస్తారు. ఆప్షన్ ప్రతి నాలుగేళ్లకు హామీ మొత్తంలో 15 శాతం చొప్పున మొత్తం 6 సార్లు వెనక్కి తీసుకోవచ్చు. పాలసీ కొనుగోలు సమయంలోనే మీ అవసరాలకు అనుగుణంగా ఆప్షన్లు చెల్లింపుపై గ్యారెంటీడ్ అడిషన్‌ను చేరుస్తారు. మెచ్యూరిటీ సమయంలో బీమా హామీ మొత్తం గ్యారెంటీడ్ అడిషన్‌ను చెల్లిస్తారు. పాలసీ చెల్లుబాటులో ఉన్నప్పుడు పాలసీదారుడికి ఏదైనా జరిగితే వార్షిక ప్రీమియానికి 10 రెట్లు లేదా బీమా హామీ మొత్తంలో ఏది ఎక్కువైతే అది చెల్లిస్తారు. నెలకోసారి, త్రైమాసికానికి, ఆరు నెలలు, ఏడాది.. మీ వీలును బట్టి ప్రీమియం చెల్లింపు వ్యవధిని ఎంచుకోవచ్చు. యాక్సిడెంటల్ డెత్ డిజెబిలిటీ రైడర్, న్యూ టర్మ్ అష్యూరెన్స్ రైడర్, ఫీమేల్ క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్ వంటి రైడర్లు జోడించుకోవచ్చు.

# ఎనర్జీ స్టోరేజ్ రంగంలోకి ఓలా ఎంట్రీ




ప్రముఖ విద్యుత్తు వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. ఈ మార్కెట్ 2030 నాటికి 30 బిలియన్ డాలర్లు దాటే అవకాశం ఉందని అంచనా. ఈ నేపథ్యంలో ఈ కీలక అంశంపై అక్టోబర్ 17న భారీ ప్రకటన చేయడంపై సంకేతాలిచ్చేలా ఓలా ఎలక్ట్రిక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవీశ్ అగర్వాల్ తాజాగా పోస్టు పెట్టారు. దీంతో ఆ సంస్థ నూతన రంగంలోకి ప్రవేశించనుందనే వార్తలు జోరందుకున్నాయి.భారత్‌లో విద్యుత్ రంగం యుటిలిటీ నుంచి డీప్‌టెక్ దిశగా మారుతోందని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో సంస్థ తన ప్రధాన ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారానికి మించి విస్తరిస్తోందనే సంకేతాలు కనబడుతున్నాయి. గృహాలు, వ్యాపారాల కోసం ఓలా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ తయారు చేయొచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇందుకోసం తమిళనాడులోని ఫ్యాక్టరీలో తయారవుతున్న 4,680 భారత్ సెల్ టెక్నాలజీని ఉపయోగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం బ్యాటరీ విక్రయాల విభాగంలో డిమాండ్ పెరుగుతున్నందున కంపెనీ తీసుకొనే ఈ నిర్ణయం సమయోచితమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ రంగంలోకి ప్రవేశిస్తే ఓలాకి ఉన్న మౌలిక సదుపాయాల వల్ల ఇతర కంపెనీలతో పోలిస్తే తక్కువ పెట్టుబడితో వేగంగా అభివృద్ధి చెందవచ్చని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇంధన నిల్వ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున ముందుగా అడుగుపెట్టే కంపెనీలకు ఇది పెద్ద అవకాశం కానుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఉద్యోగ వెలుగులు



హైదరాబాద్: దేశంలో ఉద్యోగ విపణిలో మంచి అవకాశాలు రాబోతున్నాయి. ముఖ్యంగా ఇ-కామర్స్, లాజిస్టిక్స్, రిటెయిల్, ఆటోమోటివ్, వినియోగ రంగం, విద్యుత్ వాహన (ఈవీ) రంగాలు ఇందుకు కీలకంగా మారనున్నాయి. కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా, రెండు, మూడో శ్రేణి నగరాల్లోనూ ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ప్రస్తుత ఆర్థిక సంవత్సర ద్వితీయార్ధంపై టీమ్‌లీజ్ సర్వీసెస్ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. అక్టోబరు-మార్చి మధ్య నికర ఉపాధి వృద్ధి 4.4 శాతంగా నమోదయ్యే అవకాశం ఉంది. రంగాల వారీగా: ఇ-కామర్స్, టెక్ స్టార్టప్‌లలో ఉద్యోగాలు 11.3% పెరుగుతాయని నివేదిక పేర్కొంది. లాజిస్టిక్స్‌లో 10.8%, రిటెయిల్‌లో 8.1% ఉద్యోగాలు అధికంగా రావచ్చు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ), ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం (ఈఎంపీఎస్) వంటివి ఆటోమోటివ్, ఎఫ్ఎంసీజీ, ఈవీ రంగాల్లో ఉద్యోగాల వృద్ధికి ఊతమిస్తున్నాయి సర్వేలో పాల్గొన్న 56% సంస్థలు సిబ్బందిని పెంచుకోవాలని, 27% కంపెనీలు ప్రస్తుత సిబ్బందిని కొనసాగించాలని అనుకుంటున్నాయి. 17% సంస్థలు మాత్రం ఉద్యోగులను తగ్గించుకునే ఆస్కారం ఉందని అంచనా వేస్తున్నాయి నియామకాల విషయంలో పెద్ద కార్పొరేట్ సంస్థలు ముందున్నాయి. చిన్న సంస్థలు సామర్థ్యం, రాబడిపై దృష్టి సారిస్తూ ఆచితూచి అడుగులు వేస్తున్నాయిఈ నైపుణ్యాలుంటేనేఅభ్యర్థులను ఎంచుకునేందుకు సంస్థలు వారికున్న కీలక నైపుణ్యాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. కమ్యూనికేషన్, ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, క్రిటికల్ థింకింగ్ వంటి నైపుణ్యాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని టీమ్‌లీజ్ సర్వీసెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎ బాలసుబ్రమణియన్ పేర్కొన్నారు. 61% కంపెనీలు ప్రాథమిక స్థాయి ఉద్యోగాల కోసం పనితీరు ఆధారిత ఎంపిక పద్ధతులను అనుసరిస్తున్నాయి. దీనివల్ల ప్రస్తుత అవసరాలు తీరడమే కాకుండా, భవిష్యత్తుకు తగ్గట్లుగా వారిని తీర్చిదిద్దుకునేందుకు వీలవుతుందని భావిస్తున్నాయని తెలిపారుకీలకంగా హైదరాబాదఐటీకి కీలకంగా మారిన హైదరాబాద్ కొత్త ఉద్యోగాల పరంగా ఎంతో కీలకం కానుంది. ఇక్కడ దాదాపు 56.7% సంస్థలు కొత్తగా ఉద్యోగులను తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని టీమ్‌లీజ్ తెలిపింది. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటా సెంటర్లు, బీఎఫ్ఎస్ఐ, ఫార్మా టెక్ కంపెనీలు ఉద్యోగులను తీసుకోవాలని అనుకుంటున్నాయి.

# క్రెడిట్ కార్డ్ పరిమితిని ఎలా పెంచుకోవాలి




ప్రస్తుతం చాలా మంది తమ ఖర్చులకు క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. అయితే, ఈ కార్డులకు ఒక పరిమితి ఉంటుంది. కాబట్టి, క్రెడిట్ కార్డును ఉపయోగించే వారు తప్పనిసరిగా క్రెడిట్ పరిమితి అంటే ఏంటీ, దాన్ని ఎలా పెంచుకోవాలో తెలుసుకోవాలి. మొదటిసారి కార్డు కోసం దరఖాస్తు చేసినప్పుడు తగిన అవగాహన లేక చాలా మంది తక్కువ క్రెడిట్ పరిమితి ఉన్న కార్డును ఎంచుకుంటారు. తర్వాత, క్రెడిట్ కార్డ్ వినియోగదారులు తమ క్రెడిట్ పరిమితి చాలా తక్కువగా ఉందని భావిస్తుంటారు. దాన్ని ఎలా పెంచుకోవాలో తెలియక ఇబ్బంది పడుతుంటారు. కానీ, క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుకోవడానికి కొన్ని చిట్కాలున్నాయి. అవేంటో తెలుసుకుందాంక్రెడిట్ పరిమితిక్రెడిట్ కార్డు పరిమితి పెంచుకునే ముందు అసలు క్రెడిట్ పరిమితి అంటే ఏంటో తెలుసుకోవాలి. పేరులో ఉన్నట్టుగానే, ఇది క్రెడిట్ కార్డ్ సంస్థ ఒక నిర్దిష్ట కార్డుపై నిర్ణయించిన వినియోగ పరిమితి. మరో మాటలో చెప్పాలంటే, మీరు క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించి ఖర్చు చేయగల గరిష్ఠ మొత్తం ఇది. ఉదాహరణకు, మీ బ్యాంక్ లేదా క్రెడిట్ కార్డ్ సంస్థ క్రెడిట్ కార్డ్‌పై రూ.1 లక్ష పరిమితిని నిర్ణయించినట్లయితే, మీరు ఆ మొత్తం వరకు గరిష్ఠంగా కొనుగోలు/వినియోగం చేయొచ్చు. అంతకు మించి ఏవైనా లావాదేవీలు చేయడానికి కార్డును ఉపయోగించలేరు. మీరు ఉపయోగించే క్రెడిట్ కార్డ్ రకం, మీ అర్హతను బట్టి క్రెడిట్ పరిమితి మారుతుంది. అయితే, క్రెడిట్ పరిమితి రూ.1 లక్ష ఉందని దాన్ని కూడా పూర్తిగా వినియోగించలేరు. పూర్తి క్రెడిట్ పరిమితిలో 30% లోపు ఉపయోగించుకుంటేనే మేలు. అటువంటప్పుడు మీరు రూ.30 వేలకు మించి కార్డు పరిమితిని ఉపయోగించకూడదు. అందుచేత, ప్రతీ కార్డు వినియోగదారుడు క్రెడిట్ పరిమితిని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. దాన్ని ఎలా పెంచుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.పరిమితి పెంచుకోవడం క్రెడిట్ పరిమితి మీ క్రెడిట్ స్కోర్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మీరు దానిపై ఎక్కువ శ్రద్ధ చూపాలి. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుకోవడానికి ఇది చాలా కీలకం. మీరు నెలవారీ వాయిదాలను చెల్లించడంలో ఎప్పుడూ డిఫాల్ట్ చేయకపోతే, అధిక క్రెడిట్ పరిమితిని పొందడం సులభమే. మీరు మొదట క్రెడిట్ కార్డును ఉపయోగించి, వచ్చిన బిల్లులను సకాలంలో చెల్లించడం ద్వారా మీ క్రెడిట్ స్కోరును మెరుగుపరచుకోవచ్చు. మీరు సాధ్యమైనన్ని బిల్లులను చెల్లించడానికి కార్డును ఉపయోగించడం మేలు. దీనివల్ల మీరు కార్డును తరచుగా ఉపయోగిస్తున్నారని, అధిక పరిమితి అవసరమని క్రెడిట్ కార్డ్ బ్యూరోకు తెలిపి, పరిమితిని పెంచమని కోరడానికి అవకాశం ఉంటుంది.క్రెడిట్ కార్డు వినియోగదారులు సకాలంలో బకాయిలను చెల్లించడంతో పాటు మరిన్ని జాగ్రత్తలు తీసుకుని కార్డు పరిమితిని పెంచుకోవడానికి తమ వంతు కృషి చేయాలి. క్రెడిట్ యుటిలైజేషన్ నిష్పత్తి, కార్డు గరిష్ఠ పరిమితిలో మీరు ఉపయోగిస్తున్న మొత్తం. ఈ నిష్పత్తి 30% కంటే తక్కువగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని వల్ల కొన్ని ఉపయోగాలున్నాయి. మొదటిది..తక్కువ ఖర్చు చేస్తారు కాబట్టి, బకాయిలను తేలికగానే చెల్లించేయొచ్చు. రెండవది..తక్కువ క్రెడిట్ వినియోగ నిష్పత్తి క్రెడిట్ కార్డ్ సంస్థకు మీ బాధ్యతాయుతమైన ఖర్చులను సూచిస్తుంది. మూడవది..%జఖ=% క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే అంశాలలో ఒకటి. తక్కువ క్రెడిట్ వినియోగ నిష్పత్తి మీ క్రెడిట్ స్కోర్‌ను నెమ్మదిగా పెంచుతుంది. అంటే, మీరు అధిక క్రెడిట్ పరిమితిని పొందడానికి ఇది పరోక్షంగా సహాయపడుతున్నట్టే.ఆదాయం పెరుగుదల క్రెడిట్ కార్డ్ సంస్థలు క్రెడిట్ పరిమితిని నిర్ణయించేటప్పుడు పరిగణించే మరో ముఖ్యమైన అంశం మీ సంపాదనా సామర్థ్యం. అలాగే, మీరు బకాయిలను సకాలంలో తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. కాబట్టి, మీ జీతంలో పెరుగుదలను పొందినా లేదా మీ ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గుర్తించినా, దానికి సంబంధించిన రుజువులను క్రెడిట్ కార్డు సంస్థకు సమర్పించి క్రెడిట్ పరిమితిని పెంచమని కోరవచ్చు. మీరు క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపుదల కోసం అభ్యర్థించినప్పుడు, క్రెడిట్ కార్డు సంస్థలు మీకు ప్రస్తుత రుణాలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటాయి. ఇందులో గృహ రుణ లు, ఇతర క్రెడిట్ కార్డ్ బిల్లులు, వ్యక్తిగత రుణం మొదలైనవి ఉంటాయి. మీకు చాలా రుణాలు ఉంటే, క్రెడిట్ పరిమితిని పెంచమని అడిగే ముందు మీకున్న అదనపు ఆదాయంతో బకాయిలను తగ్గించుకోవడం మేలు. ప్రతి నెలా మీరు చెల్లించే స్థిర బకాయిలను కొంతవరకు తగ్గించుకోవచ్చు లేదా పూర్తిగా చెల్లించేయొచ్చు.మరొక కార్డు క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుకోవడానికి సులభమైన మరొక మార్గం ఏంటంటే..మీ ప్రస్తుత కార్డు కంటే ఎక్కువ క్రెడిట్ పరిమితి ఉన్న మరొక కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం. మీరు బకాయి చెల్లింపుల విషయంలో క్రమశిక్షణ కలిగి ఉంటే, మీరు సులభంగా అధిక క్రెడిట్ పరిమితితో ఇంకొక కార్డును పొందుతారు. మీ వద్ద రెండు కార్డులు ఉన్నందున, ఖర్చులను కూడా రెండింటితో చేయొచ్చు. దీనివల్ల అదుపులో ఉంటుంది. ఇంకా క్రెడిట్ స్కోరు కూడా ఎప్పుడూ మెరుగైన స్థితిలో కొనసాగుతుంది. దీనివల్ల భవిష్యత్తులో రుణాలు కూడా సులభంగా పొందే అవకాశం ఉంటుంది.

# మోటార్ బీమా ప్రీమియంపై ప్రభావం చూపే అంశాలు తగ్గించుకునే చిట్కాలు

ప్రస్తుత కాలంలో ప్రతి వాహనదారుడికి మోటార్ బీమా తప్పనిసరి. ఇది కేవలం నిబంధనల ప్రకారం మాత్రమే కాదు, ఆర్థిక రక్షణ కోసం కూడా అవసరం. కానీ, మోటార్ బీమా ప్రీమియం ఎంతో మందికి భారంగా అనిపిస్తుంది. ఈ కథనంలో మీ బీమా ప్రీమియాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాలను తెలుసుకోవడంతో పాటు దాన్ని ఎలా తగ్గించుకోవచ్చో చూద్దాం.మోటార్ బీమా ప్రీమియంపై ప్రభావం చూపే అంశాలు..వాహన రకం, మోడల్‌మీ వాహన రకం, మోడల్, ఇంజిన్ సామర్థ్యం తయారీ సంవత్సరం మొదలైనవి బీమా ప్రీమియాన్ని ప్రభావితం చేస్తాయి. హై-ఎండ్ కార్లు లేదా బైకులకు ప్రీమియం ఎక్కువగా ఉంటుంది, ఎందుకంటే, వాటి మరమ్మత్తులకు ఖర్చవుతాయి. అలాగే, చోరీకు గురయ్యే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి.వాహన వయసు పాత వాహనాలలో రిపేర్లు, డ్యామేజీల రిస్క్ ఉన్నందున తక్కువగా ఉంటుంది. అందువల్ల, వాటి ప్రీమియం కూడా తక్కువ. అయితే, పాత వాహనాలకు మరమ్మత్తు ఖర్చులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, కొన్ని సందర్భాల్లో ప్రీమియం ఎక్కువగా ఉండే అవకాశముంది.ప్రయోజనాలు, కవరేజ్ వంటి అదనపు కవరేజ్‌లు తీసుకుంటే, ప్రీమియం పెరుగుతుంది. కానీ, ఇవి కొన్ని పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వాహనం వాడుక వ్యక్తిగత వాడుకకు ఉపయోగించే వాహనాలకంటే కమర్షియల్ వాహనాలకు ప్రీమియం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, వాటిలో ప్రయాణాలు ఎక్కువ, ప్రమాదాలకు కూడా ఎక్కువగా గురయ్యే అవకాశముంది.డ్రైవర్ ప్రొఫైల్‌మీ వయసు, లైసెన్స్ అనుభవం, డ్రైవింగ్ చరిత్ర లాంటివి కూడా ప్రీమియంపై ప్రభావం చూపుతాయి. అనుభవజ్ఞులైన, స్వచ్ఛమైన డ్రైవింగ్ రికార్డు కలిగిన వారికి ప్రీమియం తక్కువగా ఉండే అవకాశముంది.నగరం/భద్రతా ప్రాంతంమహానగరాల్లో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉండడం వల్ల, అటువంటి ప్రాంతాల్లో వాహన బీమా ప్రీమియం ఎక్కువగా ఉంటుంది. అదే రూరల్ ప్రాంతాల్లో తక్కువ ప్రీమియం ఉండవచ్చు.మోటార్ బీమా ప్రీమియాన్ని తగ్గించుకునే చిట్కాలు నిలబెట్టుకోండి మీరు ఒక సంవత్సరం పాటు బీమా క్లెయిం చేయకుండా ఉంటే, పొందుతారు. ఇది మీ తదుపరి ప్రీమియంపై డిస్కౌంట్‌ను అందిస్తుంది. ఎంతకాలం క్లెయిం చేయకుండా ఉంటే, అంత ఎక్కువ పొందవచ్చు.వివిధ బీమా కంపెనీలను పోల్చండి ప్రీమియం ధరలు కంపెనీ కంపెనీకి భిన్నంగా ఉంటాయి. వంటి వెబ్‌సైట్లలో సరిపోల్చుకుని ఉత్తమమైన ప్రీమియంతో బీమా తీసుకోవచ్చు. అనవసరంగా అదనపు కవరేజీలు తీసుకోకండి మీ అవసరాన్ని బట్టి మాత్రమే యాడ్ ఆన్/రైడర్స్ తీసుకోండి. ఉదాహరణకి, మీరు తక్కువ డ్రైవింగ్ చేసే వారు అయితే అవసరం ఉండకపోవచ్చు. వాహనానికి భద్రతా పరికరాలు అమర్చండిప్రమాణబద్ధమైన (సేఫ్టీ సర్టిఫికేట్ ఉన్నవి) అమర్చితే, బీమా కంపెనీలు కొంత డిస్కౌంట్ ఇస్తాయి. వాహన నిర్వహణవాహనాన్ని క్రమంగా సర్వీస్ కోసం ఇవ్వడం, మంచి కండిషన్‌లో ఉంచడం వల్ల ప్రమాదాల అవకాశాలు తగ్గుతాయి. ఇది డైరెక్ట్‌గా ప్రీమియంపై ప్రభావం చూపకపోయినా, క్లెయిం రాకుండా చూసి ద్వారా ప్రీమియంపై డిస్కౌంట్ అందిస్తుంది.చిన్న క్లెయిమ్స్ వదులుకోండిచాలా వరకు వాహనాద్రులు చిన్న మొత్తాల క్లెయిమ్స్ కోసం దరఖాస్తు చేస్తుంటారు. అయితే, ఏడాదిలో ఎలాంటి క్లెయిం చేసిఎకి అర్హత పొందలేరు. కాబట్టి, ఇలాంటి వాటిని సొంతంగా భరించడం మేలు. దీని వల్ల దీర్ఘకాలంలో మీరు ఎక్కువ సేవింగ్స్ చేయగలరు.చివరిగా: మోటార్ బీమా ప్రీమియం, నియంత్రించలేని ఖర్చు కాదు. మీరు కొద్దిగా చిత్తశుద్ధితో పరిశీలిస్తే, సరైన నిర్ణయాలతో బీమా ప్రీమియాన్ని ఆదా చేయవచ్చు. వాహనాన్ని సురక్షితంగా నడపడం, సమర్థవంతమైన బీమా ప్లాన్ ఎంచుకోవడం, ని కాపాడుకోవడం వంటి చిన్న చర్యల ద్వారా మీరు సంవత్సరానికి గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయవచ్చు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేటి యువతకు అబ్దుల్ కలాం ఆదర్శం

తణుకు( మనసులో మాట) అక్టోబర్ 15. మాజీ రాష్ట్రపతి ఎ.పి. జె అబ్దుల్ కలాం జయంతి తణుకు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ 1978 - 79 పదవ తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అదే స్కూలు ముఖద్వారం ముందున్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు ఈ సందర్భంగా ఈ బ్యాచ్ నాయకుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అలాగే నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. వెండి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆకుల శేషుబాబు, వడ్లమూడి సత్యనారాయణ, గమిని సత్యనారాయణ, గంధ్రుతు వెంకటేశ్వరరావు, మేడికొండ వెంకటేశ్వరరావు, కుమిలి గణేష్,మండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెక్కల వేలంపాటకు 72 లక్షలు



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 15 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో ఒక ఏడాది కాలానికి నిర్ణయించిన కొబ్బరి చెక్కల వేలం పాటలో తొండంగి మండలం సీతారామపురం వాస్తవ్యులు గింజాల నాగ వెంకట సత్తిబాబు 72 లక్షల 23 వేల 499 రూపాయలకు దక్కించుకున్నారు. బుధవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు అమలాపురం తనిఖీదారు జంపా రామలింగేశ్వరావుల సమక్షంలో ఈ టెండర్, సీల్డ్ టెండర్ల బహిరంగ వేలం నిర్వహించారు. 16- 11- 2025 నుండి 15 -11- 2026 వరకు స్వామివారి ఆలయంలో భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కల ప్రోగు చేసుకొనుటకుగాను వేలం నిర్ణయించినట్లు అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణరాజు తెలిపారు. గత ఏడాది 45 లక్షలకు పాట దక్కించుకోగా ఈ ఏడాది 27 లక్షల 23 వేల 499 రూపాయలు అధికంగా పాట దారుడు పాడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేలంపాటలో సుమారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12మంది పాటదారులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం కు ఘన నివాళి



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 15 :** జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో భారత దేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త, మరియు భారతదేశపు 11వ రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రఘురామ్ మాట్లాడుతూ డా. కలాం ను “మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా” అని కూడా పిలుస్తారని, ఎందుకంటే భారత దేశానికి సంబంధించిన క్షిపణి మరియు అంతరిక్ష అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి అమూల్యం అన్నారు.ఆయన ఒక గొప్ప శాస్త్రవేత్త మాత్రమే కాకుండా, యువతకు ప్రేరణనిచ్చిన ఆచార్యుడు అని 2010లో భారత ప్రభుత్వం ఆయన జయంతిని “జాతీయ విద్యా దినోత్సవం”గా ప్రకటించిందని, ఎందుకంటే ఆయన జీవితమే విద్యార్థులకు ఒక పాఠశాల లాంటిదని అన్నారు.“స్వప్నాలు మీరు నిద్రలో చూసేవి కావు, స్వప్నాలు మీరు నిద్రపోనివ్వనివి.” లాంటి ఎన్నో స్ఫూర్తి దాయక మాటలు యువతను ఎంతగానో ప్రభావితం చేసాయన్నారు. పేపర్ బాయి నుండి భారత అత్యున్నత పదవి అధిరోహించిన మహనీయుడు కలామ్ అన్నారు. పద్మశ్రీ, పద్మభూషణ్, భారతరత్న లాంటి ఎన్నో అవార్డులు వరించాయన్నారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థితికి వెళ్లాలన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

◆ రూ.10 లక్షల వ్యయంతో 43వ వార్డులో ఆయేషా మసీదు షెడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి





**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15 :** ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, మాట నిలుపుకోవడానికి నిరంతరం కృషి చేస్తుంటామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. తమను కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నికల్లో తమ ఘన విజయానికి కారకులైనవారం దరికీ తాము సహాయ సహకారాలు అందించగల మని హామీ ఇచ్చారు. రూ.10 లక్షల వ్యయంతో 43వ వార్డులోని ఆయేషా మసీదుకు అవసరమైన షెడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సమయంలో తొలుత ఈ మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చి మిగతా వాటిని సందర్శించడం తమకు సెంటిమెంటు అని చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో తన సతీమణి ఆదిరెడ్డి భవానీ పోటీ చేస్తున్న సమయంలో ఈ మసీదు పెద్దలు తమను కుటుంబ సభ్యులుగా ఎంతో ఆదరించి ఆమె ఘన విజయానికి సంపూర్ణంగా సహకరించారని చెప్పారు. 2024 ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు తప్ప వారికి అవసరమైన షెడ్డు కోసం అడగలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, వారెవరూ అడగక పోయినా తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 45 రోజుల్లో దీన్ని పూర్తి చేస్తామని చెప్పారు. 43 వ వార్డు కంటిపూడి శ్రీనివాస్ అమ్మవారి గుడి అభివృద్ధి గురించి అడిగారని, ముందు ఇచ్చిన మాట ప్రకారం మసీదు షెడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. రాజేంద్రనగర్ మసీదుకు పొజిషన సర్టిఫికెట్ గురించి కృషి చేశామని, తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.లక్ష ఇచ్చామని, అలాగే తన మిత్రులు చెరో రూ.50 వేలు ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. తమను ఆదరించి గెలిపిస్తున్న ప్రజలకు ప్రభుత్వ పరంగాను, తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారాను ఏదో ఒక రూపంలో సహాయం చేస్తుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, వీ శంకర్, ముస్లిం మైనారిటీ నాయకులు చాంద్ బాషా, ఎస్ కే బషీర్, అస్లాం, ఎండీ బాబా ఖాన్ (ఖాన్ భాయ్), అప్సరీ, రఫీ, ఎండీ షాజహాన్, అహ్మద్ ఉన్నీసా, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన లేక ప్రాణాలు కోల్పోతున్నారు : డిఎంహెచ్వో





**ఏలూరు, అక్టోబర్ 15 (మనసులో మాట) :** ఏలూరు ఆశ్రమ్ ఆసుపత్రిలో ఆశ్రం క్యాన్సర్ కేర్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారిణి డాఎంఎ పి.జె. అమృతం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్ ప్రస్తుత రోజుల్లో ఎక్కువగా ప్రభలుతోందని, అవగాహన లేక పోవడం వలన చాలా మంది స్త్రీలు ఇబ్బందులు పడి, ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేసారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు అవగాహనా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నామని, అవగాహనే ఆయుధమని తెలియజేసారు. ఆశ్రం హాస్పిటల్స్, సి.ఇ.ఒ .డా. కె. హనుమంతరావు మాట్లాడుతూ... ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఆశ్రం క్యాన్సర్ కేర్ తరఫున ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ను గుర్తించేందుకు స్క్రీనింగ్ శిబిరాలను, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే శిబిరాలలో పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి క్యాన్సర్ చికిత్సలను ఉచితముగా, ప్రత్యేక రాయితీలతోనూ చేస్తున్నామని తెలియజేసారు.

ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా రొమ్ము క్యాన్సర్ చికిత్స పొందిన జి. లలిత, బి. వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ కేన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వలన క్యాన్సర్ పై పోరాడి విజయం సాధించామన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి...

▸▸ చింతూరు ఐటిడిఏ ని ముట్టడించిన నిర్వాసితులు

▸▸ కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వాలని ఐటీడీఏ లోకి దూసుకెళ్లిన ముంపు బాధితులు





**ఎటపాక (మనసులో మాట), అక్టోబరు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా లోని పోలవరం నిర్వాసితులు అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం చింతూరు ఐటిడిఏ ని ముట్టడించారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితుల అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పేరుతో ప్రభుత్వం విలీన మండలా లను నిండా ముంచిందని, నిర్వాసితు లకు తగిన న్యాయం చేయటంలో గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం కానీ విఫలమయ్యాయని అన్నారు. పోలవరం కాపర్ డ్యాం బ్యాక్ వాటర్ వల్ల చిన్న వర్షాలు వచ్చినా కానీ మా ముంపు ప్రాంతంలో గోదావరిలో నీరు మరింతగా పెరిగి ఉగ్రరూపం దాల్చి మూడు నాలుగు నెలలు పాటు రహదారి సౌకర్యాలు లేక పంట పొలాలలో మరియు రహదారులలో గోదారి వరద నీరు చేరి ఉంటుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయిన మమ్మల్ని ఇంత చిన్నచూపు చూడడం సరి అయిన పద్ధతి కాదని మాకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రతి ఒక్క నిర్వాసితుడికి 10 లక్షల 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని అన్నారు. గతంలో గోదావరి వరద వచ్చి మూడు నెలలు ఎటు వెళ్లలేక రహదారి సౌకర్యాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడ్డామని విఆర్ పురం మండలంలోని రామవరం, మల్లె తోట, శబరిరాయిగూడెం గ్రామస్తులు 2000 మందితో ర్యాలీగా బయలుదేరి తమ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని చింతూరు ఐటీడీఏ ముందు ధర్నా చేసి పోలవరం నిర్వాసితులకు సరియైన న్యాయం చేయాలని మా గ్రామాలను సర్వేలు జరిపించి సరియైన ప్యాకేజీ ఇచ్చి మమ్మలను పునరావాస కాలనీలకు తరలించా లని నినాదాలు చేసి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.





## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ

### మహాత్మా గాంధీ విగ్రహానికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం

**తణుకు (మనసులోమాట) అక్టోబర్15 :** సుధీర్ఘకాలంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాపిత పిలుపు మేరకు బుధవారం తణుకులో మున్సిపల్ కార్మికులు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి సమర్పించారు.ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ గౌరవాధ్యక్షుడు బొద్దాని నాగరాజు మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా నవంబరు 3వ. తేదీ నుంచి రాష్ట్ర వ్యాపితంగా నిరవధిక సమ్మెకు సమాయత్తమవుతున్నట్టు చెప్పారు.ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 న తణుకు మున్సిపల్ కమీషనర్ టి. రామ్ కుమార్ కు సమ్మె నోటీసు సమర్పించామన్నారు.కనీసవేతనం 26 వేల రూపాయలు అమలు జరపాలని,12వ పీఆర్సీ ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులను అవుట్ సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలని,మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల్లో పెరుగుతున్న విస్తీర్ణంకు అనుగుణంగా కార్మికుల నిష్పత్తి పెంచాలని,డైలీ వేజ్ కార్మికులను అవుట్ సోర్సింగ్ లోకి తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికుల పెడింగ్ బకాయిలు విడుదల చేయాలని,మున్సిపల్ కార్మికుల బ్యాంకు ఖాతాలు బలవంతంగా యాక్సిస్ బ్యాంకుకు మార్చరాదని, కార్మికుల పదవీవిరమణ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి మున్సిపల్ కాలనీలు నిర్మించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ నవంబరు 3 నుంచి సమ్మె నిర్వహించనున్నామన్నారు.

మున్సిపల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మందుల ముత్తయ్య,గంధ్రాపు శ్రీనివాసరావు,కొంబత్తుల రవికుమార్,మందుల ఏడుకొండలు, పాలపర్తి సత్యనారాయణ, పసల అప్పన్న, బిక్కవోలు వెంకటేష్, కొన్నే రమేష్,బంగారు నూకరాజు, గెడ్డం వెంకటేశ్వరరావు, కారంపూడి ఆంజనేయులు, బోడపాటి నారాయణ,మార్లపూడి బర్న,కె.సుజాత, గూడెల్లి వసంత,గెద్దాడ అన్నపూర్ణ,సిర్రా వాణి,ముక్కెర రాములమ్మ, అర్జీ పార్వతి, బంగారు లక్ష్మి, మందుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వైద్యం నిమిత్తం ఆర్థిక సాయం

### అందించిన తణుకు శ్రీ తారకపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వావిలాల



**తణుకు (మనసులో మాట) అక్టోబర్15 :** తణుకు పట్టణంలోగల తణుకు శ్రీ తారకాపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వావిలాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో నడుముకు ఆపరేషన్ చేయించుకున్న మహిళకు వైద్య నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.అలాగే కుక్క కాటుకు గురైన తొమ్మిది సంవత్సరాలు బాలునకు వైద్య నిమిత్తం 2000 రూపాయలు సహాయం చేశారు. ఒక చిరు వ్యాపారస్తునికి నీడనిచ్చే గొడుగును అందించి చేదోడు గా నిలిచారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వచ్చిన పూర్వపు గవర్నర్ దామర రంగారావు మాట్లాడారు. నిరంతరం సమాజానికి సేవ కార్యక్రమాలు అందిస్తున్న వావివాల సరళ దేవి రమేష్ దంపతులను అభినందించారు. తమదైన శైలిలో క్లబ్ ద్వారా సేవలతో ముందుకు కొనసాగుతున్న తణుకు శ్రీ తారకపురి ప్రెసిడెంట్ పవన్ కుమార్ సెక్రెటరీ రామకుమార్ ట్రెజరర్ గోపికృష్ణలను ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ సభ్యులు ఆకురాతి శ్రీనివాస్, బత్తులవెంకటరమణ,వి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, పట్టుపురుగులు రైతులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలి

### శాస్త్రవేత్తల సూచనలు



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 15:** గొల్లప్రోలు మండలం చేబ్రోలు శ్రీ శక్తీ భవనం లో పట్టు పురుగులు మరియు పత్తి పంటల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఆధ్వర్యంలో పట్టుపురుగులు మరియు పత్తి పంటల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. ఎ. సీతారామ శర్మ మాట్లాడుతూ.. పంటల దగ్గర పట్టుపురుగుల పెంపకం జరుగుతున్నప్పుడు, పత్తి పంట పై రసాయనాలు పిచికారీ చేసే ముందు తప్పనిసరిగా పట్టుపురుగుల పెంపకందార్లకు సమాచారం ఇవ్వాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. పట్టుపురుగుల పెంపకం ఉన్న ప్రాంతాల్లో రక్షక పంటగా జొన్న, మొక్కజొన్న లేదా సజ్జ పంటలను 5-6 వరుసలుగా వేయడం వల్ల, పురుగుమందుల తుంపరలు గాలి ద్వారా పట్టుపురుగుల దగ్గరికి చేరకుండా నివారించవచ్చని తెలిపారు. అలాగే, ప్రత్తి పంట చివరి నాలుగు వరుసలలో పురుగుమందులు పిచికారీ చేయకుండా ఉండాలని రైతులకు సూచించారు. రైతులు పరస్పర సమన్వయంతో పనిచేయడం ద్వారా పంటలకు నష్టం కలగకుండా చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. అదనంగా, కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువుల వాడకాన్ని పెంచుకుంటే ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ఏ సీతారామ శర్మ, పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త డాక్టర్ భువనేశ్వరి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ రాజేంద్రప్రసాద్, పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి స్వాతి, మండల వ్యవసాయ అధికారి కెవివి సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## ఆదిత్య యూనివర్సిటీ లో రక్తదాన శిబిరం

**గండేపల్లి (మనసులోమాట) అక్టోబరు 15 :** గండేపల్లి మండలం, సూరంపాలెం లో ఆదిత్య యూనివర్సిటీ యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ వారిచే రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ రక్త దాన శిబిరం రోటరీ బ్లడ్ బ్యాంక్, పెద్దాపురం వారు బ్లడ్ యూనిట్లను స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో వైస్ చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం అని రక్తదానం అంటే ప్రాణదానంతో సమానం అని రక్త దానం పట్ల ప్రజల్లో యువతలో ఉన్న అపోహలు తొలగిన నాడు మరింత ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయడానికి ముందుకు వస్తారు అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్ (ఇంజినీరింగ్ & సైన్సెస్) డా. ఎ. రమేష్, ప్రో వైస్ చాన్సలర్ (అకాడెమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. కిషోర్ రోటరీ బ్లడ్ బ్యాంక్ పెద్దాపురం సిబ్బంది పాల్గొన్నారు 135 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి యూత్ రెడ్ క్రాస్ యూనిట్ కోఆర్డినేటర్,పి. శివ కుమార్ నేతృత్వం వహించారు.

## పిఠాపురంలో న్యాయవిజ్ఞాన సదస్సు



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 15 :** మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 12 జిల్లా జడ్జి ఎం శ్రీహరి ఆదేశానుసారం రిటైనర్ న్యాయవాది ఏ .గీత, బుధవారం పిఠాపురం పట్టణంలోని సిబిఎం స్కూల్ లో న్యాయవిద్యాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా వారి రక్షణకు సంబంధించిన చట్టాలు, గురించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాల గురించి వివరించారు ఆడపిల్లలకు విద్య యొక్క ఆవశ్యకత గురించి నేటి బాలలు రేపటి పౌరులుగా మంచి విద్యను అభ్యసించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ సదస్సులో ప్రధానోపాధ్యాయురాలు దుర్గాదేవి, ఉపాధ్యాయులు డి . సతీష్, ఎం రమణ, పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను పర్యవేక్షించిన డిడి



**జగ్గంపేట,(మనసులోమాట),అక్టోబరు 15** డిప్యూటీ డైరక్టర్,సర్వే అండ్ సెటిల్మెంట్ ఆఫీస్,మంగళగిరి జగ్గంపేట మండలంలో తిరుపతి రాజు పేట గ్రామములో జరుగుచున్న రీ సర్వే లో గ్రౌండ్ ట్రూథింగ్ పనులను పర్యవేక్షించారు.సదరు రీ సర్వే లో ప్రతి రైతుకు మూడు రోజులు ముందుగానే నోటీస్ లు ఇచ్చి సర్వే కు హాజరు అయ్యేలా చూడాలన్నారు. ఆదేవిధముగా సర్వే ఆనంతరము వెక్టోరిజషన్ ఏరోజు కా రోజు విలేజ్ సర్వేయర్ చేయాలని కోరారు.ఫీల్డ్ లో సంబందిత రైతులతో మాట్లాడి వారికి రీ సర్వే ఏవిధముగా జరుగుతుందో తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్ కె. సూర్యారావు, తహశీల్దార్,జె వి అర్ రమేష్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్,ఎల్ . నాగేశ్వర రావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అంబిక , మండల సర్వేయర్ అప్పారావు ఇతర సర్వే మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కూతురు కనిపించడం లేదని తల్లి ఫిర్యాదు



**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 15 :** తంగెళ్ళమూడి అరుంధతీ కాలనీ కి చెందిన సిరిగొల్ల భవాని ప్రస్తుతం తన భర్తతో విడిపోయి తల్లితో కలిసి ఉంటుంది. గత కొంతకాలంగా ఆమె ప్రార్ధన అవసరాలు నిమిత్తం జానంపేటలోని ఆర్సిఎం చర్చికి వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ నెల ఏడో తేదీ సాయంత్రం చర్చికి వెళ్లేందుకు ఇంటి నుండి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె తల్లి ఏలూరు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు తెలిసినవారు ఏలూరు రెండో పట్టణ సిఐ 9440796606, రెండో పట్టణ ఎస్ఐ 9182153135 వివరాలు తెలియజేయాలని తెలిపారు.

## చంద్రబాబు రాష్ట్రాన్ని ఉద్ధరించిందేమీ లేదు...



- గొప్పలు చెప్పుకుని డప్పు కొట్టుకోవడం తప్ప
- ఐటీ లకి శ్రీకారం చుట్టింది జనార్ధనరెడ్డి కదా
- శంషాబాద్ విమానాశ్రయానికి శంకుస్థాపన చేసిందెవరు ?
- అభివృద్ధి వికేంద్రీకరణ అనేది జగన్ ఆలోచన
- జగన్ హయాంలో అభివృద్ధిని ప్రచారం చేసుకోలేకపోయాం
- అన్నీ ప్రైవేటు పరం చేయడమో, అమ్మేయడమో చేయడం అభివృద్ధా
- వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటకు వస్తాయ్
- ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్




**రాజమండ్రి (మనసులో మాట) అక్టోబరు 15 :** గతంలో వైసీపీ ఏది చేసినా విమర్శించడమే పనిగా పెట్టుకుని పనిచేసిన చంద్రబాబు, లోకేష్ ఇప్పుడు చేస్తున్నదేమిటని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. మీరు చేస్తే పుణ్యం.. మేము చేస్తే పాపమా అని ఆయన నిలదీశారు. విజనరీకి ప్రిజనరీకి తేడా ఉందని లోకేష్ అనడాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. ప్రిజనరీ అనగానే రాజమండ్రి జైలు చంద్రబాబు గుర్తొస్తారని వ్యాఖ్యానించారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్ లోని వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భరత్ మాట్లాడారు. సైబర్ టవర్స్ ప్రారంభించి, ఐటీకి శ్రీకారం చుట్టింది నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి అని ఆయన చెప్పుకొచ్చారు. అంటే ఎన్టీఆర్ నుండి పార్టీ లాగక ముందు నాలుగేళ్ల క్రితం అంటే 1991లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ వచ్చిందని అన్నారు. ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు, బొంబాయి వంటి మెట్రో పాలిటన్ సిటీస్ మాదిరిగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతూ వచ్చిందని, ఇందులో చంద్రబాబు చేసిందేమిటని భరత్ ప్రశ్నించారు. కేవలం చంద్రబాబు హైటెక్ సిటీ అనే బిల్డింగ్ కట్టి, ఆయనకు సంబంధించిన వ్యక్తులకు భూములు కొనుగోలు చేసేలా చేశారని, దాంతో మురళీమోహన్, సుజనా చౌదరి ఇంకా వారి బినామీలు బాగుపడ్డారని భరత్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు మాల్ పేరుతో విశాఖ, విజయవాడలో కోట్ల విలువైన భూమిని షాపింగ్ మాల్ కి ఇచ్చారని, రాష్ట్రాన్ని అమ్మేసే కార్యక్రమం చేస్తున్నారని మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని, మెడికల్ కాలేజెస్ లో కూడా వారి బినామీలే ఉంటారని భరత్ అన్నారు. ఏపీలో 76 శాతం ఉద్యోగాలు ఇచ్చే సత్తా మీ దగ్గర ఉందా? అని ప్రశ్నించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు కాంగ్రెస్ అధికారంలో ఉండగా 2005 మార్చి 16న సోనియా గాంధీ శంకుస్థాపన చేస్తే, ఎయిర్‌పోర్ట్ చంద్రబాబు విజన్ అని లోకేష్ ఎలా చెప్తారని భరత్ ప్రశ్నించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తయారు అయ్యిందని, అయినా మీరు సొంత డబ్బా ఎందుకు కొట్టుకుంటున్నారని భరత్ ప్రశ్నించారు. వినేవాడు ఉంటే చెప్పేవాడు చంద్రబాబు అన్న చందాన లోకేష్ వ్యవహారం ఉందన్నారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డుకి టీడీపీకి సంబంధం లేదని, దివంగత రాజశేఖర్ రెడ్డి హయాంలో ఔటర్ రింగ్ రోడ్డుకి శంకుస్థాపన అయిందని గుర్తు చేశారు. చంద్రబాబు కాలంలో ఏపీలోనూ ఎటువంటి అభివృద్ధి లేదని, 9 హార్బర్స్ కు శ్రీకారం చుట్టింది జగన్మోహన్ రెడ్డి అని భరత్ చెప్పారు. ఆక్వా రంగం.. పోర్ట్ లు, ఫిషింగ్ హార్బర్ ల ఆలోచన జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది జగన్మోహన్ రెడ్డి పాలసీ అని భరత్ స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ, విశాఖలో పెట్టుబడులు ఉభయ గోదావరి జిల్లాలలో ఆక్వా అభివృద్ధి, పోర్టుల అభివృద్ధి అన్నీ జగన్ ఆలోచనలేనని ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎంతో చేసినా ప్రచారం చేసుకోవడంలో వైఫల్యం చెందామన్నది వాస్తవమని అన్నారు. జిందాల్ సంస్థను తరిమివేస్తే మహారాష్ట్ర కి వెళ్లి 3 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోందని ఆయన అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏపీకి రావడాన్ని స్వాగతిస్తున్నామని భరత్ అన్నారు. అయితే ప్రధాని మోడీ చేసిన ట్వీట్ లో చంద్రబాబు పేరుగానీ మరొకరి పేరు గానీ లేదు కదా అని అన్నారు. ఇక అప్పటి ఐటీ మంత్రి అమర్నాథ్ ను డేటా సెంటర్ అంటే తెలుసా అని లోకేష్ ప్రశ్నించడం హాస్యస్పదంగా ఉందన్నారు. అసలు డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేష్ కి తెలిస్తే, డేటా సెంటర్ పై మాజీ ఐటీ మంత్రి అమర్నాథ్ తో చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. పీపీపీ విధానంలో పబ్లిక్ ప్రాపర్టీ ఏదని భరత్ ప్రశ్నించారు. నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా ఉంటాయని, నాబార్డ్ ద్వారా ఇంకా పలు స్కీమ్స్ ద్వారా జగన్ ఇందుకు డబ్బులు కూడా రెడీ చేశారని, ఈ ప్రభుత్వం మహా అయితే రెండు వేల కోట్లు పెడితే సరిపోతుందని అన్నారు. ఇది కూడా చేయ్యలేకపోవడం శోచనీయమన్నారు. విశాఖ రిషికొండ నిర్మాణాన్ని విమర్శించి, ఇప్పుడు దాన్ని అమ్మేయడానికి నోటిఫికేషన్ ఇస్తున్నారని భరత్ ఎద్దేవా చేశారు. మీరు చేస్తే పుణ్యం , మేము చేస్తే పాపం అనేలా వ్యవహారం ఉందని, లేకుంటే అమ్మేయడానికి నోటిఫికేషన్ ఎలా ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జయచంద్రారెడ్డి.. ఆయన వైఎస్ఆర్సీపీ కోవర్ట్ అంటున్నారని, అలాగైతే ఎమ్మెల్యే టికెట్ ఎందుకు ఇచ్చారో చంద్రబాబు సమాధానం చెప్పాలని భరత్ డిమాండ్ చేశారు. మీపై ఆరోపణలు వస్తే పక్క వారిపై బురద జల్లడం మీకు అలవాటు అన్నారు. చిన్నపాటి సోషల్ మీడియా కేసులకి దేశం దాటితే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చి పాస్‌పోర్ట్ రద్దు చేస్తున్నపుడు, మరి జయచంద్రా రెడ్డి విషయంలో ఎందుకు చేయలేదని ఆయన నిలదీశారు. ఆయన ఫోన్ సంభాషణలు ఎవరితో చేశారో స్పష్టం చేయాలని డిమాండు చేశారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం మాత్రమే కాదు పాలకొల్లు, అమలాపురం, ఎక్కడ చూసినా నకిలీ మద్యం కేంద్రాలు బయట పడ్డాయని, 16 నెలలుగా కాలంగా రాష్ట్ర ప్రజలతో నకిలీ మద్యం తాగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి క్లిప్పింగ్స్ చూపిస్తూ, ప్రతి నాలుగు బాటిల్స్ లో ఒకటి నకిలీ మద్యమేనని ఆయన అంచనా వేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐతో విచారణ చేయించాలని, అప్పుడే అన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు. సిట్ వేయడం వల్ల ఇటువంటి ఉపయోగం ఉండదని, ఎందుకంటే టీడీపీ నేతలపై సిట్ కేసు నమోదు చేస్తుందా అని భరత్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా మీరే భాగస్వాములు కదా... సీబీఐకి అప్పగిస్తే, నిజాలు తెలుస్తాయి కదా అని భరత్ అన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు కంబాల ఆర్థిక సహాయం

### నెల రోజులు సరిపడా నిత్యావసర సరుకులు అందజేత



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 15 :** అగ్ని ప్రమాద బాధితులకు కంబాల శ్రీనివాసరావు లక్ష పది వేలు ఆర్థిక సహాయం చేయడంతో పాటు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. కోరుకొండ మండలం దోసకాయల పల్లి గ్రామంలోని పాసాలమ్మ చెరువు వద్ద ఇటీవలే జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు, 40 మేకలు కాలిపోయి, సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యి సర్వం కోల్పోయిన జుత్తుగా సుబ్రహ్మణ్యం, వీరలక్ష్మి, గరికపాటి సత్తిబాబు, వరలక్ష్మి కుటుంబాలను విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. తమను ఆదుకోవాలని బాధితులు కంబాల శ్రీనివాసరావు వద్ద కన్నీరు మున్నీరయ్యారు. అధైర్య పడవద్దని తన వంతు సహాయ సహకార అందిస్తానని వారికి ధైర్యం చెప్పారు. తక్షణమే బాధితులైన జుత్తుగా సుబ్రహ్మణ్యం, వీరలక్ష్మి కుటుంబ సభ్యులకు 70,000 వేలు రూపాయలు, గరికపాటి సత్తిబాబు, వరలక్ష్మి కుటుంబ సభ్యులు 40,000 వేలు రూపాయలు మొత్తం లక్ష పది వేలు రూపాయలు చెక్కును బాధితులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే ఇరు కుటుంబ సభ్యులకు చేరొక గ్యాస్ స్టవ్, నెలకు సరిపడే కిరాణా, కూరగాయలు, నిత్యవసర సరుకులు, చీరలు, బట్టలు అందజేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసేన సంస్థ ద్వారా కష్టాల్లో ఉన్న వారికి ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ రామకృష్ణ, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, బత్తుల నానాజీ, పెద్దడా వెంకన్న దొర, దేశాల నరేష్, పసల గణేష్, నాగ రమేష్, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దోసపాటి సుబ్బారావు, సురేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గా రావు, గని రాజు, నండూరి దుర్గారావు, అంబటి శ్రీను, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.







## విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానకం

**పిఠాపురం,(మనసులో మాట) అక్టోబరు 15.** రాష్ట్రంలో యువతకు నిరుద్యోగ సమస్య లేకుండా చేసి,ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తూ రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమల ను,ఐటీ సంస్థల్ని తీసుకొస్తున్న గొప్ప యువనేత మంత్రి నారా లోకేశ్ అని తే దే పా రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కొనియాడారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కి,కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగ యువత తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నిరుద్యోగ యువకులు కలిసి స్థానిక కోటగుమ్మం సెంటర్ లో సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మిఠాయి లు పంచారు, అనంతరం మాట్లాడుతూ గూగుల్ డేటా సెంటర్ దేశంలోనే తలమానకంగా నిలుస్తుందని, విశాఖపట్నంలో ఐటీ హబ్ నిర్మించేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావడం ఇందులో భాగంగా ప్రముఖ ఐటీ దిగ్గజం గూగుల్ డేటా సెంటర్ ను స్థాపించి 15 వేల మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 3 నుండి మున్సిపల్ కార్మికులు సమ్మె

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు
- మున్సిపల్ కార్మికులు ధర్నా
- నూతన కమిషనర్ ను కలిసి సమ్మె నోటీసు అందజేసిన ఏఐటీయూసీ యూనియన్
- శానిటేషన్ ను మెరుగుపరుద్దాం : కమిషనర్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15:** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండు చేస్తూ నవంబరు మూడవ తేదీ నుండి సమ్మెకు వెళుతున్నామని యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు ప్రకటించారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు, రాజమండ్రి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, యూనియన్ నాయకులు డీ దుర్గమ్మ, కాకి శారద, గిరి పోలమ్మ తదితరులు బుధవారం ఉదయం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అంతకుముందు నూతనంగా విచ్చేసిన కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరణించినా, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంకు ఖాతా నుండి యాక్సిస్ బ్యాంకు బదిలీ ఆలోచన విరమించుకోవాలని, కమిషనర్ల ఒత్తిడి ఆపాలని, 2023 డిసెంబరు 7 నాటి ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది, స్కూల్ స్వీపర్స్ వంటి వారికి వేతనాలు పెంచి మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున నవంబరు 3 నుండి సమ్మె చేస్తున్నట్లు మధు ప్రకటించారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం మంజూరు చేయాలని, జీతాలు పెంచాలని, బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, పర్మినెంట్ కార్మికుల ఎస్ఆర్ లను త్వరితగతన పూర్తి చేయాలని, కమిషనర్ కార్యాలయంలో ఆడిటరును నియమించాలని, ఎస్సార్లు పూర్తి చేయడంలో అలసత్వం విడనాడాలని ఆయన కోరారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్స్, యూనిఫారం, ఎప్రాన్, గ్లౌజులు, పనిముట్లు కొరత తీర్చాలన్నారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అక్టోబరు 22న మున్సిపల్ కార్యాలయాలు ఎదుట ధర్నాలు నిర్వహించాలని, అక్టోబరు 25న మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభించాలని, అక్టోబరు 27న ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేయాలని, అక్టోబరు 29, 30 తేదీలలో సీడీఎంఏ కార్యాలయం ఎదుట దీక్షలు, నవంబరు 3 నుండి మున్సిపల్ సమ్మె ప్రారంభమవుతుందని మధు తెలియజేశారు.



## విభజన హామీలు మర్చిపోయారు...

### తక్షణమే ప్రత్యేక హెూదా ఇవ్వాలి... పీఎం మోదీ కి కామన ప్రభాకరరావు... లేఖ



**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబరు 15 :** కేంద్ర ప్రభుత్వం విభజ,న హామీలను మర్చిపోయిందని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు.రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కిందట రాష్ట్రం విడిపోయినప్పుడు విభజన హామీ చట్టాల్లో పెట్టిన హామీలలో ప్రధానమైనది స్పెషల్ స్టేటస్ అన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వలేదన్నారు. దానితోపాటు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చట్టంలో పెట్టినప్పటికీ నేటి కూడా మోడీ ప్రభుత్వం రాయలసీమ ఉత్తరాంధ్రప్రదేశ్ కు ఇవ్వలేదనీ విమర్శించారు. ఈ నెల 16 న భారత ప్రధాని మోడీ కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా రాయలసీమ ప్యాకేజీని తక్షణం అమలు చేయమని కాంగ్రెస్ పార్టీ పరంగా డిమాండ్ చేశారు. మోడీ ఇప్పటివరకు ఎన్ని అబద్ధాలు ఆడినా ఆంధ్ర ప్రజలు కాబట్టి మోసం చేసిన పట్టించుకోలేదన్నారు. నేడు మోదీ కర్నూలు వెళుతున్న సందర్భంగా తక్షణం రాయలసీమ ప్యాకేజీని అమలు చేయాలన్నారు. రాయలసీమ ప్రజలు దీనిపై స్పందించి ప్రధానమంత్రిని డిమాండ్ చేయలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్ పార్టీ మోడీకి పూర్తి మద్దతు గా ఉన్నప్పటికీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్రానికి రాయలసీమ ప్యాకేజీని తక్షణ అమలు చేసే విధంగా మోడీ పై ఒత్తిడి తీసుకురావాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని భాగస్వామి పార్టీల్ని డిమాండ్ చేశారు. తక్షణం రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను అమలు చేయాలని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.



## పరిహారం చెల్లించకుండా పనులు సాగనివ్వం

**దరియాలతిప్ప గ్రామస్తులు ఆందోళన**
**మద్దతు ప్రకటించిన యానం ఎమ్మెల్యే గొల్లపల్లి**



**యానాం (మనసులో మాట), అక్టోబరు 15:** ఓ ఎన్ జి సి పైపు లైన్ లీకేజీ జరిగి భారీ ఎత్తున మంటలు చెలరేగిన ఘటనకు సంబంధించి అధికారులు పరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడంపై దరియాల తిప్ప గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగి నెలల గడుస్తున్నా సంస్థ వారు నుండి ఎలాంటి స్పందన లేకపోవడం పై గ్రామస్థుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా సంస్థ మరమత్తులు చేయడానికి సంస్థ చర్యలు చేపట్టడంతో దరియాలతిప్ప గ్రామ పెద్దలు పనులను అడ్డుకొని నిరసన తెలియజేశారు. ముఖ్యంగా ఓ ఎన్ జి సి సంస్థ మత్స్యకారులకు చెల్లిస్తున్న విధంగానే ఇతర వర్గాలకు కూడా పరిహారం చెల్లించాలని, అదేవిధంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగి సుమారు మూడు నెలలు గడుస్తున్న, ఇంతవరకు సంస్థ వారు ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. వరదలు తగ్గుముఖం పట్టడంతో వారు పనులు ప్రారంభించడానికి సిద్ధం కావడం పద్ధతి కాదని ముందుగా సమీపంలో ఉన్న ప్రభావిత ప్రాంతాలకి న్యాయం చేయకుండా, సంస్థ వారు ఎలాంటి పనులు చేసిన శాంతి భద్రతల సమస్య సృష్టించిన వారవుతారని తెలిపారు. యానం ప్రజలకి అదేవిదంగా దరియాలతిప్ప గ్రామ ప్రజలతో పాటు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసేవరకు తన వంతు కృషి చేస్తాననీ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు . ఈ కార్యక్రమంలో దరియాల తిప్ప ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు తిరుక్కోటి నాగేశ్వరరావు, ప్రతినిధులు కమిడి బాలయోగి, సబ్బతి శ్రీనివాసరావు, గిడ్ల వెంకన్న గ్రామ పెద్దలు ఉన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15:** జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు.
బుధవారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతు నీరుకొండ సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో 12 ఎకరాల్లో చెరకు, బొప్పాయి, అరటి, పసుపు, కంద, డ్రాగన్ ఫ్రూట్, జామ మొక్కలను సాగు చేయడం అభినందనీయమని, పలువురికి ఆదర్శం అని తెలిపారు. జిల్లాలో మొత్తం 43 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, అందులో 2300 మంది రైతులు పూర్తి స్థాయిలో ప్రకృతి పద్ధతులను అనుసరిస్తున్నారని చెప్పారు. అలాగే 18 డ్రోన్ల టెక్నాలజీ ద్వారా 7800 మంది రైతులు 10600 ఎకరాల్లో కషాయాలు వాడుతూ పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఆవు పేడ, మూత్రం ద్వారా జీవామృతం తయారీ, ముల్చింగ్, లింగాకర్షణ బుట్టల వాడకం వంటి ప్రకృతి పద్ధతులపై కలెక్టర్ రైతులతో చర్చించారు. ఈ సందర్శనం చాలా సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఏక్కడైనా సంస్కరణలు తొలి అడుగుతో సాధ్యం అవుతుందని, ఆ దిశలో కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జున రావు, హెచ్ఓడీ సుధీర్ కుమార్ (కొవ్వూరు), ఏపిసిఎన్ఎఫ్ డీపీఎం బీ తాతారావు, అదనపు డీపీఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడీ చింతల శ్రీనివాస్, ఏఓ ఏ గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# నా భర్తను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

- బోదిరెడ్డి వెంకటేశ్వర్లు భార్య సత్యవతి డిమాండ్
- పోలీసులు చెప్పిన కట్టుకథలు అన్యాయంగా ఉంది .....
- గిరిజన ప్రాంతంలో 11 గ్రామాల ప్రజలు నా తండ్రి వెంకటేశ్వర్లు దేవుడు అని పిలుస్తారు...
- ఎవరికైనా సహాయం చేయాలంటే ఆ ప్రాంతంలో నా తండ్రి తర్వాతే...
- కుమారుడు బొదిరెడ్డి ఆంజనేయులు అలియాస్ అంజి....
- నా భర్త మమ్మల్ని చూడకపోయినా మా తండ్రి నాతో పాటు ముగ్గురు పిల్లలను పోషిస్తూ చదివిస్తున్నాడు...
- నా తండ్రిని చంపిన తర్వాత మాకు దిక్కెవరు బోరుమని వినిపిస్తూ కుమార్తె కరణం వెంకటలక్ష్మి



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 15...** ఏలేశ్వరంలో నివాసం ఉంటున్న బొదిరెడ్డి వెంకటేశ్వర్లు ఇటీవల ఇదే గ్రామానికి చెందిన రాజా రమేష్ అనే వ్యక్తి ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం బోదరాళ్ల గండి లోని అటవీ ప్రాంతంలో దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటనపై ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో బొదిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించి మంగళవారం పెద్దపురం డి ఎస్ పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అరెస్టు చేసినట్లు ప్రకటించడంతో ఆ కుటుంబం బుధవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమకు జరిగిన అన్యాయం గురించి బోరున వినిపిస్తూ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర భార్య సత్యవతి మాట్లాడుతూ తన భర్త వెంకటేశ్వర్లు కి రాజా రమేష్ అనే వ్యక్తి అక్టోబర్ 2వ తేదిన ఫోన్ చేసి అర్జెంట్ పని ఉంది రమ్మని కార్లో తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే తన భర్త మర్నాడు కూడా ఇంటికి రాలేదని ఫోన్ చేయగా ఆయన పోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉందన్నారు. ఈ మేరకు తన బంధువుల ఇండ్ల కి ఫోన్ ద్వారా ఎంక్వయిరీ చేశామని ఆయన ఎక్కడికి వెళ్లినట్లుగా లేదని తెలిపారు. దీంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తన భర్త ఎంతో స్నేహశీలుడని ఎవరికి ఆపద వచ్చినా కానీ ముందుంటాడని భార్య సత్యవతి తెలిపారు. తన భర్తను హత్య చేసిన తర్వాత ఐదు రోజులకి రాజా రమేష్ తన భర్తతో వెళ్లినట్లుగా ప్రక్కన ఉన్నవారి సీసీ ఫుటేజ్ లో వెళ్ళనైనట్టు ఆమె వివరించారు.

**నా తండ్రి ఎవరికీ విరోధి కాదు తనయుడు ఆంజనేయులు (అంజి)**

అల్లూరి జిల్లా అడ్డతీగల మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన కొత్తూరు వీరంపాలెం దుచ్చెర్తి డి రామవరం అనుకులపాలెం దాకోడు తదితర 11 గ్రామాలలో గిరిజన రైతులకు సుమారు మూడు నుండి నాలుగు కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి వారి నుండి వచ్చే జీడిపెక్కలు ప్రత్తి ధాన్యం అపరాలు కొనుగోలు చేసి అమ్ముకుంటూ తమ కుటుంబాన్ని పోషించే వారిని తెలిపాడు. ఆ ప్రాంతంలో తన తండ్రిని గిరిజన ప్రజలంతా దేవుడుగా ఆరాధిస్తారని తెలిపారు. తన తండ్రికి ఏ ఒక్కరూ విరోధులు లేరని కేవలం ఆయన దగ్గర ఉన్న డబ్బు బంగారం వల్లూరి రాజా రమేష్ ఆధ్వర్యంలో మరికొందరు కలిసి తన తండ్రిని హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఆయన ఇంటి దగ్గర నుండి వెళ్లేటప్పుడు లక్ష రూపాయలు క్యాష్ సుమారు 6 కాసుల బంగారం వస్తువులు అనగా గొలుసు ఉంగరాలు ఉన్నాయన్నారు. తన తండ్రి వెంకటేశ్వర్లు హత్యలో బలమైన కారణం ఉంటుందని అంతేకాక ఆయన హత్య కేసులో మరి కొంతమంది పాల్గొని ఉంటారని సౌమ్యుడైన తన తండ్రి హత్యకు కారకులైన వారిని పోలీసు సమగ్రంగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని కుమారుడు అంజి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశాడు. ప్రభుత్వం పోలీసులు మానవతా దృక్పథంతో ఆలోచించి ఈ కేసుని మరింత లోతుగా దర్యాప్తు నిర్వహించి వల్లూరి రాజా రమేష్ నుంచి మరిన్ని వివరాలు సేకరించి ఈ హత్య తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేసి నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశాడు

**కుమార్తె కరణం వెంకటలక్ష్మి ఆవేదన..**

తన భర్త సరిగ్గా లేకపోవడంతో ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడితో తన పుట్టిల్లు అయినా ఏలేశ్వరంలోని తండ్రి వెంకటేశ్వర్లు తీసుకొని వచ్చి తనను తన ముగ్గురు బిడ్డలను పోషిస్తున్నారని అలాగే పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని ఇప్పుడు తన తండ్రి లేని పరిస్థితులలో తాము ఏం చేయాలని బోరున విలపిస్తూ తామంతా ఆత్మహత్య చేసుకుని చచ్చిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రిని హత్య చేసిన కుట్ర వెనక మరికొందరు ఉండే ఉంటారని వారిని బయటకు బయటకు తీసే ప్రయత్నం పోలీసులు చేయడం లేదని కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటేనే ఈ ప్రభుత్వంలోని పోలీసులు స్పందిస్తారని కుమార్తె కరణం వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. తన తండ్రి బొదిరెడ్డి వెంకటేశ్వర్లు హత్య వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఒకానొక పరిస్థితిలో పత్రికా విలేకరుల సమక్షంలో వెంకటలక్ష్మి తన తండ్రి లేని లోటును ఎవరు తీరుస్తారని బోరున విలపిస్తూ ఇంట్లోకి పరుగులు తీసింది.

## అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన కలెక్టర్



**ఏలూరు (మనసులో మాట) అక్టోబరు 15 :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ఆథారిటీ ఆక్ట్ ను ననుసరించి జిల్లాలోని ఆక్వా చెరువులు అప్సడా రిజిస్ట్రేషన్లు పక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆక్వాసాగులో ఉన్న పది మండలాల్లో గ్రామాలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. కనీసం 50 శాతం పూర్తి చేయలేక పోయారని జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. టార్గెట్ పూర్తి చెయ్యని అధికారులను, అసిస్టెంట్లను సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. ఇబ్బందులను ఏదుర్కొకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో మకాంవేసి టార్గెట్ వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా ఉన్న మండలాలు కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, ఏలూరు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మొత్తం పది మండలాల్లో 1 లక్షా 49 వేల, 828 ఏకరాలు ఉండగా ఇప్పటివరకు 52,613 ఏకరాలు అప్సడా రిజిస్ట్రేషన్లు పక్రియ పూర్తి అయిందని, ఇంకనూ 97 వేలు 215 ఏకరాలు రిజిస్ట్రేషన్లు చెయ్యవలసి ఉన్నదని తెలిపారు. యల్ పియం అప్డేషన్ వెంటనే చేసి రేపటి సాయంత్రానికి కనీసం 8 వేల ఏకరాలు రిజిస్ట్రేషన్ లోకి తీసుకువచ్చి ప్రగతి చూపించాలని ఆదేశించారు. మరియు ఆక్వా జొనేషన్ ప్రపోజల్ డేటా వెంటనే ఆన్లైన్ చెయ్యడం ద్వారా జోన్ లోకి వచ్చే 22,905 ఏకరాలు వెంటనే ప్రాసెస్ చెయ్యాలని సూచించారు. కొల్లేరు భూములు వైల్డ్ లైఫ్ పరిధిలో ఉంటుంది కాబట్టి ఆ భూములు లైసెన్స్ ఇవ్వరాదని తెలిపారు. రైతులు అందుబాటులో లేని యెడల లీస్ హెూల్డర్ లైసెన్సులు ఇవ్వాల్సిందిగా మరియు రైతులు ఆధారు లేదా వెబ్ ల్యాండు లింకు అవ్వని యెడల సివోసి సర్టిఫికెటు ఆఫ్ కల్టివేషన్ ద్వారా లైసెన్సులు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.

## మెప్మా ఆధ్వర్యంలో 'గ్లోబల్ హ్యాండ్ వాష్ డే' అవగాహనా కార్యక్రమం






**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15 :** రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆదేశాల మేరకు, తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కే కనకరాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైటీసీ ప్రాంగణంలో "గ్లోబల్ హ్యాండ్ వాష్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బందికి చేతుల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కే కనకరాజు మాట్లాడుతూ వివిధ రకాల అంటువ్యాధుల నుండి మనం, మన కుటుంబ సభ్యులు రక్షించుకోవాలంటే రోజు వారీ జీవితంలో చేతులు శుభ్రంగా కడుక్కోవడం అత్యంత అవసరమని తెలిపారు. కరోనా సమయంలో చేతుల పరిశుభ్రత పాటించడం వలన చాలా వరకు కరోనా వ్యాప్తిని నివారించగలిగినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్వాష్ యొక్క 8 విధానాలను ప్రదర్శిస్తూ, సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం పై సిబ్బందికి ప్రాక్టికల్ ప్రదర్శనలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ కే కనకరాజు మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం ౹ మన చేతుల పరిశుభ్రత వలన కుటుంబమంతా, మన సమాజం ఆరోగ్యంగా ఉంటుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా టెక్నికల్ ఎక్స్పర్ట్ ఫణికుమార్, శ్రీదేవి, రాజమండ్రి సిటీ మిషన్ మేనేజర్ రామలక్ష్మి, సాయి కుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, పట్టణ సమాఖ్య పదాధికారులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## పిఠాపురంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 15.** భారతదేశ మాజీ రాష్ట్రపతి ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు, భారత మాజీ రాష్ట్రపతి, భారతీయ క్షిపణి శాస్త్రవేత్త, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం 94వ జయంతి ఉత్సవాలు పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ ఊటుకూరు కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలలో భాగంగా ప్రిన్సిపల్ కేశవరావు మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ప్రిన్సిపల్ కేశవరావు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి ఆణిముత్యమని, భారత రాష్ట్రపతిగా, విద్యావేత్త గా, శాస్త్రవేత్తగా, రచయితగా, మానవతావాదిగా, మిస్సైల్ మెన్ గా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సాధారణ జీవనశైలి మేధోసంపత్తి శక్తి కలిగిన మహానుభావుల జీవితాలను ఆయన తన నడవడికతో అడుగడుగునా ప్రతిబింబిస్తూ ఆదర్శప్రాయలయ్యారు. కేరళ రాష్ట్రంలోని రామేశ్వరంలో 1931 అక్టోబర్ 15న పడవ రిపేర్ చేసే నిరుపేద కార్మికుని కుమారునిగా బాల్యంలో అనేక కష్టాలను అనుభవించినప్పటికీ అంకితభావంతో విద్యనభ్యసించి భారతీయ అణు శాస్త్రవేత్త స్థాయికి ఎదిగి సైంటిస్టుగా సేవలందించారని తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కు బాలబాలికలంటే అమితమైన ప్రేమ,తాను ఉద్యోగ జీవితంలో భాగంగా ఏ ప్రదేశానికి వెళ్ళినప్పటికీ అవకాశం ఉన్నంత వరకు తన ఎక్కువ సమయాన్ని బాలబాలికలతో గడిపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా వారిని ప్రోత్సహించే వారిని, అదేవిధంగా దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని అల ఒకరించినప్పటికీ తన గతాన్ని మర్చిపోకుండా లక్షలాదిమంది పేదలను రాష్ట్రపతి భవన్ కు ఆహ్వానించి వారి చిరకాల కోరికను తీర్చి వారితో తన భావాలను పంచుకొని మమేకమై అందరివాడిగా ఉంటూ ప్రజల హృదయాలలో ఉన్నత స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తిత్వమని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన బాల్యంలో నిరుపేద కుటుంబంలో జన్మించడం వలన వార్తాపత్రికలు ఇంటింటికి వేస్తూ పుస్తకాలను అమ్ముతూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూనే ఉన్నత విద్యలభ్యసించారని, నేటి విద్యార్థులకు ఆయన ఆదర్శప్రాయులని విద్యార్థులంతా ఆయన బాటలో నడిచి అత్యున్నత స్థితికి ఎదిగి తమ గతాన్ని మరచిపోకుండా దేశ సేవకు పునరంకితం కావాలని ప్రిన్సిపాల్ కేశవరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శారద, జె మాధవి, రామకృష్ణ, నాగేశ్వర్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్ మోయుద్దిన్, లక్ష్మణ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీ డి కాశి విశ్వనాథం, శ్రీ శోభన్ బాబు, శ్రీ ఈ జె డేనియల్ మరియు కళాశాల ఆఫీస్ హెడ్ శ్రీ పల్లా సురేష్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించారు.



## డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశాలు

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఆధ్వర్యంలో..**

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15:** స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా జడ్జి ఛాంబరులో తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్పర్సన్ గంధం సునీత ఆధ్వర్యంలో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశం, ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసుల దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు అంశాలపై పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సమీక్ష నిర్వహించారు. ఖైదీలకు బెయిల్, ష్యూరిటీలు సంబంధించి ఎదురవుతున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. సంబంధిత అధికారులకు తగిన సిఫార్సులు చేశారు. తదుపరి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చేపడుతున్న కార్యక్రమాలు, బాధితుల పరిహార కేసులపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఎస్కే జానీ బాషా, ఇన్ఛార్జ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బీ పద్మ, తూర్పు గోదావరి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎంబీఎన్ మురళీ కృష్ణ, కాకినాడ సీఐ ఆర్ రవికుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అదనపు ఎస్పీ ఏవీఆర్పీబీ ప్రసాద్, గవర్నమెంట్ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, తూర్పు గోదావరి జిల్లా డీఆర్ఓ టీ సీతారామమూర్తి, రాజమండ్రి సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ ఎస్ రాహుల్, స్పెషల్ మహిళా జైలు అధికారులు, జిల్లా సబ్ జైలు అధికారి, సంయుక్త తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీని బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తా : గండేపల్లి బాబి



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబర్ 15.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా గండేపల్లి బాబీ నియామకం, వైకాపా రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి పిఠాపురం మండల నాయకుడు ఉలవలభూషణం ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు గండేపల్లి బాబీకి బుధవారం అభినందనలు తెలియజేశారు. వైయస్సార్ సిపి కేంద్ర కార్యాలయం నుండి వెలువడిన ఆదేశాల మేరకు ఇన్చార్జ్ వంగా గీత సహకారంతో మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ లో చోటు కల్పించడం పట్ల బాబి హర్షం వ్యక్తం చేస్తూ ,ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేయాలని కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు, పార్టీని బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నేతలు కొల్లం చంద్రశేఖర్, వరికూటి శేషారావు, బుర్తి కుమార్ సికోలు యేసు తదితరులు పాల్గొన్నారు.

## జీవిత మార్గదర్శి అబ్దుల్ కలాం

**బ్రౌన్ మందిరం సభలో 'అరోధృతి' వ్యవస్థాపకురాలు చండీప్రియ**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబర్ 15:** కష్టాలను చూసి భయపడితే జీవితంలో ముందడుగు వేయడం సాధ్యం కాదని చెప్పిన అబ్దుల్ కలాం సూచనలు జీవితాలకు మార్గదర్శనం కావాలని 'అరోధృతి' వ్యవస్థాపకురాలు, మాజీ కార్పొరేటర్ కోసూరి చండీప్రియ పిలుపు ఇచ్చారు. అబ్దుల్ కలాం సూక్తులు చదివే వారెక్కువని, ఆచరించే వారే తక్కువని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సీపీ బ్రౌన్ మందిరం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నందం గనిరాజు జంక్షన్ లోని అబ్దుల్ కలాం నిలువెత్తు విగ్రహం వద్ద నిర్వహించిన ఆయన జయంతి సభలో చండీప్రియ మాట్లాడారు. బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ శాస్త్రవేత్తగా తనను తాను మలచుకున్న అబ్దుల్ కలాం, రాష్ట్రపతి స్థాయికి ఎదగడం వెనుక ఆయన కృషి, పట్టుదలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆకలి మంట తెలిసి ఎదిగిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని సభకు అధ్యక్షత వహించిన సన్నిధానం శాస్త్రి అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కె.ఎల్.భవాని, బిల్డర్ గంగుల భాస్కర రావు, మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి మాదేటి రవిప్రకాష్, విశ్రాంత ప్రభుత్వ అధికారి సీహెచ్ భాస్కర శాస్త్రి తదితరులు అబ్దుల్ కలాం విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

## ప్రభుత్వ హాస్టళ్లలో సదుపాయాలపై తనిఖీలు

**నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 15:** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు బుధవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని కేఆర్ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం పట్టణంలోని పీఎంఎస్ బాలుర హాస్టల్ -1, పీఎంఎస్ బాలికల హాస్టల్-1లను సందర్శించారు. ఈ సందర్శనలో హాస్టళ్లలోని మౌలిక వసతులు, నివాస సదుపాయాలు, డార్మిటరీలు, పరిశుభ్రత పరిస్థితులు, అలాగే విద్యార్థులకు అందజేస్తున్న ఆహారపు మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా కే భాస్కర్ రెడ్డి పీఎంఎస్ బాలికల హాస్టల్లో వడ్డించిన భోజనం రుచి చూసి, ఆహారం నాణ్యత పట్ల, స్టాక్ నిర్వహణా తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవన్ జ్యోతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# విండీస్‌తో టెస్టు మ్యాచ్‌లు.. ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా సిరాజ్ మియా



: వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2–0తో క్లీన్‌స్వీప్ చేసింది. దిల్లీలో సెకండ్ టెస్టు మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియాడ్రెస్సింగ్ రూమ్ ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును ప్రకటించారు. పేసర్ మహ్మద్ సిరాజ్ ఈ మెడల్‌ని సాధించాడు. విండీస్‌తో రెండు టెస్టులకు బ్యాకప్ వికెట్‌కీపర్‌గా ఎంపికైన నారాయణ్ జగదీశన్ చేతులమీదుగా సిరాజ్ అవార్డు అందుకున్నాడు. ఈ సిరీస్‌లో సిరాజ్ 10 వికెట్లు పడగొట్టాడు. తొలి టెస్టులో ఏడు, రెండో మ్యాచ్‌లో మూడు వికెట్లు తీశాడ‘ఈ సిరీస్‌లో చాలామంది మంచి ప్రదర్శనలు చేశారు. కానీ ఒకరు మాత్రం సిరీస్ మొత్తం ఎలాంటి పొరపాట్లు చేయకుండా జట్టు విజయం కోసం కృషి చేశాడు. బౌలింగ్ చేసిన ప్రతీసారి పదునైన బంతులు విసిరి ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించాడు. ఫీల్డింగ్ కూడా బాగా చేశాడు. అతను ఆటగాళ్లందరికి మద్దతుగా నిలుస్తూ ఉత్సాహపరిచాడు. కాబట్టి, అతనికే ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు. అది ఎవరో కాదు మహ్మద్ సిరాజ్’ అని నారాయణ్ జగదీశన్ ప్రకటించాడు. దీంతో సిరాజ్ అతని వద్దకు వెళ్లి మోడల్‌ని అందుకున్నాడుఅనంతరం సిరాజ్ మాట్లాడాడు. ‘ఈ సిరీస్ చాలా బాగా జరిగింది. అహ్మదాబాద్ పిచ్ ఫాస్ట్‌బౌలర్లకు సహకరించింది. దిల్లీలో మేం చాలా ఓవర్లు వేయాల్సి వచ్చింది. ఒక ఫాస్ట్‌బౌలర్‌గా ప్రతి వికెట్ ఐదు వికెట్ల ఘనతలా అనిపించింది. మనం చేసిన కృషికి ఫలితం దక్కినప్పుడు ఎంతో ఆత్మవిశ్వాసం పొందడంతోపాటు హ్యాపీగా ఫీల్ అవుతాం. డ్రెస్సింగ్ రూమ్ ఇంపాక్ట్ ప్లేయర్ అవార్డు దక్కించుకున్నందుకు సంతోషంగా ఉంది. ఒక వ్యక్తిగా మనం ఏదైనా సాధించినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. ఇలానే మరిన్ని మంచి ప్రదర్శనలు చేయడానికి ప్రయత్నిస్తా. టెస్టు క్రికెట్ అనేది నా ఫేవరెట్ ఫార్మాట్. ఈ ఫార్మాట్‌లో ఎన్నో సవాళ్లున్నాయి. రోజంతా మైదానంలో ఉండాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి’ అని సిరాజ్ అన్నాడు.





## మూడు దేశాల నుంచి ఆల్‌టైమ్ వన్డే . మ్యాక్స్‌వెల్ ఓటు ఎవరికంటే?

ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా, భారత్, ఇంగ్లాండ్ దేశాల నుంచి ఆల్‌టైమ్‌ని ఎంపిక చేయాలని కోరారు. ఆసీస్ నుంచి ఐదుగురు ఆటగాళ్లకు మించి ఉండొద్దని షరతు విధించారు. తొలుత మ్యాక్సీ తన జట్టులో ఓపెనర్లుగా రోహిత్ శర్మ, డేవిడ్ వార్నర్‌ను ఎంచుకున్నాడు. కుడి ఎడమ కాంబినేషన్‌లో సచిన్ తెందూల్కర్‌ను తీసుకోలేకపోతున్నానని చెప్పాడుచివరకు ఆస్ట్రేలియా నుంచి ఆరుగురు ప్లేయర్లు లిస్ట్‌లోకి చేరడంతో వార్నర్‌కు బదులు సచిన్‌ను ఎంపిక చేస్తున్నట్లు తెలిపాడు. ఈ జట్టులో భారత్ నుంచి ఆరుగురికి చోటు దక్కింది. ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇంగ్లాండ్ నుంచి ఒక్కరిని తన జట్టులోకి తీసుకోలేదు. జో రూట్, ఇయాన్ మోర్గాన్, జోస్ బట్లర్, బెన్ స్టోక్స్, ఆండ్రూ ఫ్లింటాఫ్, జేమ్స్ ఆండర్సన్ వంటి స్టార్లలో ఒక్కరిని కూడా ఎంచుకోకపోవడం గమనార్హంఅక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. గాయం కారణంగా మ్యాక్స్‌వెల్ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ముందు నెట్స్‌లో మ్యాక్స్‌వెల్ చేతికి గాయమైంది. కొన్ని రోజుల కిందట శస్త్రచికిత్స చేయించుకున్నాడుమ్యాక్స్‌వెల్ ఎంపిక చేసిన జట్టు ఇదే: సచిన్ తెందూల్కర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్, మైకేల్ బెవన్, షేన్ వాట్సన్, ఎంఎస్ ధోనీ, బ్రెట్ లీ, అనిల్ కుంబ్లే, జస్‌ప్రీత్ బుమ్రా, గ్లెన్ మెక్‌గ్రాత్.



## ఐసీసీ ర్యాంకింగ్స్.. టాప్‌లో అఫ్గానిస్థాన్ ప్లేయర్లు

అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ రషీద్ ఖాన్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని తిరిగి దక్కించుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను అఫ్గాన్ 3–0తో క్లీన్‌స్వీప్ చేయడంలో రషీద్ కీలకపాత్ర పోషించాడు. మంగళవారం జరిగిన మూడో వన్డేలో బంగ్లాపై అఫ్గాన్ ఏకంగా 200 పరుగుల తేడాతో గెలిచి సంచలనం సృష్టించింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి 11 వికెట్లు పడగొట్టిన రషీద్ ఖాన్.. రెండో వన్డేలో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఫలితంగా బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు మెరుగై దక్షిణాఫ్రికా ఆటగాడు కేశవ్ మహరాజ్‌ను వెనక్కినెట్టి టాప్‌లో నిలిచాడు. ఇదే సిరీస్‌లో ఏడు వికెట్లు సాధించిన అఫ్గాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్) ఏకంగా 19 స్థానాలు ఎగబాకి 21వ ర్యాంకులో నిలిచాడు. వన్డే కెరీర్‌లో అతడికిది బెస్ట్ ర్యాంకు.మరోవైపు, వన్డే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో సికిందర్ రజా (జింబాబ్వే)ను వెనక్కి ఒమర్జాయ్ అగ్రస్థానం సాధించాడు.రెండో స్థానంలోకి జాద్రానవన్డే బ్యాటింగ్ ర్యాంకుల విషయానికొస్తే.. టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాప్‌లో కొనసాగుతుండగా.. అఫ్గాన్ బ్యాటర్ ఇబ్రహీం జాద్రాన్ ఎనిమిది స్థానాలు మెరుగై రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఓ అఫ్గానిస్థాన్ బ్యాటర్ సెకండ్ ర్యాంకులో నిలవడం ఇదే మొదటిసారి. బంగ్లాపై మూడు మ్యాచ్‌ల్లో జద్రాన్ 213 రన్స్ చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. రెండో వన్డేలో (95), మూడో వన్డేలో (95) పరుగులు చేసి త్రుటిలో సెంచరీలు మిస్ చేసుకున్నాడు. ఇక, రోహిత్ శర్మ, బాబర్ అజామ్, విరాట్ కోహ్లీ ఒక్కో స్థానం దిగజారి వరుసగా మూడు, నాలుగు, ఐదు ర్యాంకుల్లో నిలిచారు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి టాప్–10లో ఇద్దరున్నారు. విండీస్‌పై రెండో టెస్టులో భారీ శతకం (175) బాదిన యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు మెరుగై ఐదో ర్యాంకు దక్కించుకున్నాడు. రిషభ్ పంత్ ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కుల్‌దీప్ యాదవ్ ఏడు స్థానాలు జంప్ అయి 14వ స్థానంలో నిలిచాడు.

## రో-కో ఆటను చూడటానికి ఆస్ట్రేలియా ప్రజలకు ఇదే చివరి అవకాశం కావచ్చు: పాట్ కమిన్స్

అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో భారత్‌మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్‌లకు స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంపికైన సంగతి తెలిసిందే. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వీరిద్దరూ భారత్ తరఫున ఆడటం ఇదే తొలిసారి. పెర్త్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ వన్డే సిరీస్‌ను ఆసీస్ ఫాస్ట్‌బౌలర్ పాట్ కమిన్స్ ప్రత్యేకమైనదిగా అభివర్ణించాడు. కోహ్లీ, రోహిత్ శర్మ ఆటను చూడటానికి తమ దేశ ప్రజలకు ఇదే చివరి అవకాశం కావొచ్చని పేర్కొన్నాడు. వెన్నునొప్పి కారణంగా కమిన్స్ భారత్‌తో వన్డే మ్యాచ్‌లకు దూరమయ్యాడ‘విరాట్ , రోహిత్ గత 15 సంవత్సరాలుగా దాదాపు భారత్ ఆడిన ప్రతి మ్యాచ్‌లో భాగమయ్యారు. ఇక్కడ వారి ఆటను చూడటానికి ఆస్ట్రేలియా ప్రజలకు ఇదే చివరి అవకాశం కావచ్చు. కోహ్లీ, రోహిత్ భారత్ తరఫున ఆటలో ఛాంపియన్లుగా నిలిచారు. ఎల్లప్పుడూ జట్టుకు చాలా సపోర్ట్‌గా ఉంటారు. మేము వారితో ఆడినప్పుడల్లా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది. ఈ సారి టీమ్‌ఇండియాతో వైట్ బాల్ సిరీస్‌కు దూరమవుతున్నందుకు బాధగా ఉంది’ అని కమిన్స్ పేర్కొన్నాడు. కోహ్లీ, రోహిత్‌కు ఈ సిరీస్ కీలకం కానుంది. ఇందులో రాణిస్తేనే తర్వాత జరిగే మ్యాచ్‌ల్లో వీరికి అవకాశాలు ఇచ్చే ఆస్కారం ఉంది. లేకపోతే ఈ ఇద్దరు దిగ్గజాల కెరీర్ ముగిసినట్లేనని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.తాత్కాలిక కెప్టెన్‌గా ఉన్న మిచెల్ మార్ష్‌కు కమిన్స్ పలు సూచనలు చేశాడు. ‘మూడు మ్యాచ్‌లు గెలవడానికి ప్రయత్నించండి. అదే సమయంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వండి. ముఖ్యంగా గత ప్రపంచ కప్‌లో భాగం కాని వారిని ఆడించడానికి ట్రై చేయండి. ప్రపంచ కప్ ప్రారంభానికి కొన్ని నెలల ముందే జట్టులో ఉండే 15 మంది ఆటగాళ్లు ఎవరు?



## ఇక మారవా పృథ్వీ.. ఇంకెన్ని తప్పులు చేస్తావ్?

“నువ్వు ఇంతకుమించి దిగజారవు అనుకున్న ప్రతిసారీ యు ప్రూవ్డ్ మి రాంగ్”... ఇదీ తెలుగు సినిమాలోని ఓ డైలాగ్. ఇప్పుడు ఈ డైలాగ్ ఎందుకు అంటారా? భారత యువ క్రికెటర్ ‘వివాదాస్పద’ ప్రవర్తనకు సరిగ్గా అతికే మాటలు ఇవి. అతడి తీరును చూసి ‘ఇంకెప్పుడు’ మారతావు అంటూ బయట నుంచి విమర్శలు రావడం మొదలయ్యాయి. ఆ ప్లేయర్ ఇంకెవరో కాదు పృథ్వీషా.. క్రికెట్ వర్గాల్లో ఇప్పుడు అతడొక హాట్ టాపిక్.మొన్నటివరకూ సరైన ప్రదర్శన ఇవ్వకుండా విమర్శలకు గురైన పృథ్వీ.. ఆటపరంగా దారిలో పడ్డాడని సంబరపడేలోగా తన ‘తీరు’తో ఇక్కట్లు కొనితెచ్చుకున్నాడు. ఒకప్పుడు కలిసికట్టుగా ఆడిన మాజీ సహచరుడి పైనే ‘బ్యాట్’ ఎత్తేవరకూ వెళ్లాడు. కాలర్ పట్టుకొని వివాదాస్పదరీతిలో ప్రవర్తించాడు. ముంబయి – మహారాష్ట్రల మధ్య జరుగుతున్న మూడు రోజుల మ్యాచ్‌లో పృథ్వీషా బరిలోకి దిగాడు. మహారాష్ట్ర తరఫున ఆడిన అతడు భారీ శతకం (181) కూడా సాధించాడు. ఇంకాస్తలో డబుల్ సెంచరీ చేయడం ఖాయమని భావించాడు. అయితే, ముంబయి బ్యాటర్ ముషీర్ ఖాన్ వేసిన లెగ్ సైడ్ బంతిని భారీషాట్‌కు యత్నించిన పృథ్వీ లాంగ్‌లో దొరికిపోయాడు. బౌలర్ ముషీర్ ఖాన్ ‘థాంక్యూ’ అనే మాట అనడంతోనే వివాదం మొదలైందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. దానికి సీరియస్‌గా రియాక్ట్ అయిన పృథ్వీ తన బ్యాట్‌ను ముషీర్ వైపు తిప్పాడు. కొద్దిలో ముషీర్‌ను తాకేదే కానీ, అప్పటికే అతడు తప్పించుకున్నాడు. అయినాసరే వదలని పృథ్వీ మరింత దూకుడుగా ముషీర్ వైపు వెళ్లి కాలర్ పట్టుకోవడం, ఆ తర్వాత దుర్భాషలాడటం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనతో అతడు కష్టపడి చేసిన 181 పరుగుల ఇన్నింగ్స్ కనుమరుగైంది. ఇదే మొదటిది అనుకుంటే పొరపాటే. పృథ్వీ షా కెరీర్‌లో ఇలాంటివి చాలా వివాదాలూ ఉండటం గమనార్హసప్నా గిల్ ఉదంతం.రెండేళ్ల కిందట పృథ్వీ షా ఓ రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్‌తో వివాదమైంది. సెల్ఫీలు అడుగుతూనే ఉండటంతో ఆమె నుంచి తప్పించుకొనే క్రమంలో కాస్త హార్ష్‌గా ప్రవర్తించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. దీంతో ఒకరిపై మరొకరు పోలీసులకు ఫిర్యాదులు చేసే వరకూ వెళ్లింది. ఆ తర్వాత సోషల్ మీడియాలోనూ ఇరువురి

## ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు: అజింక్య రహానె



: సెలక్టర్ల నియామకంలో, ముఖ్యంగా దేశవాళీ స్థాయిలో సమూల మార్పులు చేయాల్సిన అవసరముందని భారత బ్యాటర్ అజింక్య రహానె అభిప్రాయపడ్డాడు. ఇటీవలే రిటైర్ అయిన ఫస్ట్ క్లాస్ ఆటగాళ్లకు మాత్రమే జట్లను ఎంపిక చేసే బాధ్యతను అప్పగించాలన్నాడు. ఆట తీరులో వస్తున్న మార్పులకు అనుగుణంగా వారు నిర్ణయాలు తీసుకునే అవకాశముందన్నాడు. ప్రస్తుతం కనీసం 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండి, రిటైర్ అయి ఐదు సంవత్సరాలు దాటిన ఏ క్రికెటర్ అయినా స్టేట్ సెలక్టర్‌గా దరఖాస్తు చేసుకోవడానికి వీలుంది.ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు. నేను వారి గురించి మాట్లాడాలనుకుంటున్నాను. ముఖ్యంగా దేశవాళీ క్రికెట్‌లో సెలక్షన్ కమిటీ నియామకంలో మార్పులు జరగాలి. ఇటీవల అత్యుత్తమ స్థాయిలో క్రికెట్ ఆడి రిటైర్ అయిన వారిని సెలక్టర్లుగా నియమించాలి. అంతేకాని ఎప్పుడో రిటైర్ అయిన వారిని ఎంపిక చేయొద్దు. ఎందుకంటే క్రికెట్‌లో చాలా మార్పులు వస్తున్నాయి. దానికి అనుగుణంగా సెలక్టర్ల మైండ్‌సెట్ మారాల్సిన అవసరముంది. 20–30 సంవత్సరాల క్రితం క్రికెట్ ఎలా ఆడారో అన్నదాని ఆధారంగా నిర్ణయాలు తీసుకునేవారు వద్దు. టీ20, ఐపీఎల్ వంటి ఫార్మాట్లతో ఆధునిక ఆటగాళ్ల శైలిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సాధ్యమైనంతవరకు సెలక్షన్ కమిటీలో అన్ని రాష్ట్రాల వారికి ప్రాతినిధ్యం దక్కేలా చూడాలి. తద్వారా ఆటగాళ్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఆడతారు’ అని ఛెతేశ్వర్ పుజారాతో జరిగిన యూట్యూబ్ ఇంటరాక్షన్‌లో రహానె అన్నాడు.రహానె చాలాకాలంగా భారత జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. అతను చివరగా 2023 జులైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆడాడు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే రహానె మళ్లీ పునరాగమనం చేయడం కష్టమనే చెప్పొచ్చు. ఎంతోమంది యువ ఆటగాళ్లు ప్రస్తుతం జట్టులో చోటు కోసం పోటీపడుతున్నారు. పైగా ప్రస్తుతం అతడి వయసు 37. దీంతో అతడి కెరీర్ దాదాపు ముగిసినట్లేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక, భారత్ తరఫున 103 టెస్టులు ఆడిన ఛెతేశ్వర్ ఈ ఏడాది ఆగస్టులో అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ అయిన సంగతి తెలిసిందే.

## శ్రీలంక న్యూజిలాండ్ మ్యాచ్ వర్షార్పణం



కొలంబో: ఐసిసి మహిళల ప్రపంచకప్ మరో మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచింది. శ్రీలంక–ఆస్ట్రేలియా జట్ల మధ్య 4న జరగాల్సిన మ్యాచ్ వర్షం పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా.. తాజాగా శ్రీలంక–న్యూజిలాండ్ జట్ల మధ్య మంగళవారం జరగాల్సిన మ్యాచ్ కూడా ఒక ఇన్నింగ్స్ ముగిసాక వర్షం కారణంగా పూర్తిగా రద్దయ్యింది. ప్రేమదాస స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. లంక బ్యాటర్లు ఆటపట్టు, నీలాక్షి డిసిల్వా అర్ధ శతకాలతో మెరిసారు. ఈ మైదానంలో ఇదే భారీ స్కోర్. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసాక చినుకులు మొదలవ్వడంతో సిబ్బంది పిచ్‌ను పూర్తిగా కవర్లతో కప్పేశారు. రాత్రి 9.30గంఎఎల వరకు వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించి ఇరుజట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. నేడు ఇంగ్లండ్, పాకిస్తాన్ జట్ల మధ్య కొలంబో వేదికగా మ్యాచ్ జరగనుంది.

## నాన్ కెప్టెన్ రోహిత్... మునుపటి ‘హిట్ మ్యాన్’ని చూపిస్తాడా?

రోహిత్ శర్మ డేంజరస్ బ్యాటర్. ఇది అందరూ చెప్పేమాట. ఓ బౌలర్.. ‘హమ్మయ్య.. ఈ బంతిని బాగా వేశాను’ అనుకునేలోపే ఆ బాల్‌ని స్టాండ్స్‌లోకి పంపి, నెక్స్ట్ ఏంటి.. అని ప్రశ్నించే రకం. మిగతా బ్యాటర్లు బౌన్సర్లకు ఇబ్బందిపడితే.. రోహిత్ దగ్గర దానికీ సిక్స్ రూపంలో ఆన్సర్ ఉంది. అందుకే అతడు ‘హిట్ మ్యాన్’ అనే పేరు సంపాదించాడు. మరిప్పుడు రోహిత్ నాన్ కెప్టెన్‌గా ఏం చేస్తాడు? పాత రోహిత్ బయటకు వస్తాడా? టీమ్‌ఇండియావన్డే చరిత్రలో ఓ అధ్యాయం ముగిసింది. భారత క్రికెట్‌లో విజయవంతమైన కెప్టెన్‌గా పేరుగాంచిన రోహిత్ శర్మను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా.. వన్డే కెప్టెన్సీ నుంచి బీసీసీఐతప్పించింది. ఆ బాధ్యతను టీమ్‌ఇండియా యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించింది. రోహిత్ సారథ్యంలో భారత్.. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ వరకు వెళ్లింది. ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రెండుసార్లు ఆసియా కప్ (2018, 2023) సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలో.. వచ్చే వన్డే ప్రపంచకప్ (2027) వరకూ రోహిత్ శర్మను కొనసాగిస్తే బాగుంటుందనే అభిప్రాయం అతడి అభిమానుల నుంచి వ్యక్తమవుతోంది. కానీ బీసీసీఐ అనూహ్య నిర్ణయంతో కెప్టెన్సీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.కెప్టెన్‌గా తనదైన ముద్రటీమ్‌ఇండియా వన్డే కెప్టెన్‌గా రోహిత్ తనదైన ముద్ర వేశాడు. 2017 నుంచి 2025 (అక్టోబర్ 4) వరకు వన్డే జట్టు కెప్టెన్‌గా కొనసాగాడు. అతడి సారథ్యంలో 56 వన్డే మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు 42 మ్యాచుల్లో విజయం సాధించింది. అంటే విజయాల శాతం 76. టీమ్‌ఇండియా కెప్టెన్లుగా గొప్ప పేరున్న సౌరభ్ గంగూలీ (51.70), ఎం.ఎస్.ధోని (55) కంటే హిట్ మ్యాన్ ఎక్కువ శాతం మ్యాచ్‌లు గెలిపించాడు. కపిల్‌దేవ్ (52.70) అజహరుద్దీన్ (51.72), రాహుల్ ద్రవిడ్ (53.16), విరాట్ కోహ్లీ (68.42) కంటే కూడా రోహిత్ పర్సంటేజీనే అధికం.ఫామ్.. ఫిట్‌నెస్..అయితే అదంతా గతం. వ్యక్తిగత ప్రదర్శనే ఇప్పుడు రోహిత్‌ని జట్టులో కొనసాగేలా చేస్తుంది. ఆస్ట్రేలియా టూర్‌కి టీమ్‌ను ప్రకటించినప్పుడు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఇదేమాట చెప్పాడు. 2027 వరల్డ్ కప్ నాటికి రోహిత్‌కి 40 సంవత్సరాలు వస్తాయి. ఆ వయసులో ఫిట్‌నెస్ కాపాడుకుంటూ.. వరల్డ్ కప్‌లో ఆడటం అంటే మామూలు విషయం కాదు. పైగా అప్పటివరకు ఫామ్ కొనసాగించాలి. ప్రస్తుతకాలంలో వన్డే మ్యాచ్‌ల సంఖ్య తగ్గిన నేపథ్యంలో హిట్ మ్యాన్‌కి ఇది కత్తిమీద సామే. అయితే కెప్టెన్‌గా విపరీతమైన ఒత్తిడిలోనూ దూకుడైన ఆటతీరుతో రోహిత్ రాణించిన విషయం ఇక్కడ ప్రస్తావనార్హం. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఓపెనర్‌గా కేవలం 11 మ్యాచుల్లోనే 597 పరుగులు చేసి తానేంటో నిరూపించాడు. అలాంటిది కెప్టెన్సీ భారం తొలగిపోయాక.. ఇంకెంతగా బ్యాటింగ్‌లో చెలరేగిపోతాడో.. ఓ అంచనా వేయొచ్చు. కోహ్లీ కూడా కెప్టెన్సీని



వదిలేశాక బ్యాటింగ్‌లో వీరవిహారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు రోహిత్ కూడా తన సహచరుడిలా బ్యాటుతో మరింత స్వేచ్ఛగా విజృంభించే అవకాశముందిఒక్కటే కష్టం అనుకుంటే.వన్డేల్లో ఒక డబుల్ సెంచరీనే కష్టం అనుకుంటున్న రోజుల్లో మూడు ద్విశతకాలు సాధించి ‘హిట్ మ్యాన్’ తానేంటో తెలియజెప్పాడు. ఈ మూడు డబుల్ సెంచరీల్లో రెండు తాను కెప్టెన్ కాకముందే చేశాడు. ఇక మూడోది కెప్టెన్ అయ్యాక ఆడిన రెండో వన్డేలోనే సాధించాడు. అంటే ఓ రకంగా రోహిత్ శర్మ కెప్టెన్సీ లేకుంటేనే మరింత ప్రమాదకారి. ఈ లెక్కన నాన్ కెప్టెన్ బ్యాటర్‌గా ఆ రోజుల్ని గుర్తుచేస్తూ ఆడితే.. ఫామ్ పెద్ద విషయమే కాదు. ఇక ఫిట్‌నెస్ సంగతంటారా? మొన్నీ మధ్యనే 10 కేజీల బరువు తగ్గి ఫిట్‌గా మారి ఆశ్చర్యపరిచాడు. అయితే ఆసీస్ పర్యటన, ఆ తర్వాత జరగనున్న మ్యాచుల్లో ఈ విషయంపై పూర్తి క్లారిటీ వస్తుంది.



# మెగా చాన్స్!

తెలుగులో పాగా వేయాలని చూస్తున్న మాళవిక మోహనన్‌కు వెతకబోయిన తీగ చేతికే చిక్కినట్టు 'రాజాసాబ్'తో ఎంట్రీ ఛాన్స్ దక్కింది. టీజర్, ట్రైలర్‌లో ప్రభాస్‌తో రొమాన్స్ చేస్తూ మెస్మరైజ్ చేసింది. అందుకు ఫలితమే అన్నట్టుగా తెలుగులో మరో మెగా ఛాన్స్ కొట్టేసింది ముద్దుగుమ్మ. మాళవికకు టాలీవుడ్ మెగాస్టార్‌తో ఆడిపాడే అవకాశం వచ్చినట్టు తెలుస్తోంది. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ దర్శకత్వంలో చిరంజీవి మరో సినిమా చేయనున్నారుఈ సినిమాలో ఇద్దరు కథానాయికలకు అవకాశం ఉండగా, అందు లో ఒక పాత్ర కోసం మాళవికను ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ వర్గాల టాక్. ఈ కాంబో ఫైనల్ అయితే టాలీవుడ్‌లో మాళవిక కెరీర్ ఆరంభమైనట్టే నని సినీ విమర్శకుల ఉవాచ.

# 'ఓజీ' వద్దు బ్రదర్.. యువ హీరో క్లారిటీ



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తనకంటూ ప్రత్యేక క్రేజ్ సంపాదించుకుని దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఫుల్ ఫామ్ లో ఆయన.. కె-ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీన రిలీజ్ కానుందిదీంతో ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. సినిమాకు సంబంధించిన మ్యాటర్స్ తోపాటు ఇతర విషయాలపై మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారుతున్నాయి. అదే సమయంలో ఇప్పుడు మరో వీడియో చక్కర్లు కొడుతోందిరీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరానికి ఓ ప్రశ్న ఎదురైంది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్ గా ఓజీ మూవీ ఫస్ట్ డే ఎక్స్పీరియన్స్ ఎలా అనిపించింది అని అడగ్గా.. దానికి కిరణ్ స్పందించారు. "అది వద్దులేండి బ్రో. అలాంటి ప్రశ్నలు అడగకండి.. వద్దు అని ఎందుకు అంటున్నాంటే ఒక లాజిక్ చెబుతా. నేను నిజంగా ఆయన ఫ్యాన్" అని తెలిపారు"ఎక్కువ సార్లు చెబుతున్నా.. ఎక్కువ సార్లు దాని గురించి మాట్లాడుతున్నా..

# మినీ డ్రెస్‌లో రకుల్ అందాల షో



కెరటం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు 2011లో పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్.కరటం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు 2011లో పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. మొదటి సినిమా పెద్దగా కమర్షియల్ సక్సెస్ అవ్వలేదు. అయినా కూడా రకుల్ ప్రీత్ సింగ్‌కు మంచి గుర్తింపు దక్కించుకుంది. తెలుగులో ఈమె వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. దాదాపుగా పదేళ్ల పాటు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసింది. టాలీవుడ్‌లో దాదాపు అందరు యంగ్ స్టార్ హీరోలతో రకుల్ ప్రీత్ సినిమాలు చేయడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. అయితే ఒక్కసారిగా ఎదిగిన రకుల్ ప్రీత్ సింగ్ అదే స్థాయిలో కిందకు పడిపోయింది. తెలుగులో ఈమె సినిమా వచ్చి చాలా కాలం అయింది. అయినా కూడా ప్రేక్షకుల్లో మాత్రం క్రేజ్ తగ్గలేదుకొండపొలం తర్వాత రకుల్ ప్రీత్ సింగ2021లో కొండపొలం సినిమాలో నటించిన రకుల్ ప్రీత్ సింగ్ తెలుగులో మళ్లీ కనిపించలేదు. ఒకటి రెండు చిన్న చితకా ఆఫర్లు వచ్చినప్పటికీ అవి వర్కౌట్ కాలేదు. తెలుగులో ఈమె నటించకున్నా తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తోంది. తెలుగులో మాత్రం ఆఫర్ల కోసం ఈ అమ్మడు వెయిట్ చేస్తోంది. ఈ ఏడాది బాలీవుడ్‌లో నటించిన మేరీ హస్బెండ్ కి బీవీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. కానీ రకుల్ ప్రీత్ సింగ్ మాత్రం హిందీలో మరో ఆఫర్ ను దక్కించుకుంది. గతంలో తాను నటించిన దే దే ప్యార్ దే సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో నటించేందుకు ఎంపిక అయింది. ఇదే ఏడాదిలో ఆ సినిమా రాబోతుంది. షూటింగ్ ముగింపు దశకు చేరుకున్న ఈ సినిమా వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంసోషల్ మీడియాలో రకుల్ ప్రీత్ అందాల ఆరబోతఇక రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. రకుల్ ప్రీత్ సింగ్ ఎప్పటిలాగే ఈసారి కూడా స్కిన్ షో చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. పొట్టి నిక్కర్, మినీ డ్రెస్ ను ధరించిన ఈ అమ్మడు అందంకు నిలువెత్తు నిదర్శణం అన్నట్లుగా కనిపిస్తుంది అంటూ అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్‌ను అప్పుడే తెలుగు ప్రేక్షకులు ఎందుకు దూరం పెట్టారో అర్థం కావడం లేదు అంటూ చాలా మంది అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా తెలుగులో ఈమె రీ ఎంట్రీ ఇచ్చి మంచి విజయాలను సొంతం చేసుకోవాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు.గిల్లి సినిమాతో కన్నడ సినిమా ఇండస్ట్రీలరకుల్ ప్రీత్ సింగ్ పంజాబీలోని సిక్కు కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి భారత సైన్యంలో కీలక పదవిలో కొనసాగారు. తమ్ముడు అమన్ ప్రీత్ సింగ్ కూడా నటుడు అనే విషయం తెల్సిందే. పాఠశాల విద్యను ధౌలా కువాన్‌లోని ఆర్మీ స్కూల్ లో పూర్తి చేసిన ఈమె ఆ తర్వాత ఢిల్లీలో తన ఉన్నత చదువును పూర్తి చేసింది. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించిన రకుల్ కన్నడ చిత్రం గిల్లితో నటిగా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమెకు మంచి విజయాలు దక్కాయి. ఈమె ఏకంగా నాలుగు సార్లు సౌత్ ఫిల్మ్ ఫేం అవార్డ్‌ల్లో నామినేషన్స్ దక్కించుకుంది. కేవలం నటిగానే కాకుండా చాలా కంపెనీలకు ఈమె బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించింది. ఇటీవలే ఈమె జాకీ భగ్నానిని వివాహం చేసుకోవడం ద్వారా కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో బిజీగా ఉండాలని ప్రయత్నాలు చేస్తోంది.

# దీపావళి సినిమాలు..

# బిజినెస్ లెక్కలు ఇలా..

అయితే ఆ నాలుగు సినిమాలకు సంబంధించి ఇప్పటికే మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బిజినెస్ డీల్స్ ను కంప్లీట్ చేశారు.పండుగ వస్తుందంటే చాలు.. వివిధ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రిలీజ్ అయ్యేందుకు ఎప్పుడూ సిద్ధమవుతుంటాయి. ఇప్పుడు మరికొద్ది రోజుల్లో దీపావళి పండుగ రానుండగా.. పలు చిత్రాలు థియేటర్స్ లో విడుదల అవ్వనున్నాయి. తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్, మిత్రమండలి చిత్రాలు దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నాయిప్రియదర్శి, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, నిహారిక ఎన్‌ఎం లీడ్ రోల్స్ లో నటించిన కామెడీ ఎంటర్టైనర్ మిత్రమండలి మూవీ అక్టోబర్ 16వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన తెలుసు కదా మూవీ.. అక్టోబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో సందడి చేయనుందిఅదే రోజు లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ డ్రాగన్ చిత్రాలతో తెలుగులో కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్న కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన లేటెస్ట్ మూవీ డ్యూడ్ విడుదల కానుంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన రొమాంటిక్ ఎంటర్టైనర్ కె- ర్యాంప్ మూవీ అక్టోబర్ 18వ తేదీన విడుదల కానుందిఅయితే ఆ నాలుగు సినిమాలకు సంబంధించి ఇప్పటికే మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బిజినెస్ డీల్స్ ను కంప్లీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన థియేట్రికల్ రైట్స్ ను ఇప్పటికే సేల్ చేశారు. మిత్రమండలి మూవీని మేకర్స్ సొంతంగా రిలీజ్ చేయనుండగా, మిగతా మూడు చిత్రాల హక్కులు సాలిడ్ నెంబర్స్ కు సేల్ చేశారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ లెక్కలు ఇలా ఉన్నాయి.తెలుసు కదా- రూ. 16.83 కోట్లుడ్యూడ్- రూ. 9.81 కోట్లుకె- ర్యాంప్- రూ. 6.39 కోట్లుమిత్రమండలి- రూ. 4 కోట్లు (సొంత రిలీజ్)నైజాం ఏరియాతెలుసు కదా- రూ. 8.01 కోట్లుడ్యూడ్- రూ. 4.5 కోట్లుకె- ర్యాంప్ - రూ. 1.98 కోటుఆంధ్ర ఏరియతెలుసు కదా- రూ. 6.3 కోట్లుడ్యూడ్- రూ. 3.78 కోట్లుకె- ర్యాంప్- రూ. 3.15 కోటుసీడెడ్ ఏరియాతెలుసు కదా- రూ. 2.52 కోటుడ్యూడ్- రూ. 1.53 కోట్లుకె- ర్యాంప్- రూ. 1.26 కోట్లు




# సంయుక్త 'బ్లాక్ గోల్డ్' కథ ఏంటో..!



మలయాళి ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో దాదాపు అర డజను తెలుగు సినిమాలు ఉండటం విశేషం. కేవలం తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా ఇతర భాషల సినిమాలను సైతం ఈమె చేస్తోంది. సంయుక్త మీనన్ చివరగా 2023లో డెవిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత ఏడాది లవ్ మీ సినిమాలో నటించినప్పటికీ అది గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే. అంటే దాదాపు రెండేళ్లుగా సంయుక్త మీనన్ నటించిన సినిమాలు రాలేదని చెప్పాలి. ఆ గ్యాప్‌ను బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సంయుక్త మీనన్ ఫిల్ చేసే విధంగా వరుస సినిమాలకు కమిట్ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో అఖండ 2, స్వయంభూ సినిమాలు ఉన్నాయి. ఇవి కాకుండా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న సినిమాను కూడా సంయుక్త చేస్తుందియోగి దర్శకత్వంలో సంయుక్త మీనన్‌తెలుగులో ఈమె కొత్తగా యోగి దర్శకత్వంలో ఒక సినిమాకు కమిట్ అయింది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన చింతకాయల రవి సినిమాకు దర్శకత్వం వహించిన యోగి మళ్లీ ఇన్నాళ్లకు ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిందని, దాదాపుగా సగం షూటింగ్ పూర్తి అయిందనే వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి అధికారికంగా ప్రకటన రాలేదు. తాజాగా ఈ సినిమాకు బ్లాక్ గోల్డ్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. టైటిల్‌కి తగ్గట్లుగా ఈ సినిమా కథాంశం ఉంటుందని, సినిమాకు ఈ టైటిల్ సరైన నిర్ణయం అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట. అందుకే ఈ టైటిల్ విషయంలో మేకర్స్ తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోందిబ్లాక్ గోల్డ్ సినిమాలో సంయుక్త మీనన‌బ్లాక్ గోల్డ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్ చాలా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సంయుక్త ఇప్పటి వరకు పోషించిన పాత్రలతో పోల్చితే ఈ సినిమాలోని పాత్ర చాలా విభిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుందని అంటున్నారు. పైగా సంయుక్త మీనన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా బలమైన పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. కేవలం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఈ లేడీ ఓరియంటెడ్ మూవీ ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. బ్లాక్ గోల్డ్ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లేదా అంతకంటే ముందే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు గతంలో భైరవి లేదా రాక్షసి అనే టైటిల్‌ను అనుకున్నారు. చివరకు బ్లాక్ గోల్డ్ టైటిల్‌ను కన్ఫర్మ్ చేశారని యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోందిపవన్ కళ్యాణ్ సినిమాతో తెలుగులో...భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఈ మలయాళి ముద్దుగుమ్మ 2016లో పాప్‌కార్న్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. షైన్ టామ్ చాకో సరసన నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. మొదటి సినిమాలోనే ఆమె గర్భిణీ పాత్రను పోషించడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచింది. సంయుక్త మీనన్ సెప్టెంబర్ 11, 1995 న జన్మించింది.

# చేతిలో మైక్ ఉందని ఇబ్బంది పెట్టేస్తారా? లేడీ జర్నలిస్ట్‌పై సిద్ధూ ఫైర్



ఈవెంట్ లోనే ఆ లేడీ జర్నలిస్ట్ కు ఇది నా పర్సనల్ ఇంటర్వ్యూనా? సినిమా ఇంటర్వ్యూనా అని కౌంటర్ ఇవ్వగా, తెలుసు కదా ప్రమోషన్స్ లో మరోసారి ఈ టాపిక్ పై ప్రస్తావన రాగా దానికి సిద్ధూ రెస్పాండ్ అవుతూ ఫైర్ అయ్యారు.ఈ మధ్య తెలుగు సినీ జర్నలిస్టులు హద్దులు మితిమీరి ప్రవర్తిస్తూ సెలబ్రిటీలను ఇబ్బంది పెట్టే ప్రశ్నలు అడుగుతున్నారు. రీసెంట్ గా తెలుసు కదా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో సిద్ధు జొన్నలగడ్డని ఓ లేడీ జర్నలిస్ట్ మీరు సినిమాలో లాగానే బయట కూడా ఉమెనైజరా అంటూ ప్రశ్నించగా, సిద్ధూతో పాటూ ఒక్కసారిగా అక్కడున్న వాళ్లంతా షాకయ్యారుఅలా మాట్లాడటం కరెక్ట్ కాదుఈవెంట్ లోనే ఆ లేడీ జర్నలిస్ట్ కు ఇది నా పర్సనల్ ఇంటర్వ్యూనా? సినిమా ఇంటర్వ్యూనా అని కౌంటర్ ఇవ్వగా, తెలుసు కదా ప్రమోషన్స్ లో మరోసారి ఈ టాపిక్ పై ప్రస్తావన రాగా దానికి సిద్ధూ రెస్పాండ్ అవుతూ ఫైర్ అయ్యారు. ఆమె అలా మాట్లాడటం ఎంతో అగౌరవమని, మైక్ ఉంది కదా అని అలా మాట్లాడటం కరెక్ట్ కాదని, అలా తప్పుగా మాట్లాడటమే కాకుండా నవ్వుతున్నారని, అలాంటి దానికి తానేం సమాధానమిస్తానని, అందుకే అవాయిడ్ చేశానని సిద్ధు చెప్పుకొచ్చారుఅలాంటివి పట్టించుకోనుహీరో సినిమాలో పోలీస్ అయితే బయట కూడా పోలీస్ గా చేస్తారా? సినిమాకీ బయటకీ తేడా తెలీదా? మన చేతిలో మైక్ ఉందని, స్టేజ్ పైన ఉన్న వాళ్లను అలా అనడం కరెక్ట్ కాదని, ఈ విషయం వాళ్లకు వాళ్లు రియలైజ్ అవాలని, తనను ఆ ప్రశ్న అడిగిన ఆమె ఎవరో కూడా తనకు తెలీదని,ఈవెంట్ కు ముందు పద్ధతిగా తనను ఇంటర్వ్యూ ఇవ్వమని అడిగిందని, కానీ మైక్ చేతికి రాగానే మారిపోయిందని, ఇది మంచి వాతావరణం కానే కాదని, అయినా ఈ విషయం తనను కాకుండా, అలాంటి మాటలు అనేవాళ్లను ఎందుకు అన్నారో అడగమని చెప్పు, తాను ఇవేమీ పట్టించుకుని వాటికి అటెన్షన్ ఇవ్వనని, ఏదో ఒక రోజు వాళ్లే తాము చేసింది


Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*